సూర్య www.suryaa.com
18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

సంపుటి 18 | సంచిక 186
మంగళవారం | 29 ఏప్రిల్ 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, బహుళ వైశాఖ మాసం విదియ రా.8.36, కృత్తిక రా.9.53 వరకు, వర్జ్యం ఉ.10.40 నుంచి 12.10 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.24 నుంచి 9.13 వరకు తిరిగి రా. 10.52 నుంచి 11.39 వరకు

# బీబీసీకి కేంద్రం వార్నింగ్..

## పహల్గాం ఘాతుకానికి భారత్ గట్టి ప్రతీకార చర్యలు

- భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలపై ప్రధాని ప్రత్యేక సమీక్ష
- ప్రధానికి వివరించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్
- ఉగ్రదాడిపై రెచ్చిపోయిన పాకిస్తాన్ 16 టీవీ చానెళ్లపై నిషేదం విధింపుకు నిర్ణయం



న్యూయార్క్ టైమ్స్‌కు అమెరికా మెట్టికాయలు పహల్గాం ఉగ్రదాడి)తో దేశమంతా దిగ్భ్రాంతికి గురైంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాదికి గుణపాఠం చెప్పేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఈ తరుణంలో పలు కీలక భేటీలు జరుగుతున్నాయి. తాజాగా పార్లమెంట్ ప్రాంగణంలో రక్షణ వ్యవహారాలపై స్టాండింగ్ కమిటీ సమావేశమైంది. దీనికి ఎంపీలు రాధా మోహన్ సింగ్, రాహుల్ గాంధీ, విష్ణుపాల్ రే, జగన్నాథ్ సర్కార్, శక్తి సింగ్ గోహిల్, సంజయ్ సింగ్ తదితరులు హాజరయ్యారు. సోమవారం ఉదయం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ భేటీ అయ్యారు. పహల్గాంలో పరిస్థితులతో పాటు భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. దీనికిముందు భారత్ తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు రాజ్నాథ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహన్ ఆదివారం భేటీ అయ్యారు. ఆ సమావేశంలో మన సైన్యం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది.

6లో

### ప్రధాని మోడీ అమరావతి పర్యటన

# విజయవంతం చేద్దాం

- రాజధాని పున:నిర్మాణ పనులతో అభివృద్ధికి మళ్లీ ఊపిరి
- సభకు తరలి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకూడదు
- అమరావతి అందరిది... రాష్ట్రానికి ఆత్మవంటిది
- త్వరలోనే 42 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు
- ఎన్డీఏ నేతలతో సీఎం చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్

అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభానికి మే 2న రాష్ట్రానికి వస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి ఘన స్వాగతం పలకడంతో పాటు సభను విజయవంతం చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. అమరావతి రాజధాని తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నేతలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రధాని మోదీ పర్యటనపై ఎన్డీఏ నేతలతో సీఎం చంద్రబాబు నాయుడు సోమవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్ధేశం చేశారు. అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల గర్వకారణం ఒక కుటుంబం నివసించేందుకు మంచి ఇల్లు ఉండాలని ఎలా అనుకుంటామో ప్రజలు గర్వంగా చెప్పుకోవడానికి కూడా రాజధాని ఉండాలి.



2లో



5లో

## వెయ్యి పాయింట్లు పెరిగిన సెన్సెక్స్

### సెన్సెక్స్ 1006 పాయింట్లు, నిఫ్టీ 289 పాయింట్లు చొప్పున లాభం

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. ఓ వైపు భారత్- పాక్ మధ్య ద్వైపాక్షిక ఉద్రిక్తతలు కొనసాగుతున్నా.. విదేశీ మదుపర్ల పెట్టుబడులు కొనసాగుతుండడం, మెరుగైన త్రైమాసిక ఫలితాల కారణంగా మన సూచీలు రాణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది.



6లో

## ఇక అలలపై 'రఫేల్ ఎం' గర్జనలు

### నౌకాదళానికీ అత్యాధునిక ఫైటర్ జెట్‌లు

భారత నౌకాదళం చేతికి అత్యాధునిక యుద్ధ విమానాలు అందనున్నాయి. 26 రఫేల్ ఎం (మెరైన్) శ్రేణి విమానాలు కొనుగోలు చేసేందుకు వీలుగా భారత్ సోమవారం ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదుర్చుకొంది. ఈ మేరకు సంతకాలు జరిగాయి. డీల్ విలువ రూ.63 వేల కోట్లు. ఇది పూర్తిగా ప్రభుత్వం నుంచి ప్రభుత్వం మధ్య జరిగిన ఒప్పందం.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# గీత దాటితే సహించేది లేదు



3లో

- నన్ను నమ్ముకున్న వాళ్లని ఎప్పుడూ మర్చిపోను
- అద్దంకి దయాకర్ నన్ను నమ్ముకున్నాడు..ఎమ్మెల్సీ వచ్చింది
- ఓపికతో ఉంటే నాకూ బాధ్యత ఉంటుంది
- పార్టీ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్

### వేస్ట్ మేనేజ్ మెంట్‌కు

## మున్సిపల్ శాఖ అధిక ప్రాధాన్యత



2లో

- బహిరంగ ప్రదేశాల్లో చెత్త పడవేసే అలవాటు వదిలివేయాలి
- నాలుగు థీమ్ లుగా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టనున్నాము
- స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించే విధానంపై త్వరలో రూట్ మ్యాప్
- సీఎం ఆదేశాలతో రాష్ట్రంలో ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ

### భూ భారతి చట్టంతో

# రైతులకు మేలు



3లో

- ధరణి వల్ల ఏర్పడిన సమస్యలకు పరిష్కారం
- రైతులందరికీ అవగాహన కల్పిస్తున్నాం
- భూ భారతి చట్టం అవగాహన సదస్సులో మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్

భూ భారతి చట్టంతో రైతులకు మేలు జరుగుందని, ధరణి వల్ల ఏర్పడిన సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం భూ భారతి పై అవగాహన సదస్సు జరిగింది.

## అంతా ఇంతే!




హైటెక్ సిటీలో
మీరు నాటిన మొక్కలే అక్కడ
వృక్షాలయ్యాయి సార్

# కేసీఆర్ నోట వినిపించని బీసీల మాట



- దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమం నేపథ్యంలో ఆసక్తికర చర్చ
- బీఆర్ఎస్ స్వర్ణోత్సవ సభలో ఎందుకు మాట్లాడ లేదని ప్రశ్నిస్తున్న బీసీలు
- గల్లీ నుండి ఢిల్లీ దాకా బీసీ ఉద్యమ నేపథ్యం కొనసాగుతున్న తరుణం
- బీసీ నేతలు కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్‌ల పేర్లు సెంటిమెంట్ కే వాడుకుంటారా
- బీసీలైన శ్రీకాంతాచారి, సిరిపురం యాదయ్య, పోలీస్ కిష్టయ్య సెంటిమెంట్ కు ఉపయోగపడలేదా
- బీసీ రిజర్వేషన్లపై బీసీల పోరాటంపై రంగ సభలో ప్రస్తావించని కేసీఆర్
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీ పోరాటం ఉత్తుత్త పోరాటమేనా
- బీసీల ప్రస్తావన లేకపోవడంతో బీసీ ఉద్యమకారుల ఆగ్రహం
- బీఆర్ఎస్‌లో ఉన్న బీసీ నేతల రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమేనా?

బిఆర్ఎస్ స్వర్ణోత్సవ సభలో బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ రిజర్వేషన్‌లపై మాట్లాడకపోవడంపై బీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దేశ వ్యాప్తంగా బీసీ కుల గణన చేయాలని, దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని గల్లి నుండి ఢిల్లీ వరకు ఉద్యమం కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమ నేపథ్యం ఢిల్లీ స్థాయి వరకు కొనసాగుతుండగా కేసీఆర్ మాత్రం బీసీల గురించి మాట్లాడలేదు.

వివరాలు లోపలి పేజీల్లో

### ఘనంగా పద్మ అవార్డుల

# ప్రదానోత్సవం..

### పద్మ భూషణ్ అందుకున్న బాలకృష్ణ



6లో

దిల్లీ: దేశంలోని పలు రంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖులకు భారత గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.

# కూటమి ప్రభుత్వం ప్రజల పక్షపాతి




కందుకూరు : కూటమి ప్రభుత్వం ప్రజల పక్షపాతి ప్రభుత్వమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. కందుకూరు నియోజకవర్గంలో సోమవారం పర్యటించిన ఆయన., ఉలవపాడు మండలం మన్నేటికోటలో సుమారు రూ.4 కోట్లతో నిర్మించే 33-11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ కు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. వ్యవసాయపరంగా లో ఓల్టేజ్ సమస్యల కారణంగా రైతులు ఇబ్బంది పడకూడదనే సబ్ స్టేషన్ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం అదే మండలంలోని బద్దిపూడి గ్రామంలో సీసీ రోడ్లతో పాటు వాటర్ హెడ్ ట్యాంక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మీడియాతో మాట్లాడుతూ... రైతులతో పాటు ప్రజలెవ్వరూ ఇబ్బంది పడకూడదని లోడ్ కు అనుగుణంగా అవసరం అయిన ప్రాంతాల్లో సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నట్లు వివరించారు. పీఎం సూర్యఘర్ పథకంతో ప్రతి ఒక్కరూ తమ ఇంటిపైన సోలార్ ప్యానళ్ళు ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని మంత్రి తెలిపారు. దీని వలన కరెంట్ కష్టాలు కొంత మేర తగ్గుతాయన్నారు. సబ్ స్టేషన్లు ఉన్న ప్రాంతాల్లో పీఎం కుసుమ్ ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసి రైతులకు అందిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ 10,000 సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో మొత్తం 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లకు అనుమతులు పొందామని తెలిపారు.

**సంక్షేమ పెన్షన్లతో నూతన శకానికి నాంది... :** కేవలం సంక్షేమ పెన్షన్ల కోసమే సుమారు రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం నూతన శకానికి నాంది పలికిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. రూ.రెండు వేలు ఉన్న సామాజిక పెన్షన్ ను రూ.3 వేలు చేయడానికి వైసీపీ ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టిందని ఆయన ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేవలం ఒక్క సంతకంతో మూడు వేల పెన్షన్లను నాలుగు వేలకు పెంచడమే కాకుండా నాలుగు వేలు ఉన్న పెన్షన్లను ఆరు వేల రూపాయిలు చేశామన్నారు.

## ప్రధాని మోడీ అమరావతి పర్యటన

# విజయవంతం చేద్దాం

- రాజధాని పున:నిర్మాణ పనులతో అభివృద్ధికి మళ్లీ ఊపిరి
- సభకు తరలి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకూడదు
- అమరావతి అందరిది... రాష్ట్రానికి ఆత్మవంటిది
- త్వరలోనే 42 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు
- ఎన్డీఏ నేతలతో సీఎం చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభానికి మే 2న రాష్ట్రానికి వస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి ఘన స్వాగతం పలకడంతో పాటు సభను విజయవంతం చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. అమరావతి రాజధాని తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నేతలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రధాని మోదీ పర్యటనపై ఎన్డీఏ నేతలతో సీఎం చంద్రబాబు నాయుడు సోమవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు.

**అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల గర్వకారణం**

ఒక కుటుంబం నివసించేందుకు మంచి ఇల్లు ఉండాలని ఎలా అనుకుంటామో ప్రజలు గర్వంగా చెప్పుకోవడానికి కూడా రాజధాని ఉండాలి. అభివృద్ధి వికేంద్రీకరణ ఎన్డీఏ విధానం కాబట్టే 2014 నుంచి కేంద్ర విద్యా సంస్థలు ఉత్తరాంధ్ర, కోస్తా, సీమ జిల్లాల్లో ఏర్పాటు చేశాం. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తాం. తెలంగాణకు హైదరాబాద్, కర్నాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై రాజధానుల ద్వారా 70 శాతం ఆదాయం వస్తోంది. మనకు కూడా మంచి నగరం ఉంటే రాష్ట్రానికి సమృద్ధిగా ఆదాయం సమకూరుతుందని అమరావతిని నిర్మిస్తున్నాం. రాష్ట్రానికి అమరావతి ఆత్మ వంటిది.

**ప్రజల్ని తప్పుదారి పట్టించే వ్యతిరేక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

రాజధాని నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు. వారు ఇచ్చిన భూముల్లోనే రాజధాని నిర్మించడంతో పాటు తిరిగి వారికి రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్లు అభివృద్ధి చేసి ఇస్తున్నాం. రాజధానిలో రైతులను భాగస్వాములను చేస్తున్నాం. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తే యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయి. రోడ్ల నిర్మాణం జరిగితే రవాణా సౌకర్యం పెరగడంతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. కానీ కొన్ని వ్యతిరేక శక్తుల కుట్రతో ప్రజలను కావాలనే తప్పుదోవ పట్టిస్తాయి. అభివృద్ధిపై బురద జల్లే ప్రయత్నం చేస్తుంటాయి. మనం ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు చేస్తున్న మంచి పనులను గురించి కూడా వివరించాలి. ఎమ్మెల్యేలు, మంత్రులు బాధ్యత తీసుకుని ప్రజలకు తెలియజేయాలి. ఇబ్బందులను అధిగమిస్తూనే సంక్షేమం, అభివృద్ధి బాటను వీడటం లేదు.

**హామీలు నెరవేర్చుకుంటూ ముందుకు**

అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకెళ్తున్నాం. పోలవరానికి నిధులు, విశాఖ రైల్వేజోన్ మంజూరు, స్టీల్ ప్లాంట్కు రూ.11,400 కేంద్రం కేటాయించింది. యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాం. సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఇప్పటికే మత్స్యకారుల సేవలో, ఎస్సీ వర్గీకరణ, అన్నక్యాంటీన్లు, పింఛన్లు, 3 గ్యాస్ సిలిండర్లు అందించడంతో పాటు 16,347 ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశాం. వచ్చే నెల రైతులకు అన్నదాత కింద పెట్టుబడి సాయం అందిస్తాం.



**లాజిస్టిక్ హబ్గా రాయలసీమ**

రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే 42 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుడతాం. 175 నియోజకవర్గాల్లోనూ రాబోయే రోజుల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసి వన్ ఫ్యామిలీ... వన్ ఎంట్రప్రెన్యూర్ సాకారం దిశగా అడుగులు వేస్తాం. రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కూడా చేపడతాం. విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతాం. ఎర్రైన్-కో రామాయపట్నంలో, అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ దిగ్గజ కంపెనీలు లక్ష కోట్లతో పెట్టుబడులు పెడుతున్నాయి. మిట్టల్ ప్లాంట్ పూర్తయితే రెండు స్టీల్ ప్లాంట్లు, దేశంలోనే ఎక్కువ స్టీల్ ఉత్పత్తి చేసే జిల్లాగా ఉమ్మడి విశాఖ రికార్డు సృష్టిస్తుంది. రాయలసీమను డిఫెన్స్, ఎలక్ట్రానిక్, ఆటో మొబైల్స్, డ్రోన్, శాటిలైట్ లాంచింగ్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అభివృద్ధి చేస్తాం. రాయలసీమకు బెంగళూరు, హైదరాబాద్ అనుసంధాన హైవేలు, ఎయిర్ పోర్టులు అందుబాటులో ఉంటాయి. తద్వారా లాజిస్టిక్ హబ్గా రాయలసీమ మారుతుంది. అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. టెలీకాన్ఫరెన్స్లో టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## రైతులను పూర్తిగా విస్మరించిన జగన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో ఐదేళ్లపాటు వ్యవసాయ రంగాన్ని మూతవేసిన వైసీపీ వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. సోమవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు, వెంకటాపురం గ్రామాల్లో కాలవగట్లను రహదారులుగా మార్చే పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో రైతులను పూర్తిగా విస్మరించిన జగన్కు, ఆ పార్టీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రైతుల రహదారుల కోసం ఒక్క తట్ట కంకర వేయలేదని మండిపడ్డారు. కాల్వల్లో ఒక తట్ట పూడిక మట్టి తీసింది లేదని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్రానికి వైసీపీ అవసరం లేదని.. ఆ పార్టీకి ఓట్లు అడిగి అర్హత లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు చేశారు.

## సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగింపు

**రివ్యూ కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు నిర్ణయం**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్ ను ఏపీ ప్రభుత్వం మరో నాలుగు నెలల పాటు పొడిగించింది. ఆగస్ట్ 28 వరకు సస్పెన్షన్ ను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రివ్యూ కమిటీ ఇచ్చిన సిఫార్సుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రభుత్వ అనుమతి లేకుండా సునీల్ కుమార్ విదేశాలకు వెళ్లినట్టు ఆరోపణలున్నాయి.

గత వైసీపీ హయాంలో ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోకుండానే ఆయన తరచుగా విదేశాల్లో పర్యటించారు. ఒకటి, రెండు సార్లు ఆయన అనుమతి తీసుకున్నప్పటికీ ఆయా దేశాలకు కాకుండా వేరే దేశాలకు వెళ్లారు. దుబాయ్ కి రాకపోకలు సాగించారు. ఇవన్నీ కూడా అనుమతులు లేని పర్యటనలే అని రివ్యూ కమిటీ రిపోర్ట్ ఇచ్చింది.

జార్జియాకు వెళుతున్నానని అనుమతి తీసుకుని నేరుగా ఆయన యూఏఈకి వెళ్లేవారు. అమెరికాకు వెళ్తున్నానని చెప్పి యూకేకి వెళ్లారు. వైసీపీ హయాంలో సునీల్ కుమార్ ఈ మాదిరి ఆరుసార్లు విదేశీ పర్యటనలకు వెళ్లినట్టు విచారణలో తేలింది. దీంతో ఆయనను చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఇంతకు ముందే సస్పెండ్ చేశారు. తాజాగా ఆయన సస్పెన్షన్ ను పొడిగించారు.

## రెండో రోజు సీఐడీ కస్టడిలో పీఎస్ఆర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముంబై నటి కాదంబరి జెత్వానీ కేసులో మాజీ ఇంటలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులును సీఐడీ అధికారులు రెండో రోజు కస్టడీలోకి తీసుకున్నారు. ముందుగా వైద్య పరీక్షల నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. వైద్య పరీక్షలు అనంతరం సీఐడీ కార్యాలయానికి పీఎస్సార్ ఆంజనేయులును అధికారులు తరలించారు. అయితే నిన్న హైబీపీ కారణంగా పీఎస్ఆర్ను సీఐడీ విచారించని విషయం తెలిసిందే. దీంతో విచారణను అధికారులు ఈరోజు వాయిదా వేశారు. జెత్వానీ అరెస్టు, నిర్బంధం వ్యవహారంలో పీఎస్సార్ను సీఐడీ అధికారులు ప్రశ్నించనున్నారు. ముంబై నటి జెత్వానీ అక్రమ అరెస్ట్, నిర్బంధం కేసుకు సంబంధించి పీఎస్ఆర్ ఆంజేయులును పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. జెత్వానీ కేసులో ఎవరి ఆదేశాలతో ఆయన వ్యవహారం నడిపించారు.. విశాఖ గున్నీని ముంబై పంపించాల్సిన అవసరం ఏంటి, ఎవరు చెబితే ఇదంతా చేశారు అనే అంశాలపై ఆరా తీయనున్నారు. జెత్వానీ కేసుకు సంబంధించి మరింత సమాచారం సేకరించాల్సి ఉందని పీఎస్ఆర్ను కస్టడీకి ఇవ్వాల్సిందిగా కోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో మూడు రోజుల పాటు ఆయనను విచారించేందుకు కోర్టు అనుమతించింది. నిన్న, ఈరోజు, రేపు ఈ మూడు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విచారించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో నిన్న తొలిరోజు ఉదయం 10:30 గంటలకు విజయవాడ జిల్లా జైలుకు వెళ్లిన సీఐడీ అధికారులు ఆయనను కస్టడీలోకి తీసుకున్నారు.




## వేస్ట్ మేనేజ్ మెంట్కు మున్సిపల్ శాఖ అధిక ప్రాధాన్యత

- బహిరంగ ప్రదేశాల్లో చెత్త పడవేసే అలవాటు వదిలివేయాలి
- నాలుగు థీమ్ లుగా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టనున్నాము
- స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించే విధానంపై త్వరలో రూట్ మ్యాప్
- సీఎం ఆదేశాలతో రాష్ట్రంలో ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వేస్ట్ మేనేజ్ మెంట్ కు పంచాయితీ, పురపాలక సంఘాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్,బిహేవియరల్ చేంజ్ పై సోమవారం ఒక రోజు వర్క్ షాప్ విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు హోటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ నకు హాజరైన మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రతిరోజూ 6500 టన్నుల సాలిడ్ వేస్ట్ వస్తుందన్నారు. గత ప్రభుత్వం 80లక్షల టన్నుల చెత్తను వదిలివెళ్లిందని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ ఏడాది అక్టోబర్ 2 లోపు చెత్తనంతా తొలగించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నామన్నారు. మున్సిపాలిటీల్లో సాలిడ్ వేస్ట్,లిక్విడ్ వేస్ట్ తొలగించడం ఎంతో సవాల్ తో కూడుకున్నదని, అయితే ఇతర రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలు చెత్తను తొలగించడానికి తీసుకుంటున్న ఉత్తమ నిర్ణయాలను క్రోడీకరించి మన రాష్ట్రంలో అమలు చేస్తున్నామన్నారు. ఏరోజుకారోజు ఈ చెత్తనంతా తొలగించాలన్న దృక్పదంతో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. నాలుగు థీమ్ లు గా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని, వాటిని క్రమబద్ధంగా అమలు చేసి దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేస్తామని మంత్రి నారాయణ అన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించే చర్యలను ఏ మేరకు సమర్థవంతంగా అమలు చేశామన్నది అన్నింటికన్నా ముఖ్యమైనదిగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండ అవగాహన కలిగిఉండాలన్నారు. అలాగే చెత్త పట్ల ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించడం, రీసైక్లింగ్ పై చైతన్యం కలిగించే అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టనున్నామని తెలిపారు. వాటిల్లో భాగంగానే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నారని, దీంతో ప్రజల్లో చెత్త నిర్వహణపై అవగాహన పెరిగిందన్నారు. ప్రజలకు అవగాహన ఎలా కల్పించాలి? ఎలాంటి ప్రచారం నిర్వహించాలి అనే దానిపై రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛత యొక్క ప్రాధాన్యత తెలిసేలా రాష్ట్ర ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడి పట్టాభి మాట్లాడుతూ వేస్ట్ మేనేజ్ మెంట్ లో మన రాష్ట్రం అగ్రగామిగా నిలవాలంటే రాష్ట్రం లో ఉన్న ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఇక్కడకి వచ్చిన స్టేక్ హోల్డర్స్ అంతా ఎంతో అనుభవజ్ఞులని వారి సలహాలు, సూచనలు స్వీకరించి స్వచ్ఛత విషయంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి ప్రణాళికలు రూపొందిస్తామని పట్టాభి రామ్ అన్నారు. అలాగే గత నెల యూరోప్ పర్యటన సందర్భంగా 8 కంట్రీస్ లో ముఖ్యంగా గమనించింది, వారి జీవన శైలిలో స్వచ్ఛతపై ప్రజల్లో ఉన్న అవగాహన అమోఘమన్నారు. అక్కడి ప్రజలు సైతం ప్లాస్టిక్ బిన్ లో ప్లాస్టిక్, పేపర్ బిన్ లో పేపర్ ఇలా వాటికి కేటాయించి బిన్లలో వాటినే వేస్తున్నారని తెలిపారు. అలాగే మన రాష్ట్రంలో కూడా రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయకుండా ఎవరికి వారు స్వీయ నియంత్రణ పాటించాలని కోరారు. మనం తీసుకునే ప్రక్రియ ఏదైనా టార్గెటెడ్ గా ఉంటే ఫలితాలు కూడా త్వరగా వస్తాయని అందులో విద్యార్థులు,మహిళలు, ఉద్యోగులు వారికి తగిన కంటెంట్ ప్రణాళిక బద్ధంగా తయారు చేసి ఇస్తే ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశం ఉందని తెలిపారు. మహిళలకు మరింత చేయుతనిస్తూ వారికి అవగాహన కల్పిస్తే ఉత్తమ ఫలితాలు సాధించగలమన్నారు. విదేశాల్లో పిల్లలకి చిన్నప్పటి నుంచే ఎడ్యుకేషన్ లో స్వచ్ఛత పైన పాఠ్యాంశాలు ఉన్నాయని అలాగే రాష్ట్రం లో కూడా మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ గారు అలాగే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు కూడా చిన్నారుల పాఠ్య పుస్తకాలలో స్వచ్ఛత గురించి పొందు పరచినట్లయితే విద్యార్థులకు చిన్నతనం నుండే స్వచ్ఛతపై బాధ్యత పెరుగుతుందని పట్టాభి రామ్ అన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ ఐఏఎస్ మాట్లాడుతూ విదేశాల్లో స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇస్తారన్నారు. మన దేశంలో కూడా శాశ్వతంగా స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వడంలో ప్రజలు తమ కల్చర్ లో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఇందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో మన రాష్ట్రం గతేడాది 6 స్థానం లో ఉందని, ఈ ఏడాది మన రాష్ట్రం ర్యాంక్ మరింత మెరుగుపరుచుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ ను డ్రైయిన్లలో వేయరాదని, అలా చేయడం వల్ల ఎన్నో ఇబ్బందులు వస్తున్నాయన్నారు. అనంతరం మంత్రి నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి డైరక్టర్ సంపత్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ పి. అనిల్ కుమార్ లు ఐఈసీ పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎన్జీవో సంస్థలు, స్టేక్ హోల్డర్స్, ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్స్, పంచాయితీ, మున్సిపల్ శాఖాధికారులు పాల్గొన్నారు.

## నిడదవోలు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో

# మే 3న జాబ్ మేళా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నిడదవోలు నియోజకవర్గ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించడం కోసం మే 3వ తేదీన ఎస్ వీడీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాబ్ మేళాలో భాగంగా 1302 మందికి ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. తద్వారా రూ.12,000 నుండి రూ.40,000 వరకు జీతం పొందవచ్చన్నారు. జాబ్ మేళాకు ఇసూజూ, ఎల్ అండ్ టీ కన్ స్ట్రక్షన్, జీఎంఆర్ కార్గో, పానాసోనిక్,హెచ్ డీబీ ఫినాన్షియల్ సర్వీసెస్, అపోలో ఫార్మసీ, ఐసోన్ ఎక్స్ పీరియన్సెస్, స్మార్ట్ బ్రెయిన్స్, సాండ్ స్పేస్ టెక్నాలజీస్, డీలేట్ కర్ కార్పొరేట్, సదర్ ల్యాండ్, సినర్జీన్, ఈఎస్ఏఎఫ్, స్పందన, ముత్తూట్ ఫైనాన్స్, పైసా బజార్, రీసొల్యూట్, ఇండస్, ఎంసీవీ, ఇండో ఎంఐఎం, పిల్కింగ్టన్,ఇన్ ఫిలూమ్, హెచ్ డీఎఫ్ సీ, బీఎస్ సీపీఎల్, జీవీఆర్, డెక్కన్ ఫైన్ కెమికల్స్ తదితర 45 కంపెనీల ప్రతినిధులు రానున్నారని తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీ పాసై మంచి అవకాశం కోసం ఎదురుచూస్తున్న యువత ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలన్నారు.

## వైసీపీ పాలనలో దౌర్జన్యాలు, భూ కబ్జాలపై ఫిర్యాదుల వెల్లువ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం మజరా నారకవాండ్లపల్లి గ్రామానికి చెందిన నారక పావులమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ తన భర్త చనిపోవడంతో.. కోర్టులో ఉన్న భూమిపై వైసీపీ పార్టీలో ఉన్న తన మరిది నారక రాజారెడ్డి అక్రమంగా భూమిలోకి దిగి దౌర్జన్యం చేస్తున్నాడని.. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు. అర్జీలు స్వీకరించిన నేతలు సమస్యలపై వెను వెంటనే అధికారులకు ఫోన్లు చేసి పరిష్కరించాలని ఆదేశించారు. కడప జిల్లా వల్లూరు మండలం పైడి కాలనీకి చెందిన ఆకుల వెంకటసుబ్బయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గత వైసీపీ ప్రభుత్వంలో తన స్థలంలోకి వెళ్లకుండా గేటును అడ్డంగా పెట్టారని.. దాన్ని తొలగించి తమకు హక్కుగా ఉన్న దారిలో వెళ్లేలా చూడాలని విజ్ఞప్తి చేశాడు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తప్పుడు సమాచారం ఇచ్చి ఎన్నికల్లో పోటీ చేసిన బీ. విశ్వనాథరెడ్డి నామినేషన్ పై విచారించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అన్నమయ్య జిల్లా పెద్ద మండ్యం గ్రామానికి చెందిన బి. సోమశేఖర్ రెడ్డి గ్రీవన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు. కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండలం జి. కొత్తపల్లి గ్రామానికి చెందిన పెరుగు నాగేంద్ర గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేస్తూ.. గ్రామంలో టీడీపీ తరవున యాక్టీవ్ గా ఉన్నామన్న కారణంతో 2019 ఎన్నికల్లో వైసీపీ నాయకులు కావాలని తమను రెచ్చగొట్టి అక్రమ కేసుల్లో ఇరికించి ఇబ్బంది పెట్టారని.. దయ చేసి తమపై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని విజ్ఞప్తి చేశాడు. అలాగే తమ గ్రామంలో పాఠశాల స్థలాన్ని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్ గా పనిచేసిన వ్యక్తులు యత్నిస్తున్నారని.. అధికారులు దాన్ని అడ్డుకొని. పాఠశాలకు ప్రహరీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశాడు తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలానికి చెందిన జె. విజయసారథి విజ్ఞప్తి చేస్తూ.. తన తండ్రిగారి పేరుమీద ఉన్న పొలానికి సంబంధించి పాస్ బుక్ కనిపించకపోవడంతో డూప్లికేట్ బుక్ ఇవ్వమంటే అధికారులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని.. దయ చేసి తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. చిత్తూరు జిల్లా చిత్తూరుకు చెందిన సి.దొరై గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. వీలునామా ద్వారా భాగ పరిష్కారం అయిన భూమికి పాస్ పుస్తకాలు ఇవ్వకుండా టి. భాస్కర్ అనే వ్యక్తి అడ్డు పడుతున్నాడని.. అతనికి భూమికి సంబంధం లేకపోయినా అధికారులు పాస్ పుస్తకాలు ఇవ్వడంలేదని.. దయ చేసి తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశాడు.తిరుపతి జిల్లా పాకల మండలానికి చెందిన నాగరాజ నాయుడు గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ఇంటర్ మీడియట్ ఎడ్యూకేషన్ నందు పార్ట్ టైమ్ జూనియర్ లెక్షరర్స్ గా పనిచేస్తున్న తమకు గత ప్రభుత్వంలో (2023 ఏప్రిల్, మే) ఆపిన రెండు నెలల జీతం ఇంకా రాలేదని.. దాన్ని త్వరగా ఇప్పించాలని అభ్యర్థించారు.

# దోపిడీ ముఠా, ఫేక్ ముఠా జగన్ రెడ్డి దొంగల ముఠా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్యప్రధాన ప్రతినిధి : జగన్ రెడ్డి దొంగల ముఠా, దోపిడీ ముఠా, ఫేక్ ముఠాను తాను సూటిగా ప్రశ్నిస్తున్నానని.. ఉర్సాకు 99 పైసలకే ఎకరాను కట్టబెట్టామని వారు చేస్తున్న అబద్ధపు ప్రచారాలకు వారి వద్ద ఉన్న ఆధారాలు ఏంటో బయట పెట్టాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ డిమాండ్ చేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ..రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం తన స్వంత ఖజానాను నింపుకోవడం కోసం మాత్రమే జగన్ రెడ్డి పనిచేశాడు. అందుకే గత ఎన్నికల్లో ప్రజల చేతిలో చివాట్లు తిని.. చావు తప్పి కన్ను లొట్టపోయి కేవలం 11 సీట్లకే పరిమితమైనా.. జగన్ రెడ్డి ఆయన పార్టీ ఇంకా గుణపాఠాలు నేర్చుకోవడంలేదు.. పద్ధతులు మార్చుకోవడంలేదు. 2019 -2024 లో పైసా పెట్టుబడి రాష్ట్రానికి తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను వెనక్కి తరిమేశాడు. తన జే ట్యాక్స్ తో రాష్ట్రంలో ఉన్న కంపెనీలు పారిపోయాయి. ప్రజలు వీటిని గమనించి చావు దెబ్బ కొట్టారు. అయినా బుద్ధి మార్చుకోకుండా ఇప్పుడు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాడు. అవినీతి సొమ్ముతో పెట్టిన ఫేక్ మీడియాతో ఇష్టాను సారంగా తప్పుడు రాతలు రాయిస్తున్నాడు. విశాఖను రాజధానిని చేస్తానని చెప్పి వందల వేల ఎకరాలు కబ్జా చేసి విశాఖను, ఉత్తరాంధ్రను సర్వనాశనం చేశారు. నేడు చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చినప్పటి నుండి మళ్లీ ఉత్తరాంధ్రను నిలబెట్టే ప్రయత్నం చేస్తూ.. అనేక కంపెనీలను తీసుకు వస్తూ.. కొన్ని వేల కోట్ల పెట్టుబడులు విశాఖ, ఉత్తరాంధ్రకు తీసుకు వస్తుంటే వైసీపీ నేతలకు కడుపు మండుతుంది. తాము దొచుకుతిన్న ప్రాంతానికి మళ్లీ పెడుబడులు తీసుకు వస్తారా? తాము జనాలను రోడ్డున పడేస్తే మళ్లీ వారిలో ఆశలు చిగురింప చేస్తారా? అని వైసీపీ నేతలకు కక్ష. అందుకే మేము తీసుకు వస్తున్న పెట్టుబడులపై అబద్ధపు రాతలు రాయిస్తున్నారు. యుఎస్ఏ కు చెందిన ఉర్సా క్లస్టర్స్ ప్రైవెట్ లిమిటెడ్ దాదాపు రూ. 5196 కోట్ల పెట్టుబడితో 2500 మందికి ఉపాధిని కల్పించేలా డేటా సెంటర్, ఐటీ ఆఫీసును నెలకొల్పేందుకు ముందుకు వచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు ఇస్తే.. ప్రభుత్వం వారికి డేటా సెంటర్ కు 56.36 ఎకరాలు ఐటీ స్పేష్ కు మూడున్నర ఎకరాల కేటాయింపులు చేస్తే దానిపై విషం కక్కుతున్నారు. దిక్కుమాలిన జగన్ పత్రికలో ఊరు పేరు లేని కంపెనీకి ఎకరం 99 పైసలకే అంటూ తప్పుడు రాతలు రాస్తున్నారు. దేని ఆధారంగా తప్పుడు రాతలు రాస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారో చెప్పాలి. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను అడ్డుకునే ప్రయత్నం తప్ప. వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలన్న ఆలోచనతోనే ప్రజల ముందుకు వచ్చా. మీకులా జీవోలను దాచిపెట్టలేదు. జీవోలను మాయం చేయలేదు. జీవోల వెబ్ సైట్ ను మూసి వేయలేదు. జీవోలను దాచిపెట్టిన 420 ప్రభుత్వం జగన్ రెడ్డిది. మేము క్లియర్ గా చెబుతున్నాం టాటాకు 21.16 ఎకరాలు 99 పైసలకు కేటాయించాం. ఇందులో తప్పేముంది. నేడు కోసం అనేక రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. నేడు టీసీఎస్ దేశంలోనే ఒక అగ్రగామి ఐటీ కంపెనీ. దీనికి సంబంధించిన జీవోను కూడా విడుదల చేశాం. ఆ జీవోను పబ్లిక్ డొమైన్ లో పెట్టాం. ఇది ప్రజలందరూ చూస్తున్నారు.

టీసీఎస్ కు 99 పైసలకు భూములు కేటాయించడం తప్పు అని మీరు చెప్పగలరా?. ఇవాళ మన రాష్ట్రానికి రూ. 1370 కోట్లు పెట్టుబడి తీసుకు రావడం తప్పా? 12000 మందికి ఉపాధి కల్పించడం నేరమా? ఉర్సాకు భూమి కేటాయిస్తున్నట్లు ఇంకా జీవో విడుదల చేయలేదు. భూమి కేటాయింపులపై స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డులో వచ్చిన ప్రతిపాదనను ఆమోదించాం. కాని దిక్కుమాలిన సాక్షి పత్రిక అబద్దాలు ప్రచారం చేస్తుంది. కాని మేము కేటాయించిన భూముల్లో ఐటీ పార్క్ కోసం ఇచ్చిన మూడున్నార ఎకరాలు ఎకరం కోటి చొప్పున కేటాయించాలని స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డులో ఆమోదం తెలిపాం.



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రతినిధి : ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి అగ్రగామి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ను స్థాపించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి సహకరించండి..

**ఢిల్లీలో కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ను కలిసిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

ఆంధ్రప్రదేశ్లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి పూర్తిగా సహకరించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ను.. మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. టమోటా పంటను అధికంగా పండిస్తున్న రాయలసీమ జిల్లాల్లో ఆపరేషన్ గ్రీన్స్ పథకం కింద మొదటి విడత రెండవ విడత మొత్త రూ. 9.76 కోట్లు విడుదల చేయాలని మంత్రి టి.జి భరత్ కోరారు. ఆరు నెలల్లోపు మొత్తం ప్రాజెక్ట్ను త్వరగా పూర్తి చేయడానికి మిగిలిన గ్రాంట్ మొత్తం రూ. 34.17 కోట్లు విడుదల చేయాలని వినతిపత్రం ద్వారా కోరారు. రాయలసీమ జిల్లాల్లో రైతులు టమోటా పంటను అత్యధికంగా సాగు చేస్తారని కేంద్ర మంత్రికి వివరించారు. టమోటా ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్స్ ఏర్పాటుచేయడం ద్వారా పంట కోత తర్వాత నష్టం జరగకుండా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలోని దక్షిణ ప్రాంతానికి ఈ కేంద్రాలు ఎంతో ముఖ్యమైనవని చెప్పారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందన్నారు.ఇక రాష్ట్రంలోని అన్ని జిల్లాలను అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో 175 పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి టి.జి భరత్.. కేంద్ర మంత్రికి వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను అభివృద్ధి చేయడం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పీఎంకేఎస్వై స్కీమ్స్ కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టాలనుకునే వారు ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా నేరుగా అప్లై చేసుకునేలా ఏపీకి వెసులుబాటు కల్పించాలని మంత్రి టి.జి భరత్ కోరారు. ఇప్పుడున్న ప్రక్రియ పెట్టుబడుల ప్రతిపాదనలను సకాలంలో సమర్పించడానికి ఒక అడ్డంకిగా ఉందన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి ఎంతో దోహదపడే ఈ అంశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ సందర్భంగా తిరుపతి ఐఐటీలో ప్రధాన మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం కింద రూ. 2.67 కోట్ల గ్రాంట్తో స్థాపించిన ఇంక్యూబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి రావాలని కేంద్ర మంత్రిని ఆహ్వానించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబందించిన అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు.



# గీత దాటితే సహించేది లేదు

- నన్ను నమ్ముకున్న వాళ్లని ఎప్పుడూ మర్చిపోను
- అద్దంకి దయాకర్ నన్ను నమ్ముకున్నాడు..ఎమ్మెల్సీ వచ్చింది
- ఓపికతో ఉంటే నాకూ బాధ్యత ఉంటుంది
- పార్టీ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి హెచ్చరించారు. అనంతరం సీఎం మీడియాతో చిట్చాట్ నిర్వహించారు. పలువురు నాయకులను ఉద్దేశించి హెచ్చరించినట్లు తెలుస్తోంది. తనని నమ్ముకున్న వాళ్లని తాను ఎప్పుడూ మర్చిపోనని సీఎం రేవంత్ అన్నారు. తనని నమ్ముకున్న వాళ్లలతో అద్దంకి దయాకర్ ఉన్నారని.. దయాకర్కు ఎమ్మెల్సీ వచ్చిందన్నారు. ఓపికతో ఉంటే నాకూ బాధ్యత ఉంటుంది.. కాదు అని నా వెంట ఉండి.. బయటకు వెళ్లి ఎవరైనా విమర్శలు చేస్తే.. తనపై భారం ఉండదన్నారు రేవంత్.. చెల్లుకు చెల్లు అయినట్లు ఫీలవుతానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలని..ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయని సీఎం రేవంతడ్డి పునరుద్ఘాటించారు. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని హెచ్చరించారు. అలాగే.. మావోయిస్టుల ఎన్కౌంటర్పై సీఎం.. జానారెడ్డితో భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కే కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు.

# భూ భారతి చట్టంతో రైతులకు మేలు

- ధరణి వల్ల ఏర్పడిన సమస్యలకు పరిష్కారం
- రైతులందరికీ అవగాహన కల్పిస్తున్నాం
- భూ భారతి చట్టం అవగాహన సదస్సులో మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః భూ భారతి చట్టంతో రైతులకు మేలు జరుగుందని, ధరణి వల్ల ఏర్పడిన సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం భూ భారతి పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి , నాగరాజు ,ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య , కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తెచ్చి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో అవగాహన కల్పిస్తున్నాం. గతంలో ధరణి ద్వారా ఎదుర్కున్న సమస్యలు భూ భారతి ద్వారా అధిగమిస్తాం. భూమి అంటేనే గౌరవం. ఆ సమస్యలను అధిగమించడానికి భూ భారతి చట్టం తెచ్చాం. దీని ద్వారా ఎలాంటి సమస్యలు రాకుండా ఉండడానికి అవగాహన కల్పిస్తున్నాం. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా

ప్రజలందరూ సన్న బియ్యం తినాలని సన్న బియ్యం ఇస్తుంటే మేము తినే బియ్యం మీరు తింటారా అనే ధోరణి. ధరణి స్థానంలో భూ భారతి వస్తే భూములు ఏమవుతాయని అని భయం. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి సమయంలో గౌరవెల్లి ప్రాజెక్ట్ కు శంకు స్థాపన చేసి అప్పుడే సొరంగం పనులు పూర్తి చేశాం. కుర్చీవేసుకుని గౌరవెల్లి పూర్తి చేస్తామని ..మీరు 10 ఏళ్లుగా గౌరవెల్లి ఎందుకు పూర్తి చేయలేదు. ఇప్పుడు మేము కాలువల నిర్మాణం పూర్తి చేస్తే కళ్ళు బైర్లు కమ్ముతున్నాయా. రైతులకు 2 లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేశాం. సన్న వడ్లు కు 500 బోనస్ ఇచ్చాం . ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రెప్పపాటు కరెంట్ పోకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నాం. ఎస్సీ వర్గీకరణ పూర్తి చేశాం. కుల గణన పూర్తి చేసి బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేశాం. మీ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్.. మరి బలహీన వర్గాలకు ఎందుకు అవకాశం ఇవ్వరు.. కాంగ్రెస్ పార్టీని విలన్ అంటున్నారు...సోనియా గాంధీ లేకపోతే తెలంగాణ వచ్చేదా. కవిత ఎంపీ గా ఓడిపోతే నాలుగు నెలల్లో ఎమ్మెల్సీ చేశావ్. మరి తెలంగాణ



నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదు. 15 నెలల్లో 69 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. 25 ఏళ్ల మీ పార్టీ ఏమేమి చేసిందో చెప్పే ప్రయత్నం చేయండి.. ఎంతసేపు మీ సోది కాంగ్రెస్. విమర్శలకే పరిమితం అవుతున్నారు. సభ కు జనాలు లేకపోవడంతో పల్లా రాజేశ్వర్ రెడ్డి,దయాకర్ రావు లు సభకు పోలీసులు అడ్డుకుంటున్నారు అని చెప్పే ప్రయత్నం చేశారని మంత్రి పొన్నం వివరించారు.

## రైల్వే స్టేషన్‌లలో, రైళ్లలో భద్రతను పటిష్ఠం చేయండి

### దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ జోన్‌లో రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత, రక్షణపై వివరణాత్మక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సోమవారం ఏప్రిల్ 28 , 2025న సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో జరిగిన ఈ సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6 డివిజన్లు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజనల్ రైల్వే మేనేజర్లు (డి.ఆర్.ఎమ్ లు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. అరుణ్ కుమార్ జైన్, జోన్ వ్యాప్తంగా రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత, రక్షణపై వివరణాత్మక సమీక్ష నిర్వహించారు. రైల్వే స్టేషన్లు, రైళ్లలో భద్రతా సిబ్బందిని అనగా రైల్వే రక్షణ దళం, ప్రభుత్వ రైల్వే పోలీసులను మొహరించి పటిష్ఠం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. రైలు ప్రయాణీకుల భద్రత కోసం అవసరమైన ప్రదేశాలలో సిసిటివిలను ఏర్పాటు చేయడం యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు. అసురక్షిత సంఘటనలను నివారించడానికి ఏవైనా అసాధారణ పరిస్థితులను గమనించినట్లయితే వెంటనే చర్యలు తీసుకోవాలని కూడా ఆయన అధికారులను ఆదేశించారు.

# తీవ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలి

- తీవ్రవాదుల దాడి హేయమైన చర్య
- భూ భారతి దేశానికే రోల్ మోడల్
- రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకే భూ భారతి చట్టం
- భూ సమస్యలు లేని రాష్ట్ర గా తీర్చి దిద్దటమే లక్ష్యం
- అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ




సంగారెడ్డి మేచర్ న్యూస్ ప్రతినిధి....తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. సోమవారం హత్నూర మండలం లోని మంగపూర్ గ్రామం లోని ప్రైవేటు ఫంక్షనల్లో భూభారతి అవగాహన సదస్సుకు , అటవీ,దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మెదక్ ఎంపీ రఘు నందన్ రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు లతో కలసి పాల్గొన్నారు.దేశంలో తీవ్రవాదుల దాడికి నిరసనగా రెండు నిముషాల సమయం మౌనం పాటించారు.జ్యోతి ప్రజ్వలన చేసి భూ భారతి చట్టం అవగాహన సదస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా భూభారతి– నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ..దేశంలో తీవ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించలన్నారు. తీవ్ర వాదుల దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు.దేశంలో తీవ్రవాదాన్ని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వనికి తమ పార్టీ పూర్తి అండగా ఉంటుందని ఎంపీ రఘు నందన్ రావుకు తెలిపారు.అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు.రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృాఎతజ్ఞతలు తెలియజేశారు.త్వరలో గ్రామ పరిపాలన అధికారులను ప్రభుత్వం నియమిస్తుందని తెలిపారు.భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు.భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు – భూ భారతి చట్టం అని ఈ చట్టం లో హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ తయారీ ,పెండింగ్ సాదాబైనామా ధరఖాస్తుల పరిష్కారం అవకాశం ఉందన్నారు.వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయాలని, భూమి హక్కులు మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదుకు, పాసు పుస్తకాలలో భూమి పటం ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు.భూ సమస్యల పరిష్కారనికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, వ్యక్తికి ఆధార్ భూమికి భూధార్ కార్డుల జారీ చేస్తున్నట్లు చట్టంలో ఉందని తెలిపారు. ఇంటి స్థలాలకు, ఆబాది,వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం ,గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైన ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వర్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారన్నీ కూడా పొందుపరిచారని,రికార్డులో తప్పుల సవరణకు ,హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు కూడా అవకాశం ఉందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ భూ భారతి చట్టం లో రైతులకు చట్టాలపై అవగాహన కల్పించి, భూ సమస్యలు లేకుండా చూడాలన్నారు.దేశంలో 5 కోట్ల కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిలో 3 కోట్ల వరకు భూ సంబంధిత కేసులే ఉన్నాయన్నారు.భూ రికార్డులు డిజిటల్ గా మార్చాలని ,భూ భూధార్ లాంటివి గతంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయించిన కూడా అప్పటి ప్రభుత్వాలు అమలు చేయలేదన్నారు.గ్రామాల్లో ఉన్న గ్రామ కంఠం,అభది భూముల సర్వే జరగాలన్నారు.టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం ఎంతో అనుభవజ్ఞులతో తయారు చేశారని,

ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని, గతంలో పేద రైతులను న్యాయస్థానాల చుట్టూ తింపారని అని అన్నారు.ప్రజా పాలన అనంతరం రైతు సంక్షేమ కార్యక్రమాలు అనేకం జరిగాయన్నారు.

రుణమాఫీ ,ఉచిత విద్యుత్ ,ఫ్రీ బస్ , 500 కే గ్యాస్ సిలిండర్, సన్నాళ్లకు బోనస్ ఇలాంటివి అమలు చేశారన్నారు.యువతకు అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలియజేశారు.జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు.

ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు.ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన హక్కులు, కొత్త చట్టంలో ఎలాంటి హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,మెదక్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి,అదనపు కలెక్టర్ మాధురి,ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి , తాసిల్దార్ పర్వీన్ షేక్, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై కేసీఆర్ వ్యాఖ్యలు సరికాదు

### తీవ్రంగా ఖండించిన టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః బీఆర్ఎస్ నిర్వహించిన ఎల్కతుర్తి బహిరంగ సభలో టీడీపీ జాతీయ పార్టీ అధ్యక్షులు, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుని ఉద్దేశించి తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్ తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆనాటి అసెంబ్లీలో తెలంగాణ ఊసే మాట్లాడ వద్దని అన్నారని కేసీఆర్ బహిరంగ సభలో అనడం వాస్తవం కాదని అన్నారు. గతంలో సమైక్య రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో రెండు తెలుగు రాష్ట్రాలు నాకు సమానమని నాకు ఈ రెండు తెలుగు రాష్ట్రాలు నాకు రెండు కండ్లు అన్న మాటలు అసెంబ్లీ లో రికార్డు ఉందన్నారు. అట్లాగే ఆనాటి సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు వాటగా దాదాపు రూ.16.వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ తో కూడుకొన్న తెలంగాణ మొదటి ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ ఏక కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తీసుకెళ్లిన ఘనత మీదే కదా అని దశరథ్ పేర్కొన్నారు. ఎక్కతుర్తి లో కేసీఆర్ మాట్లాడిన మాటలను తెలంగాణ ప్రజలు నమ్మరని ఈసందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఆనాడు సమైక్య రాష్ట్ర నికి ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్ర బాబు ఏఒక్కరి మీద బారం వేయలేదని గుర్తుకు తెచారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

మల్కాజిగిరి సర్కిల్-28, 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.03/EE-28/SBZ/GHMC/2025-26, తేది: 25-04-2025

**పని పేరు:** మెయింటనెన్స్ పనులు ఇతరములు: 01. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 30.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 25-04-2025 మ॥ 4.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 28-04-2025 మ॥ 4.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెల్: 9154796465, 7331189186. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 28, GHMC

DIPR.RO.No.918-PP/CL/Advt/1/2025-26 , Dt: 28-04-2025

**తెలంగాణ ప్రభుత్వం**
తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయం, రంగారెడ్డి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

Lr నెం. E1/242/2025-26 తేది: 28-04-2025

రూ 2.00 లక్షల మొత్తముతో అంగన్ వాడి రిపేర్లు చేయుటకు, రూ 2.00 లక్షల మొత్తముతో IVNM కు GI sheet ఫెన్సింగ్ వేయుటకు, రూ 5.00 లక్షల మొత్తముతో వాటర్ ట్యాంకర్ల ఎంగేజ్ చేయుటకు, 3.00 లక్షల మొత్తముతో సబ్ మర్సిబుల్ మోటర్లు సప్లయ్ చేయుటకు, రూ. 5.00 లక్షల మొత్తముతో సి.సి రోడ్డు వేయుటకు, రూ 5.00 లక్షల మొత్తముతో శాలివాహన సంఘం నిర్మాణము చేయుటకు మరియు రూ 45.00 లక్షల మొత్తముతో స్మశాన వాటిక అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను నమోదిత కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కొరబడుతున్నవి. టెండరు షెడ్యూలు దిగువ విధంగా ఉన్నది. టెండరు డాక్యుమెంట్ డౌన్లోడ్ తేది: 28.04.2025 ఉదయం 10:30 గం. నుండి 07.05.2025 ఉ. 10.30 గం. వరకు కమిషనర్, తుక్కుగూడ మునిసిపాలిటీ వారిచే స్వీకరించబడును మరియు టెండర్లను తెరచుట తేది: 07.05.2025 ఉ 10.31 గం. కు కమీషనర్ తుక్కుగూడ మునిసిపాలిటీ లేదా వారి డిప్యూటీచే తెరవబపడుతుంది. తదుపరి వివరాల కొరకు ఇ- ప్రొక్యూర్మెంట్ టెండరు ప్లాట్ ఫారం అనగా https://tender.telangana.gov.in దర్శించడి లేదా తుక్కుగూడ మునిసిపల్ కార్యాలయాన్ని సంప్రదించండి. సంప్రదించు నెం. 9963613622.

DIPR.RO.No.933-PP/CL/Advt/1/2025-26 , Dt: 28-04-2025 సం/- కమీషనర్, తుక్కుగూడ మున్సిపాలిటీ

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తాం

- భిన్న వ్యాపారాలలో మహిళా సంఘాలను ప్రోత్సహించాలి
- గ్రామాల్లో మహిళా రక్షక టీములుగా మహిళా సంఘాలను సిద్ధం చేయాలి
- సామాజిక రుగ్మతలు దురాచారాలు, వేధింపులు, బాల్య వివాహాలు నుండి రక్షించే విధంగా మహిళా సంఘాలకి శిక్షణ ఇవ్వాలి
- మహిళా శిశు సంక్షేమ శాఖ పై మంత్రి ధనసరి (అనసూయ) సీతక్క సమీక్ష



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః భిన్న వ్యాపారాలలో మహిళా సంఘాలను ప్రోత్సహించే విధంగా డి ఆర్ డి ఓ లు పని చేయాలని మంత్రి ధనసరి (అనసూయ) సీతక్క అధికారులను ఆదేశించారు. ఎర్రమంజిల్ లోని మిషన్ భగీరథ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామాల్లో మహిళా రక్షక టీములుగా మహిళా సంఘాలను సిద్ధం చేయాలి. సామాజిక రుగ్మతలు దురాచారాలు, వేధింపులు, బాల్య వివాహాలు నుండి గ్రామాలను రక్షించే విధంగా మహిళా సంఘాలకి శిక్షణ ఇవ్వాలి. గతంలో మహిళలు భర్తలు కుటుంబాల మీద ఆధారపడేవారు. మహిళా స్వయం సహాయక సంఘాల పుణ్యమా అని కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆశిస్తున్నారు. మూస పద్ధతిలో కాకుండా మహిళా సంఘాలను మరింత క్రియాశీలకంగా తీర్చి దిద్దాలి. గ్రామాల్లో ఈ సంవత్సరంలో చేయాల్సిన పనుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశాము. మే చివరిలోపు పనులను గుర్తించండి. అంగన్వాడి భవనాల నిర్మాణం కోసం తాసిల్దార్లతో సమన్వయం చేసుకొని స్థలాలను గుర్తించండి. ఒక్కో అంగన్వా డి భవన నిర్మా ణ ఖర్చు ను రూ.15 లక్షలకు పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నాం. ప్రజలకు అవసరమైన, ఊరంతాటికీ ఉపయోగపడే పనులను పనుల జాతరలో భాగంగా గుర్తించాలి. అంగన్వాడి కేంద్రాల నిర్మాణం, పొలం బాటలు, పంట కాలువల వంటి పనులకు ప్రాధాన్యత నివ్వాలి. పనుల్లో నాణ్యత ఉండేలా జాగ్రత్తగా పాటించాలి. పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటాం. పనులు సరిగా చేయకపోతే సోషల్ ఆడిట్ కు బలి కావాల్సి వస్తుంది. రంగారెడ్డి జిల్లా మాల్ గ్రామపంచాయతీకి ఆత్మ నిర్భర్ పంచాయతీ విభాగంలో జాతీయస్థాయిలో మొదటి అవార్డుకు ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం. గ్రామపంచాయతీలను సొంత ఆదాయ వనరులను సమకూర్చేలా తీర్చిదిద్దుతున్న అధికారులందరికీ అభినందనలు. మాల్ గ్రామపంచాయతీ స్ఫూర్తిగా.. ఇతర గ్రామపంచాయతీలు స్వయం సమృాఎద్ధి సాధించేలా కృాఎషి చేయాలి. పంచాయతీరాజ్ శాఖ 2.5 కోట్ల మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. అలాంటి శాఖ లో పనిచేయడం అధికారుల అదృాఎష్టం. కానీ ఇతర శాఖల్లో పెద్ద ఎత్తున డిప్యూటేషన్ల మీద పిఆర్ సిబ్బంది పనిచేస్తున్నారు. సుదీర్ఘ కాలం పాటు సెలవులోకి వెళుతున్నారు. దానివల్ల సిబ్బంది కొరతతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుకే సుదీర్ఘ సెలవులోకి వెళ్లడం, డిప్యూటీషన్ల పై కఠినంగా ఉంటాము. పంచాయతీ కార్యదర్శుల పనితీరును డీపీవోలు నిరంతరం పర్యవేక్షించాలి . గ్రామాల్లో స్వచ్ఛదనం పచ్చదనం పెంచేలా అధికారులు పనిచేయాలి. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరుగుతుందా లేదా నమోదు చేయాలి. అందుకోసం ప్రత్యేక యాప్ ను మే 1 నుంచి అందుబాటులోకి వస్తుంది. గత ఏడాది మాదిరి గా కాకుండా వీలైనంత త్వరగా పనుల జాతర చేపట్టాలి. మే చివరలో పనులు మొదలుపెట్టేలా కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తాము. హడావుడిగా చివర్లో పనులు చేపట్టడం వల్ల అనుకున్న ఫలితాలు రావట్లేదు. అందుకే మనము చేయాల్సిన పనులను తక్షణం గుర్తిస్తే సాంక్షన్ చేస్తాము. గ్రామాల్లో చేపట్టే పనులపై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తాం. మంచిగా పనులు చేసే జిల్లాలను గుర్తించి సన్మానిస్తామని మంత్రి సీతక్క తెలిపారు.

# ప్రజల సొత్తుని అన్నిరంగాల్లో దోచుకున్నది బీఆర్ఎస్

## కేసీఆర్‌పై మహేష్ గౌడ్ విసుర్లు




తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్కుమార్ గౌడ్ విమర్శించారు. బీజేపీ గురించి నిన్నటి సభలో కేసీఆర్ కనీసం మాట్లాడలేదని అన్నారు. కేసీఆర్ గాంధీ కుటుంబం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. నిన్నటి సభలో కేసీఆర్ మాట్లాడిన తీరును ఖండిస్తున్నామని అన్నారు. ఆ సభలో జనాలకంటే ఎక్కువ విస్కీ బాటిల్స్ ఉన్నాయని ఎద్దేవా చేశారు. సభలో మహిళలు కనిపించలేదని అన్నారు. సోమవారం గాంధీభవన్లో మహేష్కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృాఎద్ధిపై కేసీఆర్ చర్చకు సిద్ధమా అని మహేష్కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

అధికారం నుంచి దిగిపోయిన తర్వాత కూడా కేసీఆర్ అబద్దాలతో మభ్యపెట్టడానికి చూస్తున్నారని మహేష్కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. అతి తక్కువ సమయంలో ప్రజాధనాన్ని దోచుకున్న కుటుంబం కేసీఆర్దని ఆరోపించారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన గాంధీ కుటుంబం గురించి మాట్లాడే స్థాయి కేసీఆర్ది కాదన్నారు. దొంగ పాసుపోర్టులు చేసుకునే కేసీఆర్కు కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హతే లేదని అన్నారు. కాంగ్రెస్ వల్లే కేసీఆర్ కుటుంబం ఈ స్థాయిలో ఉందని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత సోనియగాంధీ తెలంగాణ ఇవ్వటం వల్లనే కేసీఆర్ కుటుంబం కాస్ట్లీ కార్లలో తిరుగుతుందని ఆరోపించారు. కేసీఆర్ దరిద్రపు, దుష్టపాలన గురించి ప్రజలు మరిచిపోయారని అనుకున్నావా.. ఎప్పటికీ మర్చిపోరని మహేష్కుమార్ గౌడ్ హెచ్చరించారు. 420 వైఫల్యాలు కేసీఆర్వి ఆయన చేసిన మోసాల గురించి సభలో ఎందుకు చెప్పుకోలేదని మహేష్కుమార్ గౌడ్ ప్రశ్నించారు. కనీసం ఆలోచన లేకుండా కేసీఆర్ తన కుటుంబం బాగుకోసం కాళేశ్వరం కట్టారని విమర్శించారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఇచ్చిన వారికి ఒక్క పదవి ఇవ్వకపోగా ..తన కుటుంబానికే అన్ని పదవులు కట్టబెట్టారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ఫోన్లో మాట్లాడుకునే స్వేచ్ఛ కూడా లేకుండా చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో విద్య, వైద్యం నిర్లక్ష్యం చేయడం వాస్తవం కాదా అని నిలదీశారు. కేసీఆర్ హయాంలో వడ్ల కుప్పలపై రైతులు ఆత్మహత్యలు చేసుకున్నది మర్చిపోయారా అని ప్రశ్నించారు. తాము చేసిన కులగణనపై కనీసం కేసీఆర్ నోరు విప్పలేదని మండిపడ్డారు. కవిత, హరీష్ రావుని సభలో పట్టించుకోలేదన్నారు. జన్వాడ ఫాంహౌస్ ఎవరివి.. వాటికోసం జీవోలు మార్చారని ఆరోపించారు. కేసీఆర్ పర్మినెంట్గా ఫాంహౌస్కే పరిమితం కావాలని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. ప్రజల సొత్తుని అన్నిరంగాల్లో దోచుకున్నారని మహేష్కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు

KFINTECH
EXPERIENCE TRANSFORMATION

**KFIN TECHNOLOGIES LIMITED**

**CIN: L72400MH2017PLC444072**
**Registered office address**: 301, The Centrium, 3rd Floor, 57, Lal Bahadur Shastri Road, Nav Pada, Kurla (West), Mumbai – 400070, Maharashtra
**Tel. No.**: 022 4962 0337, **Website**: www.kfintech.com, **Email:** investorrelations@kfintech.com

**Extract of audited consolidated financial results for the quarter and year ended March 31, 2025**

(₹ in Millions)

| Sl. No. | Particulars | Quarter ended | | | Year ended | |
|---|---|---|---|---|---|---|
| | | March 31, 2025 (Audited - Refer Note 4) | December 31, 2024 (Unaudited) | March 31, 2024 (Audited - Refer Note 4) | March 31, 2025 (Audited) | March 31, 2024 (Audited) |
| 1 | Revenue from operations | 2,826.98 | 2,900.18 | 2,283.41 | 10,907.52 | 8,375.33 |
| 2 | Net profit before tax (from ordinary activities) | 1,142.25 | 1,220.91 | 943.72 | 4,475.90 | 3,273.82 |
| 3 | Net profit before tax (after extraordinary activities) | 1,142.25 | 1,220.91 | 943.72 | 4,475.90 | 3,273.82 |
| 4 | Net profit after tax attributable to shareholders of the Company | 850.53 | 901.78 | 744.68 | 3,326.25 | 2,460.48 |
| 5 | Total comprehensive income attributable to shareholders of the Company | 840.85 | 895.00 | 725.75 | 3,324.24 | 2,456.05 |
| 6 | Paid-up equity share capital | 1,720.83 | 1,718.33 | 1,709.89 | 1,720.83 | 1,709.89 |
| 7 | Reserves (excluding "revaluation reserve") | 12,357.47 | 11,435.58 | 9,695.03 | 12,357.47 | 9,695.03 |
| 8 | Securities premium account | 5,768.60 | 5,712.54 | 5,544.26 | 5,768.60 | 5,544.26 |
| 9 | Earnings' per equity share ('EPS') [face value of share: ₹ 10 each]* | | | | | |
| | Basic | 4.95 | 5.25 | 4.36 | 19.39 | 14.46 |
| | Diluted | 4.91 | 5.21 | 4.32 | 19.27 | 14.34 |

*EPS is not annualized for the periods.

**Notes:**

1 Financial results of KFin Technologies Limited (standalone financial results)

(₹ in Millions)

| Sl. No. | Particulars | Quarter ended | | | Year ended | |
|---|---|---|---|---|---|---|
| | | March 31, 2025 (Audited - Refer Note 4) | December 31, 2024 (Unaudited) | March 31, 2024 (Audited - Refer Note 4) | March 31, 2025 (Audited) | March 31, 2024 (Audited) |
| 1 | Revenue from operations | 2,742.85 | 2,823.95 | 2,243.37 | 10,554.99 | 8,108.27 |
| 2 | Net profit before tax (from ordinary activities) | 1,094.37 | 1,228.29 | 905.75 | 4,381.96 | 3,251.42 |
| 3 | Net profit before tax (after extraordinary activities) | 1,094.37 | 1,228.29 | 905.75 | 4,381.96 | 3,251.42 |
| 4 | Net profit after tax | 814.73 | 910.44 | 727.48 | 3,255.48 | 2,454.24 |

2 The financial results have been prepared in accordance with Indian Accounting Standard prescribed under Section 133 of the Companies Act, 2013 and are in compliance with the presentation and disclosure requirements of Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 (as amended).

3 The above results have been audited and recommended to the Board of Directors by the Audit Committee and subsequently approved by the Board of Directors at its meeting held on April 28, 2025. The statutory auditors have expressed an unmodified audit opinion on these results.

4 The figures for the quarter ended March 31, 2025 are the balancing figures between the audited figures in respect of the full financial year 2024-25 and the published unaudited year to date figures up to the third quarter of the financial year 2024-25, which were subject to limited review.

5 The above is an extract of the detailed format of financial results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the quarter and year ended Financial Results (Standalone and Consolidated) are available on the websites of BSE Limited i.e. www.bseindia.com, National Stock Exchange of India Limited i.e. www.nseindia.com and the Company i.e. www.kfintech.com. The same can be accessed by scanning the QR code provided below:

Place: Hyderabad
Date: April 28, 2025

*for* **KFin Technologies Limited**
SD/-
**Sreekanth Nadella**
Managing Director and Chief Executive Officer
DIN: 08659728

Adfactors 33/25

## ప్రపంచం రెండుగా చీలబోతుందా?

గతంలో కూడా భారత్ ,చైనా మధ్య నాలుగు సార్లు యుద్ధం జరిగింది. కానీ ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. ప్రపంచం ఇప్పటికే ఎన్నో విభజనల మధ్య గజగజ లాడుతోంది – అమెరికా వర్సెస్ చైనా, రష్యా వర్సెస్ నాటో – ఇలాంటి దశలో భారత్–పాకిస్తాన్ మధ్య ఓ పెద్ద యుద్ధం జరగడం అంటే ప్రపంచం మళ్లీ రెండు భాగాలుగా చీలిపోవడాన్ని వేగవంతం చేయడం అని చెప్ప వచ్చు.ప్రస్తుతం భారతదేశం అంతర్జాతీయంగా బలమైన స్థానాన్ని ఏర్పర చుకుంది. అమెరికా, ఫ్రాన్స్, రష్యా వంటి దేశాలతో మంచి సంబంధాలు కొన సాగుతోంది. కానీ ఆర్థికంగా, వ్యూహాత్మకంగా పాకిస్తాన్ గతంలోని దృఢతను కోల్పోయింది.అయినా చైనా, టర్కీ కొన్ని ముస్లిం దేశాల మద్దతుతో పాకిస్తాన్ తన స్థానాన్ని నిలబెట్టేందుకు ప్రయత్నిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో, భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య జరిగే యుద్ధం కేవలం సరిహద్దు పోరుగా మిగలకుండా, ప్రపంచాన్ని రెండుగా చీల్చబోయే ఘట్టంగా మారవచ్చు.

భారతదేశానికి మద్దతు ఇచ్చే దేశాల జాబితా గణనీయంగా ఉంది. అమెరికా భారతదేశాన్ని ఇండో–పసిఫిక్ వ్యూహంలో ప్రధాన భాగస్వామిగా భావిస్తోంది. ఫ్రాన్స్ కూడా భారతదేశానికి రక్షణ, సాంకేతిక రంగాల్లో మద్దతునందిస్తోంది. రష్యా, అనేక దశాబ్దాలుగా భారతదేశానికి నమ్మకమైన మిత్రుడిగా నిలుస్తూ, ఇటీవలి కాలంలో కూడా అదే ధోరణిని కొనసాగిస్తోంది. క్వాడ్ కూటమిలో భాగమైన ఆస్ట్రేలియా, జపాన్ దేశాలు కూడా భారతదేశానికి వ్యూహాత్మక మద్ద తు అందిస్తాయి. ఇజ్రాయెల్ సైతం ఇంటెలిజెన్స్, టెక్నాలజీ సహాయం ద్వారా భారత్కు బలోపేతం చేస్తోంది.ఇతరవైపు, పాకిస్తాన్ చైనా యొక్క అత్యంత సమీప మిత్రుడిగా నిలిచింది. చైనా, పాకిస్తాన్కు ఆర్థికంగా, సైనికంగా బలమైన మద్దతు అందించనుంది. టర్కీ కూడా ముస్లిం సౌహార్ద్యాన్ని మరిచిపోకుండా పాకిస్తాన్కు బాసటగా నిలిచే అవకాశముంది. కొన్ని అరబ్ దేశాలు పాకిస్తాన్కు మౌన మద్దతు ఇవ్వగలవు, కాని వారు స్పష్టమైన మద్దతు ప్రకటించకపోవచ్చు. ఇరాన్ కూడా కొన్ని సందర్భాలలో పాకిస్తాన్కు మద్దతు ఇవ్వవచ్చును, అయితే అది పరిమితమే అవుతుంది.ఈ విధంగా ప్రపంచం మళ్ళీ రెండుగా మారే అవకాశముంది. ఒకవైపు అమెరికా, ఫ్రాన్స్, రష్యా, ఇజ్రాయెల్ వంటి దేశాలతో భారత్ మైత్రి కుదుర్చుకుంటే, మరోవైపు చైనా, టర్కీ కొంతవరకు ఇస్లామిక్ దేశాలు పాకిస్తాన్కు మద్దతుగా నిలవవచ్చు. ఇది చరిత్రలో కనిపించిన కోల్డ్ వార్ తరహా విభజనను తలపించగల పరిణామం.1945 తర్వాత ప్రపంచం రెండు ప్రధాన భాగాలుగా విడిపోయింది – ఒకవైపు అమెరికా ఆధిక్యంతో డెమొక్రటిక్ ప్రపంచం, మరోవైపు సోవియట్ యూనియన్ ఆధిపత్యంలో కమ్యూనిస్టు ప్రపంచం. దీన్ని "కోల్డ్ వార్"గా పిలిచారు. అమెరికా, సోవియట్ యూనియన్ నేరుగా యుద్ధం చేయకుండా, అనుబంధ దేశాల మీద ప్రతినిధి యుద్ధాల ద్వారా తమ శక్తిని చూపించుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రపంచం అంతా మిత్ర దేశాలు, ప్రత్యర్థి దేశాలుగా చీలిపోయింది. ఆయుధ పోటీ, స్పేస్ రేస్, ఇంటెలిజెన్స్ వార్ వంటి రంగాల్లో ఈ పోటీ కొనసాగింది.

ప్రస్తుతం భారత్–పాకిస్తాన్ మధ్య ఏర్పడుతున్న పరిణామాలు కూడా దీనికి సమానంగా కనిపిస్తున్నాయి. భారతదేశం వెనుక అమెరికా, ఫ్రాన్స్, రష్యా వం టి శక్తులు ఉండగా, పాకిస్తాన్ వెనుక చైనా, టర్కీ వంటి దేశాలు నిలుస్తున్నాయి. ఇదే తీరులో యుద్ధం తీవ్రత పెరిగితే, ప్రస్తుత ప్రపంచం కూడా మళ్ళీ శీతయుద్ధ వాతావరణంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. కానీ ఈసారి యుద్ధం చాలా ప్రమాదకరమైనది. ఎందుకంటే రెండు దేశాల దగ్గరా అణ్వాయుధాలు ఉన్నాయి. ఒకప్పుడు కోల్డ్ వార్లో గల అణ్వాయుధ భయాన్ని మించిన భయం ఇప్పుడు భారత ఉపఖండంలో పుట్టే అవకాశముంది. ప్రస్తుతం యుద్ధం ప్రారంభమైనా, అది కేవలం భారత్, పాకిస్తాన్ కే పరిమితమై ఉండదు. ప్రపం చంలో చైనాకు వ్యతిరేకంగా ఉన్న దేశాలంతా భారత్కు మద్దతుగా నిలుస్తారు. అదే విధంగా చైనా తన ప్రభావం కలిగిన ప్రాంతాలను పాకిస్తాన్కు మద్దతుగా మలచేందుకు యత్నించవచ్చు. దీని వల్ల ప్రపంచం మళ్ళీ రెండుగా విడిపోయే ప్రమాదం ఉంది.భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య ఇప్పటి వరకు నాలుగు ప్రధాన యుద్ధాలు జరిగాయి. ప్రతియుద్ధం కూడా భిన్నమైన పరిస్థితుల్లో ప్రారంభమై, విభిన్న ఫలితాలను తెచ్చింది. అయితే, ప్రతిసారీ సమస్యల మూలం కాశ్మీర్ అనే అని చెప్పవచ్చు.1947%–%48లో మొదటి భారత–పాకిస్తాన్ యుద్ధం జరిగింది. 1947లో పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య మొదలైంది. పాకిస్తాన్ మద్దతు ఇచ్చిన మతోన్మాదులు జమ్ము–కాశ్మీర్ మీద దాడి చేశారు. అప్పటి జమ్ము–కాశ్మీర్ రాజు హరిసింగ్ భారతదేశంతో కలిపేందుకు ఒప్పుకు న్నా రు. దాంతో భారత సైన్యం రంగప్రవేశం చేసి, ఆక్రమణదారులను వెనక్కు నెట్టింది. యుద్ధం చివరకు 1949లో ఐక్యరాజ్యసమితి మధ్యవర్తిత్వంతో ఆగింది. కాశ్మీర్ను రెండు భాగాలుగా విభజిస్తూ ఒక నిశ్చితరేఖ(ఎల్ ఓ సి ) ఏర్పాటు చేయబడింది. ఈ యుద్ధంలో స్పష్టమైన విజయం ఎవరికీ దక్కలేదు, కానీ భారతదేశం జమ్ము–కాశ్మీర్లో తన నియంత్రణను కొనసాగించగలిగింది. 1965లో పాకిస్తాన్ 'ఆపరేషన్ జిబ్రాల్టర్' అనే పేరుతో కాశ్మీర్లో తిరుగుబాట్లను రెచ్చగొట్టే ప్రయత్నం చేసింది. ఇది విఫలమైంది.రెండు దేశాల మధ్య తీవ్రమైన యుద్ధం జరిగింది. లాహోర్, సియాల్కోట్ ప్రాంతాల్లో భారత సైన్యం గట్టి బదులు ఇచ్చింది. చివరకు తాష్కెంట్లో ఒప్పందం కుదిరి, యుద్ధం ముగిసింది. ఈ యుద్ధం భారతదేశానికి ఆత్మవిశ్వాసాన్ని పెంచగా, పాకిస్తాన్లో తీవ్ర రాజకీయ అస్థిరతను సృష్టించింది.1971 లో మూడవ భారత%–%పాకిస్తాన్ యు ద్ధం జరిగింది. ఇది భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య జరిగిన అత్యంత కీలకమైన యుద్ధం. పాకిస్తాన్ తూర్పు భాగం (ఈ రోజు బంగ్లాదేశ్) ప్రజలు పశ్చిమ పాకిస్తాన్ నుండి అమానుష హింసలకు గురయ్యారు. లక్షల మంది పైగా శరణార్థులు భారతదేశానికి ప్రవహించంటంతో, భారతదేశం ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. భారత సైన్యం తూర్పు పాకిస్తాన్లో విజయం సాధించి, బంగ్లాదేశ్ అనే కొత్త దేశాన్ని ఉద్భవింపజేసింది. 1971 యుద్ధంలో పాకిస్తాన్ మిగిలిన మూడు యుద్ధాల కన్నా ఎక్కువ పరాజయాన్ని చవిచూసింది. దాదాపు 90,000 పాకిస్తాన్ సైనికులు భారత సైన్యానికి లొంగిపోయారు. ఈ యుద్ధం తర్వాత భారతదేశం ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన దేశంగా ఎదిగింది.1999లో కార్గిల్ యుద్ధం జరిగింది. 1999లో పాకిస్తాన్ మిలిటరీ, ప్రత్యేకించి దాని సైనిక నాయకుడు జనరల్ పర్వేజ్ ముషరఫ్ ప్రేరేపించిన పాకిస్తాన్ సైనికులు ,తీవ్రవాదులు కార్గిల్ ప్రాంతంలోని భారత సరిహద్దులోకి చొరబడ్డారు. ఇది పూర్తిగా భారత భూభాగం కావడం వల్ల, భారతదేశం దీన్ని తీవ్రమైన రీతిలో ఎదుర్కొంది. ఆపరేషన్ విజయ్ ద్వారా భారత సైన్యం కార్గిల్ ప్రాంతం నుండి పాకిస్తాన్ సైనికులను వెనక్కు పంపి, విజయాన్ని సాధించింది. ఈ యుద్ధం వల్ల పాకిస్తాన్ కి అంతర్జాతీయంగా నిరసన వచ్చింది. భారతదేశం సుస్థిరమైన వ్యూహాత్మక ప్రణాళికతో విజయం సాధించిన యుద్ధం ఇది. ఇంతకు మునుపటి యుద్ధాలతో పోల్చితే, ప్రస్తుత భారత్–పాకిస్తాన్ యుద్ధం చాలా భిన్నమైనది. ఇప్పుడు యుద్ధం కేవలం సాంప్రదాయ సైనిక పోరా టంతోనే కాదు, ఆధునిక టెక్నాలజీ ఆధారంగా కూడా సాగుతోంది. ముఖ్యంగా ఓ పక్క ప్రపంచంలో ఇంకెన్నో యుద్ధాలు కొనసాగుతూనే ఉన్న తరుణంలో ఈ భారత్–పాకిస్తాన్ యుద్ధం ప్రపంచాన్ని రెండుగా చీల్చే సంకేతాలను మాత్రం ఇస్తుందనే అనుకోవాలి.ఈ యుద్ధంతో భారత్ తో పాటు,ప్రపంచం ఎలా మారబోతుందో వేచి చూడాల్సిందే!



# చరిత్ర మారబోతుందా?

■ పాఠ్యపుస్తకాల్లో అనేక కీలక మార్పులు ■ కొన్ని కీలక అధ్యాయాలను తొలగించగా కొన్ని కొత్త విషయాలను చేర్చారు ■ , కళలు, నిర్మాణాలు, పాలనా విధానాలపైనా అవగాహనా పాఠాలు ■ విద్యావ్యవస్థపై గొప్ప ప్రభావం చూపేలా మార్పులు ■ దేశపు ప్రాచీన విజ్ఞానం పట్ల గౌరవాన్ని పెంచే లా నిర్ణయం

తేజస్వి
హైదరాబాద్

ఇటీవల ఎన్ సి ఆర్ టి (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్) భారతదేశ పాఠ్యపుస్తకాల్లో అనేక కీలక మార్పులు చేసింది. ముఖ్యంగా సామాజిక శాస్త్రం(సోషల్ స్టడీస్ ), చరిత్ర (హిస్టరీ ) పుస్తకాలలో కొన్ని కీలక అధ్యాయాలను తొలగించడం, కొన్ని కొత్త విషయాలను చేర్చడం జరిగింది. ప్రధాన మార్పులలో ఢిల్లీ సుల్తానులు, మొఘల్ సామ్రాజ్యం వంటి అంశాలను కరికులం నుండి తొలగించారు. ఆ స్థానంలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, హిందూ పండుగలు, కుంభమేళా వంటి వాటికి సంబంధించి వివరాలు చేర్చడం జరిగింది. ఈ మార్పులు దేశవ్యాప్తంగా విద్యార్థులు, అధ్యాపకులు, రాజకీయ నాయకులు మరియు సామాన్య ప్రజల మధ్య పెద్ద చర్చకు దారి తీసాయి.

మొదటగా, పాఠ్యపుస్తకాల్లో ఢిల్లీ సుల్తానులు మరియు మొఘల్ చరిత్రలను తొలగించడం గమనించాల్సిన విషయం. గతం వరకు విద్యార్థులకు పఠన భాగంగా ఉండే మొఘల్ సామ్రాజ్యం గురించిన అధ్యా యాలు, అలాంటి చరిత్రను చదివించడంలో ఉన్న ప్రాధాన్యత గురించి చాలామంది చర్చించారు. మొఘల్ సామ్రాజ్య స్థాపన, పాలనా విధానాలు, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మార్పులు వంటి అంశాలు గత పాఠ్యాంశాల్లో ప్రాధాన్యత కలిగి ఉండేవి. ఇప్పుడు అవి తొలగించడంతో విద్యార్థుల చరిత్ర అవగాహనలో మార్పు రావచ్చు.

దీనికి భిన్నంగా, కొత్తగా చేర్చిన అంశాలు భారతదేశం యొక్క ఆదికాలపు పండుగలు, సంస్కృతులు, ధార్మిక ఉత్సవాలు వంటి వాటికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఉదాహరణకు, కుంభమేళా గురించి విస్తృతంగా వివరించడం జరిగింది. కుంభమేళా అనేది హిందూ సంప్రదాయాల్లో అత్యంత పవిత్రమైన పండుగలలో ఒకటి. ఇది ఒక ఉత్సవం మాత్రమే కాదు, భారతీయ జీవనశైలిలో ఉన్న ధార్మిక విశ్వాసాల ప్రతిరూపం. ఇదే కాకుండా భారతీయ తాత్విక ధోరణులు, సనాతన ధర్మ పరంపరలు, పురాతన విశ్వవిద్యాలయాలు వంటి అంశాలు కూడా కొత్తగా ప్రవేశపెట్టబడ్డాయి.ఈ మార్పులు భారతదేశ విద్యావ్యవస్థపై గొప్ప ప్రభావం చూపుతాయని భావించవచ్చు. ఒకవైపు, దీనివల్ల భారతదేశం యొక్క అసలు సంస్కృతి మరియు చరిత్రను పిల్లలకు పరిచయం చేసే అవకాశం పెరుగుతుంది. భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని గర్వంగా భావించే దిశగా విద్యార్థులను ప్రోత్సహించే అవకాశం ఉంది. భారతదేశం వేదకాలం నుండి ఆధునిక కాలం వరకు ఎన్నో విలువైన సంపదలు సృష్టించిందనే విషయ విజ్ఞానం విద్యార్థులకు పరిచయం అవుతుంది. దశాబ్దాలుగా మౌలిక భారత చరిత్రను తగ్గించిన భావన కొంతమంది మేధావులు వ్యక్తపరిచారు, ఆ లోటును భర్తీ చేసే ప్రయత్నంగా ఈ మార్పులను వారు ఆమోదించవచ్చు. అయితే మరోవైపు, చరిత్రను అనుకూల దృష్టికోణంతో మలచడం వల్ల విద్యార్థుల్లో సమగ్ర చరిత్ర అవగాహన తగ్గిపోయే ప్రమాదం కూడా ఉ ంది. చరిత్ర అనేది ఎప్పుడూ పరస్పర సంబంధాల చట్రంలోనే అర్థం కావాలి. భారతదేశ చరిత్రలో ఇస్లాం పాలకులు, మొఘల్ సామ్రాజ్యం, ఢిల్లీ సుల్తానుల పాలన కూడా కీలకమైన భాగాలే. వీటితో వచ్చిన మార్పు లు, కళలు, నిర్మాణాలు, పాలనా విధానాలు భారతీయ సంస్కృతిలో భాగం అయ్యాయి. ఈ విష యాలను పూర్తిగా విస్మరించడం వల్ల విద్యార్థులకు చరిత్ర యొక్క సమగ్ర త విషయంలో అవగాహనారాహిత్యం ఏర్పడే అవకాశం ఉంది.

చరిత్రలోని ప్రతి ఘట్టం కొన్ని విలువలు కలిగి ఉంటుంది. ఉదాహరణకు మొఘల్ కళలు, ముఖ్యంగా మినియేచర్ పెయింటింగ్స్, తాజ్ మహల్ వంటి అద్భుత నిర్మాణాలు భారతదేశానికి మాత్రమే కాదు, ప్రపంచానికి కూడా అమూల్యమైనవి. అంతేకాకుండా, పరస్పర మేళవింపుతో రూపొందిన భారతీయ సమాజాన్ని అర్థం చేసుకోవాలంటే, మొఘల్, సుల్తానుల పాలనా కాలాన్ని అధ్యయనం చేయడం తప్పనిసరి. వీటి ప్రాముఖ్యతను నిర్లక్ష్యం చేయడం ద్వారా విద్యార్థులు భారతీయ సమాజపు సమగ్ర చిత్రాన్ని అర్థం చేసుకోలేరు.కొంతమంది పరిశీలకులు ఈ మార్పులను ఒక సంస్కృతికి మాత్రమే పరిమితమయ్యే ప్రయత్నంగా చూడగా, మరికొందరు చరిత్రను ఒక నిర్దిష్ట దృక్కోణం నుండి మాత్రమే చూపించే ప్రమాదంగా చూస్తున్నారు. విద్యా రంగం లో ఒక కీలక సిద్ధాంతం ఉంది: విద్యార్థులకు విభిన్న దృష్టికోణాలు పరిచయం చేయడం ద్వారా వారికి స్వతంత్ర ఆలోచనా శక్తిని పెంపొందించాలి. ఒకవేళ మిగతా సామ్రాజ్యాల చరిత్రను పూర్తిగా తొలగించి, ఒకే ఒక ధర్మ సంస్కృతిక కోణాన్ని మాత్రమే చూపిస్తే, ఇది విద్యార్థుల విమర్శనాత్మక ఆలోచనలను పరిమితం చేయగలదు.

కానీ దీనికి మరో కోణం కూడా ఉంది. గతంలో భారతదేశ చరిత్రను బ్రిటీష్ ఆంగ్లేయులు కూడా స్వల్పంగా వక్రీకరించారు. మక్కేలా వంటి బ్రిటీష్ చరిత్రకారులు భారతదేశాన్ని వెనుకబడిన దేశంగా చిత్రీకరించారు. అలాంటి భావనను వ్యతిరేకించడానికి , భారతీయ చరిత్రలోని గొప్పతనాన్ని నొక్కి చెప్పడం అతి అవసరమైన పనిగా మారింది. దీన్ని కొంతమంది ఈ మార్పుల్లో చూస్తున్నారు. ఇది ఒక ఆత్మగౌరవ పునరుద్ధరణ చర్యగా భావిస్తున్నారు.

ఎన్ సి ఈ ఆర్ టి లో ఈ మార్పులు భారతదేశాన్ని దేశభక్తి కోణంలో చూపించే ప్రయత్నం చేస్తున్నాయి. స్థానికంగా అభివృద్ధి చెందిన చరిత్రను నేర్పే ప్రయత్నంగా భావిస్తున్నారు. ఇది విద్యార్థుల్లో దేశభక్తి, భారతీయత పట్ల మక్కువ పెంచే అవకాశం కల్పిస్తుంది. యువతలో దేశభక్తి పెంచడం, ప్రపంచం ముందు గర్వంగా నిలవడం వంటి లక్ష్యాలు నూతన చరిత్ర పాఠ్యాంశాల వెనుక ఉన్న కారణంగా కొందరు అభిప్రాయపడుతున్నారు.

ఈ మార్పులు భారతదేశ విద్యా రంగానికి, సమాజానికి ఎంతగానో ప్రాధాన్యం ఉన్నవిగా మారాయి. ఒక వైపు, చరిత్ర పాఠ్యాంశాల్లో భారతీయ సంస్కృతి గొప్పదనాన్ని ప్రాముఖ్యంగా చేర్చడం వల్ల విద్యార్థు లు తమ మూలాలను మరింత బలంగా గుర్తించగలుగుతారు. ఇది వారి దేశభక్తిని పెంపొందించడంలో సహాయపడే అవకాశం ఉంది. వారు తమ దేశపు శాస్త్రీయ పురోగతులు, సాంస్కృతిక వైభవం గురించి తెలుసుకోవడం వల్ల, దేశపు ప్రాచీన విజ్ఞానం పట్ల గౌరవాన్ని పెంచుకుంటారు. ఇది జాతీయ గర్వాన్ని పెంపొందించడంలో దోహదపడుతుంది. అయితే, చరిత్రను ఒకే కోణంలో మాత్రమే చూపించడం వల్ల వచ్చే ప్రమాదాలను కూడా విస్మరించరాదు. విద్యార్థులు ప్రపంచాన్ని విస్తృత దృష్టితో చూడాలంటే, చరిత్రలోని అన్ని కోణాలను పరిశీలించగలగాలి. దశాబ్దాలుగా అభివృద్ధి చెందుతున్న మత సామరస్యానికి ఇప్పుడు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. ప్రత్యేకించి భారతదేశం లాంటి బహుళ మత, బహుళ సంస్కృతులతో కూడిన దేశానికి, ప్రతి మతపు గౌరవాన్ని సమానంగా కాపాడాల్సిన అవసరం ఉంది. ఒక మతాన్ని మరిచి, మరో మతానికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల సమాజంలో చీలికలు ఏర్పడే అవకాశం ఉంది.

చరిత్ర అంటే కేవలం విజయాల గాథలు మాత్రమే కాదు. అది ఓటములను, లోపాలను కూడా గుర్తించి, భవిష్యత్తు మార్గదర్శనాన్ని ఇచ్చే సాధనం. ఒకే కోణం చరిత్రను బోధించడం వల్ల, విద్యార్థులు విమర్శనాత్మక ఆలోచనను అభివృద్ధి చేసుకోలేరు. విశ్లేషణ, పరిశీలన, వివేచన వంటి నైపుణ్యాలను పెంపొందించడమే నేటి విద్య లక్ష్యంగా ఉ ండాలి.

ఈ మార్పులు దేశవ్యాప్తంగా విద్యాసంస్థల విధానాలను ప్రభావితం చేస్తాయి. కొన్ని రాష్ట్రాలు కొత్త మార్పులను ఆమోదించకపోవచ్చు. కొన్ని రాష్ట్రాలు వాటిని స్వీకరించి, మరింత ప్రాచుర్యం ఇవ్వవచ్చు. ఇది పాఠ్యాంశ సమగ్రతను దేశవ్యాప్తంగా సమానంగా ఉంచడంలో సమస్యలను సృష్టించవచ్చు. విద్యా వ్యవస్థలో ప్రాంతీయ వ్యత్యాసాలు పెరిగే ప్రమాదం ఉంటుంది.మరొక ముఖ్యమైన అంశం ఏమంటే, విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం కావడంలో ఎదురయ్యే సవాళ్లు. పాత పాఠ్యాంశాలపై ఆధారపడిన పరీక్షలకూ, కొత్త పాఠ్యాంశాల కంటెంట్కూ మధ్య ఏర్పడే గ్యాప్ విద్యార్థులకు మానసిక ఒత్తిడిని పెంచే అవకాశం ఉంది. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు ఇది మరింత కష్టంగా మారుతుంది.

విద్య అనేది భవిష్యత్తు సమాజాన్ని తీర్చిదిద్దే సాధనం. విద్యార్థులు చిన్న వయస్సులోనే సమగ్ర, నిష్పక్షపాత అవగాహనను పెంచుకోవాలి. వారు వివిధ మతాల గొప్పదనాన్ని అర్థం చేసుకోవాలి. వారి దృష్టిని పరిమితం చేయకుండా, విస్తృత ప్రపంచ దృష్టిని అందించాలి. అది వారికి ప్రపంచ పౌరులుగా ఎదగడంలో సహాయపడుతుంది.

పాఠ్యాంశ మార్పులు చేసే సమయంలో, చరిత్రను సత్యానికి దగ్గరగా చూపించడమే లక్ష్యం కావాలి. మతపరమైన, రాజకీయ ప్రేరణలతో కాకుండా, విద్యా లక్ష్యాల దృష్టితో మార్పులు చేయాలి. విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడమే కాకుండా, మానవతా విలువలను కూడా బలపరచాల్సిన అవసరం ఉంది.

చివరగా, ఎన్ సి ఈ ఆర్ టి పాఠ్యాంశాల్లో తాజా మార్పులు భారతదేశ విద్యా రంగానికి ఒక కీలక మలుపు. విద్యార్థులు విమర్శనాత్మకంగా ఆలోచించే, సత్యం కోసం పరిశోధించే స్వభావాన్ని పెంపొందించుకోవాలంటే, చరిత్రను పాక్షికంగా కాకుండా, సమగ్రంగా బోధించాలి. విద్య అనేది భవిష్యత్తు ప్రజలను సృష్టించేందుకు ఉ పయోగపడాలి, వారిని పరిమిత దృష్టితో నడిపించేందుకు కాదు.

ఈ మార్పులు ఎంతవరకు విద్యార్థుల అభివృద్ధికి దోహదపడతాయో, ఎంతవరకు మేలు చేస్తాయో , కాలమే నిర్ణయించాలి. సమగ్ర, నిష్పక్షపాత, ప్రపంచ దృష్టి కలిగిన విద్య విధానమే భారతదేశ భవిష్యత్తును సజీవంగా ఉంచగలదు. అందుకే, పాఠ్యాంశ మార్పులను ప్రతిసారి సమగ్రతతో, జాగ్రత్తగా, అన్ని కోణాలను పరిగణలోకి తీసుకుని చేయాల్సిన అవసరం ఉంది.

# అప్పుల పై అన్ని అబద్దాలు ఎందుకో?

■ మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన ప్రకటనలు హాస్యాస్పదం ■ రిజర్వు బ్యాంకే భయపడే తీరుగా గత ప్రభుత్వ అప్పులు ■ అబద్ధాలను పదే,పదే వల్లెవేసి, అవే నిజాలుగా నమ్మించే యత్నం ■ అంతులేని అప్పుల పురాణంలో ఆర్థిక అరాచకత్వం ఐదేళ్లు ■ ఆర్థిక,ఆరోగ్య సూచీ పరంగా అట్టడుగు స్థాయికి చేర్చిందెవరు



ఎన్.కె. ప్రసాద్
9849625610

అప్పుల్లో ఆల్ టైమ్ రికార్డ్ సృష్టించి ఆర్థిక క్రమ శిక్షణ గాలికి వదిలేసి ... ధానం చెప్పలేక అవినీతిని కప్పి పుచ్చుకునేందుకు కూటమి ప్రభుత్వం

ఎత్తున గతంలో ఏ ప్రభుత్వం అప్పు చేయలేదని, కూటమి ప్రభుత్వం పై బుగ్గన విషం కక్కారు. గత ఐదేళ్ల జగన్చేసిన అప్పులు చూసి రిజర్వు బ్యాంకే భయపడింది .గత ప్రభుత్వం అప్పుల కోసం చేసిన వేటను చూసి యావద్దేశం ఆశ్చర్యపోయింది. ఆర్థిక క్రమశిక్షణలో ఒకప్పుడు దేశానికే ఆదర్శంగా నిలిచిన రాష్ట్రం గత ఐదేళ్లలో అప్పుల కుప్పగా మారటాన్ని చూసి దేశం విస్తుబోయింది. బిల్లులు చెల్లించకుండా పెండింగు పెట్టి రాష్ట్రంపై మోయలేని భారం వేశారు.ఎక్కడ దొరికితే అక్కడ, ఏది కావాలంటే దాన్ని తాకట్టు పెట్టి రాష్ట్ర భవిష్యత్తును అప్పుల అగాధంలోకి నెట్టిన బుగ్గన రాజేంద్రరెడ్డి నేడు అప్పుల పై సుద్ద పూస మాటలు చెప్పడం చూసి ప్రజలు నవ్వుతున్నారు.తాము అప్పులు చెయ్యకుండా రాష్ట్రాన్ని ఉద్ధరించినట్లు తెగ బాధపడిపోతున్నారు.మీ అబద్దాలు వినడానికి ప్రజలు సిద్ధంగా లేరు.2019 లోను ఇంతే అబద్ధాలను పదే,పదే వల్లెవేసి, అవే నిజాలుగా జనాన్ని నమ్మించి జనం గొంతు కోశారు.అప్పులు చేసి రాష్ట్రాన్ని నిలువునా ముంచిన బుగ్గన రాజేంద్ర రెడ్డికి రాష్ట్రంపై ప్రేమ తన్నుకొచ్చేసి ఆస్కార్ లెవల్లో జీవించేస్తున్నారు. తమ పాపాలను చంద్రబాబు ప్రభుత్వానికి చుట్టాలని అబద్దాలకు తెగబడుతున్నారు. జగన్ ప్రభుత్వ అప్పుల పురాణం అంతులేదని,ఆర్థిక అరాచకత్వంతో నవ్యాంధ్రను నుగ్గు,నుగ్గు చేసారు, రాష్ట్ర ఖజానాకు రావాల్సిన ఆదాయాన్ని వైసీపీ నాయకులు తమ ఖజానాకు మళ్లించారని, అందుకే రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, అప్పులు పెరిగి ఆదాయం లేదనే వాస్తవాలను నీతి ఆయోగ్ సర్వే వెల్లడించింది. ఆర్థిక క్రమశిక్షణకు సమాధి కట్టి పాడియావు పొదుగు కోసి పారేసినట్లు పాలన సాగించారని,ప్రభుత్వం ప్రజాధనానికి ధర్మ కర్తగా వ్యవహరించాలన్న స్ఫూర్తి కొల్ల బోయిందని,ఏపీ ని వైసీపీ ప్రభుత్వం దివాలా అంచుకు ఈడ్చిందని, ప్రభుత్వ ఆర్థిక అరాచకం మూలంగా దేశంలోని 18 పెద్ద రాష్ట్రాల జాబితాలో ఏపీ ఆర్థిక,ఆరోగ్య సూచీ పరంగా అట్టడుగు నుంచి 2 వ స్థానంలో నిలిచిందని నీతి ఆయోగ్ నివేదిక వెల్లడించింది.జగన్ ఆర్థిక అరాచకానికి ఏపీ ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభ తీవ్రతను కళ్ళకు కట్టింది నీతి ఆయోగ్ . గత ప్రభుత్వం అడ్డగోలుగా తెచ్చిన రాష్ట్ర అప్పులు భరించలేని స్థాయికి పెరిగిపోయ్యాయని,రాష్ట్రం అప్పులు కుప్పగా మారిందని,వాటిని చెల్లించలేని స్థాయికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందని, నీతి ఆయోగ్ ఆర్థిక ఆరోగ్య సూచిక–2025 నివేదికను 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అర్వింద్ పనగారి యా విడుదల చేశారు. ప్రభుత్వ గ్యారంటీ ఉన్న రుణాలు కూడా వెల్లడించలేదని,పెండింగ్ బిల్లులు కూడా పరిగణంలో తీసుకొంటే రాష్ట్ర అప్పులు మరింత ఎక్కువగా వుంటాయని నీతి ఆయోగ్ నివేదిక వెల్లడించింది. అప్పులలో ఉన్న వృద్ధి రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో లేదు. అప్పుల వృద్ధి లో మాత్రం వైసీపీ ప్రభుత్వం హయాంలో 42 శాతానికిపెరిగింది. ఆ మేరకు రాష్ట్ర స్థూల ఆదాయం మాత్రం పెరగ లేదు.1956 నుంచి 2019 వరకు 60 ఏళ్లలో రాష్ట్రాన్ని ఏలిన ప్రభుత్వాలు చేసిన అప్పు 2.57 లక్షల కోట్లు కాగా ,గత వైసీపీ ప్రభుత్వం తన అయిదేళ్లలో రూ 10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసింది.

జగన్ రెడ్డి అబద్ధాలు, మోసాలు తెలుసుకున్న రాష్ట్ర ప్రజలు మొన్నటి ఎన్నికల్లో వైసిపిని పాతరేసినా జగన్ ముఠా తీరు మార్చుకోకుండా అవే అబద్దాలతో కూటమి ప్రభుత్వం పై విషం కక్కుతున్నారు మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన. అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్రాన్ని దోపిడీ చేసిన బాగోతాలు బయటపడటం,జగన్ ముఠా జైళ్లకు పోవడంతో సమా

యిలు ఎవరు తీర్చాలి? గతంలో ఏ ప్రభుత్వం పెట్టని విధంగా రూ. 1.70 లక్షల కోట్ల బకాయిలను జగన్ ప్రభుత్వం పెండింగ్లో పెట్టింది బుగ్గనకు తెలియదా? కేంద్ర ఆర్థిక సంఘం నిధుల్నీ కూడా ముందుగానే వాడేసింది మీ ప్రభుత్వం కాదా? మీ దోపిడీతో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ దివాళా తీసింది.మీ పాపం కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రజలకు శాపంగా మారింది నేడు. ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక 9 నెలలో రైతులకు ధాన్యం బకాయిలు 1674 కోట్లు, ఆరోగ్య శ్రీ కి 1800 కోట్లు, ఉద్యోగులకు జీపీఎఫ్ పెండింగ్ బిల్లులు రూ.519 కోట్లు, పోలీసులకు సరెండర్ లీవ్ బకాయిలు రూ.214 కోట్లు,సీపీఎస్కు సంబంధించిన బకాయిలు రూ.300 కోట్లు,టీడీఎస్ కింద పెండింగ్ బిల్లులు రూ.265 కోట్లు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.788 కోట్లు, ఇలా వివిధ రంగాలలో 25,000 కోట్ల గత ప్రభుత్వ బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించింది.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకే ఇప్పటివరకు దాదాపు రూ.30 వేల కోట్లు ఖర్చు చేసింది కూటమి ప్రభుత్వం. అదీ కాక జగన్ రెడ్డి చేసిన అప్పులకు, అసలు, వడ్డీ కలిపి ఏడాదికి రూ.71వేల కోట్ల చెల్లింపులు చేయాల్సిన భారం కూటమి ప్రభుత్వం పై పడింది. ఈ 10 నెలలకి జగన్ చేసిన అప్పుకి రూ. 50,000 కోట్లు రూపాయల భారం కూటమి ప్రభుత్వంపై పడింది. జగన్ ప్రభుత్వం మొదటి 7 నెలల్లో పింఛన్లు రూ.250 పెంచడం తప్ప మరే ఇతర ఎటువంటి హామీలను అమలు చేయలేదు.చంద్రబాబు ప్రభుత్వం పింఛను ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు 1వ తేదినే ఇస్తున్నది.ఇందుకు ఏడాదికి రూ.34 వేల కోట్లు, ఐదేళ్లలో రూ.1.70 వేల కోట్లు పింఛన్లకు ఖర్చు చేయడం ఇది దేశంలోనే రికార్డ్. 204 అన్న క్యాంటిన్లను ప్రారంభించి పేదల ఆకలి తీర్చుతోంది. దీపం–2 కింద 90 లక్షలకు పైగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల సరఫరా చేస్తుంది. పౌర సరఫరాల శాఖ,మార్క్ ఫెడ్ నుంచి రూ.8 వేల కోట్ల రుణం అని చెప్తున్నారు . ఇందులో జగన్ పెట్టి వెళ్ళిన ధాన్యం బకాయిలు రూ.1674 కోట్లు కూటమి ప్రభుత్వం తీర్చింది. ఇక ఈ సీజన్లో రాష్ట్రంలో 5,08, 261 మంది రైతుల నుంచి 31,93,769 మెట్రిక్ టన్నుల ధాన్యాన్నికొనుగోలు చేసి రూ.7,354.37 కోట్లు రైతుల ఖాతాల్లో 24 గంటల్లోనే కూటమి ప్రభుత్వం జమ చేసింది. జగన్ రెడ్డి హయాంలో మార్క్ ఫెడ్ రుణాలను దారి మళ్లించింది. అమరావతి పేరుతో 52 వేల కోట్ల అప్పు చేస్తున్నారని అబద్దాలు చెబుతున్నారు.ప్రపంచ బ్యాంక్ ఇస్తున్న అప్పు రూ.15 వేల కోట్లతో రాష్ట్రానికి సంబంధం లేదు, ఈ అప్పు రాష్ట్ర ప్రభుత్వ అప్పుగా చెప్పడం జగన్ ముఠా అబద్దాలకు నిదర్శనం. అమరావతికి హడ్కో ఇచ్చే రుణం రూ.11 వేల కోట్లు కూడా పూర్తిగా సీఆర్డీఏ లావాదేవీలు, అమరావతి భూములు మీద వచ్చే 2 లక్షల కోట్ల ఆదాయంతో సీఆర్డీఏ తీరుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం సంబంధం లేదు. జగన్ రెడ్డి వలే చంద్రబాబు అప్పులు చేసి రూ 500 వందల కోట్లతో రుషికొండ పై ప్యాలెస్ లు కట్టుకోలేదు, ఇంటి చుట్టూ కోట్లు పెట్టి ఇనుప కంచెలు పెట్టుకోలేదు.

జూన్ 2024 నాటికి రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అప్పులే 6,46,531 కోట్లు కాగా 2 లక్షల కోట్లకు పైనే బడ్జెటేతర అప్పులున్నాయి. ఇవి కాక పెండింగ్ బిల్లులు మరో 1.70 లక్షల కోట్లు. జగన్ ఆర్థిక అరాచకత్వం తో మొత్తం 12 లక్షల కోట్లకు చేరాయి అప్పులు, ఏడాదికి చెల్లించాల్సిన అసలు, వడ్డీ కలిపి 71,881 కోట్లు..2024 జూన్ నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అప్పులు, బకాయిలు కోట్లలో ప్రభుత్వ అప్పు 4,38,278 కోట్లు–పబ్లిక్ డెబిట్ రూ 80,914 కోట్లు–కార్పొరేషన్ల అప్పు రూ 2,48,677కోట్లు –పౌర సరఫరాలకు బకాయిలు రూ 36,000 కోట్లు–విద్యుత్ శాఖకు బకాయిలు రూ 34,267కోట్లు–సరఫరాదారులకు బకాయిలు రూ 1,13,244కోట్లు–ఉద్యోగులకు బకాయిలు రూ 21,980 కోట్లు–సింకింగ్ ఫండ్ లోటు రూ 1,196 కోట్లు–మొత్తం రూ 9,74,556 కోట్లు ఒక్క విద్యుత్ రంగం లోనే అప్పులు 1.35 లక్షల కోట్లకు చేరాయి. రూ. 40,000 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి ఆ సొమ్మును సైతం దోచేసిన చరిత్ర జగన్ ప్రభుత్వానిది. ఐదేళ్లలో విపత్తు నిధులు, పోలవరం, గ్రామపంచాయతీలు సహా కేంద్రం ఇచ్చిన నిధులన్నీ దారి మళ్లించారు. 3142 కోట్ల స్థానిక సంస్థల నిధులు దారి మళ్లించారు. ఉద్యోగుల పొదుపు నిధులు 5,243 కోట్లు, జెన్కో ట్రాన్స్కో, డిస్కమ్లకు చెందిన పెన్షన్, పీఎఫ్ నిధులు 3,143 కోట్లను రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ బాండ్లలో పెట్టి ఇతర అవసరాలకు మళ్లించారు. డ్వాక్రా మహిళలు అభయ హస్తం కింద రోజుకు రూపాయి పొదుపు చేసే నిధులను 2,100 కోట్ల సొమ్మును సైతం కాజేశారు. రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా కేవలం రుణాలు సమీకరించి వాటిని దారి మళ్లించేందుకు ఏ.పి.ఎస్.డి.సి ని ఏర్పాటు చేశారు. దీని ద్వారా తీసుకున్న అప్పుల గురించి బడ్జెట్ పుస్తకాల్లో చూపకుండా బ్యాంకుల నుండి రూ.25 వేల కోట్ల రుణాల సమీకరణకు ఒప్పందాలు చేసుకున్నారు. మద్యం ద్వారా వచ్చే అధనపు సుంకాన్ని ఎస్క్రూ చేస్తూ మద్యం డిపోల నుండి వచ్చే ఆదాయాలను ఏ.పి.ఎస్.డి.సి ఖాతాలకు మళ్లించి వాటిని బ్యాంకు రుణాల చెల్లింపులకు వర్తించే విధంగా ఒప్పందాలు చేసుకున్నారు. రాబోయే 15 సంవత్సరాల పాటు మద్యం ఆదాయాన్ని సైతం జగన్ ప్రభుత్వం తాకట్టు పెట్టడం చూసి దేశం మె–ంత్తం నివ్వెరబోయింది. జగన్మోహన్ రెడ్డి ముఠా చేసిన లూటీ, దుబారా కారణంగానే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తమైంది. గతంలో ఆర్థిక సూచీలో 3,4 వ స్థానంలో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ ని జగన్ రెడ్డి 17 వ స్థానానికి దిగజార్చారని నీతి ఆయోగ్ వాతలు పెట్టింది. జగన్ రెడ్డి చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల అన్ని రంగాలు నేలమట్టం అయ్యాయి. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా రాష్ట్రాన్ని నిలబెట్టేలా, సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న చంద్రబాబు ప్రభుత్వాన్ని చూసి ఓర్చుకోలేక అబద్దాలు, కట్టు కథలతో కూటమి ప్రభుత్వంపై బుగ్గన విషం కక్కుతున్నారు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# 'ఎస్‌కె మినరల్స్ & అడిటివ్స్ లిమిటెడ్' ఐపిఓ




లూధియానా: ఎస్‌కె మినరల్ &అడిటివ్స్ లిమిటెడ్, లూధియానా-ప్రధాన కార్యాలయ తయారీదారు, వ్యాపారి మరియు స్పెషాలిటీ రసాయనాల సరఫరాదారు,2027-28 నాటికి 500 కోట్ల ఆదాయాన్ని సాధించాలనే ప్రతిష్టాత్మక ప్రణాళికలను ప్రకటించింది. తన వ్యూహాత్మక వృద్ధి కార్యక్రమాలకు నిధులు సమకూర్చేందుకు, కంపెనీ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా మూలధనాన్ని సేకరించేందుకు సిద్ధమవుతోంది మరియు ప్రతిపాదిత ఇష్యూ కోసం ఖంబట్టా సెక్యూరిటీస్ లిమిటెడ్ని బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్గా నియమించింది. బలమైన మరియు స్థిరమైన వృద్ధిని ప్రదర్శిస్తూ, SKMAL తన టర్నోవర్ ను 2023-24లో 108.95 కోట్ల నుండి 2024-25, 2024-25లో 211.67 కోట్లకు గణనీయంగా పెంచుకుంది, కేవలం ఒక సంవత్సరంలోనే దాని ఆదాయాన్ని దాదాపు రెట్టింపుచేసింది-ఇది కంపెనీడైనమిక్ విస్తరణ,ఉత్పత్తిఆవిష్కరణ మరియు పెరుగుతున్న మార్కెట్ ఆమోదానికి నిదర్శనం. కంపెనీ ప్రస్తుతం పంజాబ్ లోని ఖన్నాలో తయారీ కేంద్రాన్ని మరియు అమర్చిన అంతర్గత విభాగాన్ని నిర్వహిస్తోంది. హాలోజెన్-ఫ్రీ ఫ్లేమ్ రిటార్డెంట్లు, విటమిన్ డి2 మరియు ఒమేగా 3 ఉత్పత్తులతో సహా అనేక అధిక-ప్రభావ సూత్రీకరణలు క్రియాశీలంగా అభివృద్ధి చెందాయి, ఇవి త్వరలో వాణిజ్యీకరించబడతాయని భావిస్తున్నారు.

## ఒప్పో నుంచి సరికొత్త ఎఫ్29 సిరీస్ విడుదల




ప్రజాదరణ పొందిన తన ప్రసిద్ధ ఎఫ్ సిరీస్ పరిణామ క్రమంతో అధిక-నాణ్యత, దీర్ఘకాలిక మన్నికను అందించే స్మార్ట్‌ఫోన్‌లను అందించడంలో ఒప్పో ఇండియా తన నిబద్ధతను బలోపేతం చేసుకుంటూనే ఉంది. దాని మన్నిక, ఫీచర్-రిచ్ పనితీరుకు గుర్తింపు దక్కించుకున్న ఎఫ్ సిరీస్ భారతదేశంలో గణనీయంగా అభివృద్ధి చెందడంతో పాటు దేశవ్యాప్తంగా వినియోగదారుల నుంచి దృఢమైన దరణను సంపాదించుకుంది.
ఇప్పో ఇండియా ప్రొడక్ట్ కమ్యూనికేషన్స్ హెడ్ సావియో డిసౌజా మాట్లాడుతూ "కొనసాగుతున్న ఆవిష్కరణలలో భాగంగా ఒప్పో మన్నికతో F సిరీస్ డిజైన్ ఫిలాసఫీకి ఒక మూలస్తంభంగా మారింది. బ్రాండ్ నిరంతరం రోజువారీ జీవితంలోని కఠినతలను తట్టుకునే స్మార్ట్‌ఫోన్‌లను తయారు చేయడంపై దృష్టి సారించింది- నిర్మాణ సమగ్రతను మెరుగుపరచేందుకు ప్రీమియం పదార్థాలను ఉపయోగించడం, దుమ్ము మరియు నీటి నిరోధకత కోసం అత్యధిక IP రేటింగ్లను చేర్చడం ఇందులో ఉన్నాయి. ప్రమాదవశాత్తు పడిపోవడం, కఠినమైన వాతావరణం నుంచి రోజువారీ ప్రమాదవశాత్తు జరిగే ఘటనల వరకు, Fసిరీస్ నమ్మకమైన సహచరుడిగా ఉండేలా రూపొందించారు. దీనిని ప్రతిబింబిస్తూ, ఒప్పో ఎఫ్ 27 ప్రో ం విడుదలైన మొదటి ఆరు నెలల్లో ఒప్పో ఎఫ్ 25 ప్రో ప్లస్ కన్నా 30% ఎక్కువ విక్రయాలతో తన ముందు తరం ఉత్పత్తుల కన్నా మెరుగైన పనితీరును కనబరిచింది. ఆంధ్రప్రదేశ్లో మాత్రమే, ఒప్పో ఎఫ్ 27 ప్రో అదే కాలంలోఒప్పో ఎఫ్ 25 ప్రో కన్నా 25% వృద్ధిని నమోదు చేసింది" అన్నారు.

# వెయ్యి పాయింట్లు పెరిగిన సెన్సెక్స్

### సెన్సెక్స్ 1006 పాయింట్లు, నిఫ్టీ 289 పాయింట్లు చొప్పున లాభం




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. ఓ వైపు భారత్- పాక్ మధ్య ద్వైపాక్షిక ఉద్రిక్తతలు కొనసాగుతున్నా.. విదేశీ మదుపర్ల పెట్టుబడులు కొనసాగుతుండడం, మెరుగైన త్రైమాసిక ఫలితాల కారణంగా మన సూచీలు రాణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. దీంతో బీఎస్ఈ సెన్సెక్స్ వెయ్యికి పైగా పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ 24,300 ఎగువన ముగిసింది. అయితే, భౌగోళిక ఉద్రిక్తతలను మదుపర్లు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని విశ్లేషకులు సూచిస్తున్నారు.
సెన్సెక్స్ ఉదయం 79,343.63 (క్రితం ముగింపు 79,212.53) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 80,321.88 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1005.84 పాయింట్ల లాభంతో 80,218.37 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 289.15 పాయింట్ల లాభంతో 24,328.50వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 37 పైసలు బలపడి 85.04గా ఉంది.
సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్, సన్‌ఫార్మా, టాటా స్టీల్, ఎస్‌బీఐ, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. హెచ్ సీఎల్ టెక్నాలజీస్, అల్ట్రాటెక్ సిమెంట్, నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, ఎటర్నల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,288 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**కారణాలు ఇవీ..**

క్యూ4 ఫలితాల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ అంచనాలను మించి రాణించింది. దీంతో నేడు కంపెనీ షేరు దాదాపు 5 శాతం మేర పెరిగి రూ.1366కు చేరింది. దీనికితోడు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి బ్యాంకింగ్ రంగ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి.
గత కొన్ని రోజులుగా విదేశీ సంస్థాగత మదుపర్లు భారత ఈక్విటీల్లో కొనుగోళ్లు చేపడుతున్నారు. ఇది మార్కెట్ సెంటిమెంట్ను బలోపేతం చేసింది. గత 8 ట్రేడింగ్ సెషన్లలో దాదాపు రూ.32 వేల కోట్ల విలువైన ఈక్విటీలను ఎఫ్ఐఐలు కొనుగోలు చేశారు. టారిఫ్‌ల విషయంలో అమెరికా-చైనాల మధ్య త్వరలోనే వాణిజ్య ఒప్పందం కుదరొచ్చన్న సంకేతాలు కూడా అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ రాణించడానికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు. పహల్గాం ఉగ్రదాడి ఘటనతో భారత్- పాక్‌ల మధ్య ఉద్రిక్తతల భయాలు ఓవైపు కొనసాగు తున్నా.. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి పాజిటివ్ సంకేతాలు, డాలర్ బలహీన పడడం, క్రూడాయిల్ ధరలు 66-67 డాలర్ల మధ్య ట్రేడవుతుండడం వంటివి మన మార్కెట్లకు సానుకూలంగా మారాయి.

## వోక్సెన్ వర్సిటీ డిజైన్ వాన్ గార్డ్ 2025



హైదరాబాద్ : వోక్సెన్ విశ్వవిద్యాలయంలో ఔత్సాహిక డిజైనర్ల సృజనాత్మక ప్రతిభను వేడుక జరుపుకోవడానికి విద్యార్థులు, పరిశ్రమ నాయకులు మరియు డిజైన్ ఔత్సాహికులను ఒకచోట చేర్చి డిజైన్ వాన్ గార్డ్ 2025 నిర్వహించింది. మాదాపూర్‌లోని టీ- వర్క్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో "టుమారో బై డిజైన్: నర్చరింగ్ ఫ్యూచర్ క్రియేటర్స్" అనే నేపథ్యంపై దృష్టి సారించి, ఇది ఆవిష్కరణ, పర్యావరణ పరిరక్షణ, అంతర్-విభాగ రూపకల్పన ఆలోచనలను వెల్లడించేలా చేసింది. ఈ కార్యక్రమంలో ధరించగలిగేటటు వంటి ఆవిష్కరణ, లీనమయ్యే వాస్తవికతలు, పర్యావరణ అనుకూల వాతావరణాలు, భవిష్యత్ చలనశీలత మరియు గేమిఫైడ్ లెర్నింగ్ తో సహా వివిధ డిజైన్ విభాగాల నుండి విస్తృత శ్రేణి విద్యార్థి ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు ఐదు క్యూరేటెడ్ థీమ్‌లలో ప్రదర్శించబడ్డాయి. ఈ ప్రదర్శన హాజరైన వారికి డిజైన్ యొక్క భవిష్యత్తును రూపొందించే కొత్త ఆలోచనలను ప్రత్యక్షంగా చూపించింది. ఈ కార్యక్రమంలో మింత్రా డిజైన్ హెడ్ షయక్ సేన్ బీ హైదరాబాద్‌లోని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) హెడ్ పి. వెంకట్ శ్రీకాంత్‌బీ మరియు భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖలోని అడ్వాన్స్ ల్యాబ్ - డిఆర్‌డిఓ డైరెక్టర్ డాక్టర్ కె. వీర బ్రహ్మం సహా విశిష్ట అతిథులు హాజరయ్యారు. వోక్సెన్ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ & డిజైన్ డీన్ డాక్టర్ అదితి సక్సేనా మాట్లాడుతూ "డిజైన్ వాన్గార్డ్ 2025 మా 'టుమారో బై డిజైన్' అనే నేపథ్యంను కలిగి ఉంది. ఈ వేదిక మా విద్యార్థుల అసాధారణ ప్రతిభను వెల్లడించాడమే కాకుండా, ఇంటర్ డిసిప్లినరీ డిజైన్ ఆలోచన ద్వారా మెరుగైన, మరింత స్థిరమైన భవిష్యత్తును రూపొందించడానికి వారికి శక్తినిస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాషన్ డిజైన్, ఉత్పత్తి డిజైన్, కమ్యూనికేషన్ డిజైన్ మరియు ఇంటీరియర్ డిజైన్‌తో సహా పలు విభాగాలలోని విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు.

### గోల్డ్ మెడల్ యొక్క

## విస్టా 3600 పెడెస్టల్ ఫ్యాన్ బీట్ ది హీట్



ముంబై : ప్రముఖ ఫాస్ట్ మూవింగ్ ఎలక్ట్రికల్ గూడ్స్ కంపెనీలలో ఒకటైన గోల్డ్ మెడల్ ఎలక్ట్రికల్స్, విస్టా 3600 పీడెస్టల్ ఫ్యాన్‌ను పరిచయం చేసింది - ఇది స్టైల్ మరియు ఫంక్షనాలిటీ యొక్క సంపూర్ణ కలయిక. శీతలీకరణ అనుభవాన్ని మార్చడానికి రూపొందించబడింది, ఈ కాంపాక్ట్ ఇంకా శక్తివంతమైన ఫ్యాన్ అతుకులు లేని 360ళీ కదలికలో 400 మిమీ రిఫ్రెష్ బ్రీజ్ ను అందిస్తుంది. విస్టా 3600 హై-గ్రేడ్ ప్లాస్టిక్‌ని ఉపయోగించి రూపొందించబడింది. ఇది ప్రత్యేకమైన 3600 డోలనాన్ని అందిస్తుంది, ఇది మీ స్థలంలోని ప్రతి మూలకు కూడా గాలి పంపిణీని నిర్ధారిస్తుంది. ఆటోమేటిక్ మరియు మాన్యువల్ క్షితిజ సమాంతర డోలనం, అలాగే మాన్యువల్ నిలువు కదలిక రెండింటినీ కలిగి ఉంటుంది, ఇది వాయు ప్రవాహ దిశపై పూర్తి నియంత్రణను ఇస్తుంది. మూడు స్పీడ్ సెట్టింగ్లతో పాటు, ఫ్యాన్ సాధారణ, బ్రీజ్ మరియు నైట్‌తో సహా బహుళ ఆపరేటింగ్ మోడ్ లను కూడా అందిస్తుంది. విస్టా 3600 గురించి గోల్డ్ మెడల్ ఎలక్ట్రికల్స్ డైరెక్టర్ బిషన్ జైన్ మాట్లాడుతూ "గోల్డ్ మెడల్ అభిమానులు కేవలం అత్యుత్తమ పనితీరును అందించేలా రూపొందించబడ్డారు-వారు రోజువారీ సౌకర్యాన్ని పునర్నిర్వచిస్తారు. విస్టా 3600 కేవలం ఫ్యాన్ కాదుబీ ఇది ఒక స్మార్ట్, స్టైలిష్ మరియు విష్పర్-నిశ్శబ్ద సహచరుడు." ఈ విస్టా 3600 పెడెస్టల్ ఫ్యాన్ అమెజాన్‌లో రూ. 11,427/- మరియు 2 సంవత్సరాల వారంటీతో వస్తుందని వివరించారు.

## 5 ఏళ్ల మైలురాయిని చేరిన యస్ బ్యాంక్




భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ రుణదాత యస్ బ్యాంక్, వరుసగా మూడు త్రైమాసికాల పాటు ప్రదర్శించిన బలమైన ఆర్థిక ఊపును కొనసాగిస్తూ, 2025 చివరి త్రైమాసికంలో స్థిరమైన వృద్ధిని నమోదుచేసింది. ఈ త్రైమాసికంలో బ్యాంక్ రూ. 738 కోట్ల నికర లాభాన్ని ప్రకటించగా, మొత్తం ఆర్థిక సంవత్సరానికి నికర లాభం రూ. 2,406 కోట్లు వరకు చేరుకుంది - ఇది గత ఏడాదితో పోలిస్తే 92.3% Y-o-Y వృద్ధిని సూచిస్తుంది. పునర్నిర్మాణానంతరం అత్యధిక త్రైమాసిక మరియు వార్షిక నికర లాభాలను నమోదు చేసిన YES బ్యాంక్, వాటాదారులకు ఉత్సాహాన్నిచ్చే అనేక ఇతర అంశాలను కూడా కల్పించింది.
యస్ బ్యాంక్ ఇప్పటికే డిపాజిట్ల వృద్ధిలో పరిశ్రమ సగటును మించిపోయి ముందంజలో ఉన్నది, మరియు ఈ ధోరణి 2025 త్రైమాసికం లోనూ కొనసాగింది. 2024 త్రైమాసికంలో 30.9%గా ఉన్న కాసా నిష్పత్తి చివరి త్రైమాసికం నాటికి 34.3%కి పెరిగింది. ఈ త్రైమాసికంలో 2,58,000 కాసా ఖాతాలు ప్రారంభించబడ్డాయి, కాగా మొత్తం ఆర్థిక సంవత్సరానికి ఈ సంఖ్య 13,15,000కి చేరింది.
బ్యాంక్ యొక్క వ్యూహాత్మక దృష్టికి తోడ్పడుతున్న సమర్థవంతమైన నాయకత్వం, చురుకైన మరియు కస్టమర్-సెంట్రిక్ సంస్థను నిర్మించడంపై ప్రత్యేక దృష్టి, గణనీయంగా మెరుగైన ఆస్తి నాణ్యత కొలమానాలు, అలాగే త్రైమాసికంలో చూపిన వేగవంతమైన వృద్ధి సూచికలుఈ అన్ని అంశాలు కలిసి మార్చి 2020లో ప్రారంభమైన పునర్నిర్మాణం తరువాత YES బ్యాంక్ తన ఇమేజ్‌ను మరియు కార్యకలాపాలను సమర్థవంతంగా మార్చుకునే దిశగా దోహదం చేశాయి.

### ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు క్రిస్ గోపాలకృష్ణన్‌పై

## ఎఫ్ఐఆర్ కొట్టివేసిన కర్ణాటక హైకోర్టు



బెంగళూరు 8: షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నిరోధక) చట్టం, 1989 కింద ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు క్రిస్ గోపాలకృష్ణన్ మరియు ఇతరులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కర్ణాటక హైకోర్టు రద్దు చేసింది. ఫిర్యాదును న్యాయస్థానం "చట్టం ప్రక్రియను దుర్వినియోగం చేయడం" అని అభివర్ణించింది. ఏప్రిల్ 16న ఉత్తర్వులు జారీ చేసిన న్యాయమూర్తి జస్టిస్ హేమంత్ చందంగౌడ్ ఫిర్యాదు "పిటిషనర్లను వేధించే దుర్మార్గపు ప్రయత్నం" అని పేర్కొన్నారు.
లైంగిక వేధింపుల ఆరోపణలపై అంతర్గత విచారణ తర్వాత 2014లో తొలగించబడిన ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ మాజీ ఫ్యాకల్టీ సభ్యుడు డి. సన్న దుర్గప్ప దాఖలు చేసిన ప్రైవేట్ ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ ఐఆర్ రూపొందించగా దానిని 2015లో హైకోర్టులో సవాలు చేసిన తర్వాత, రద్దును రాజీనామాగా మార్చారని కోర్టు పేర్కొంది. అప్పుడు పరిష్కారంలో భాగంగా, సంస్థ మరియు దాని ప్రతినిధులపై అన్ని ఫిర్యాదులు మరియు చట్టపరమైన చర్యలను ఉపసంహరించుకోవడానికి దుర్గప్ప అంగీకరించారు. అయినప్పటికీ, అతను మరో రెండు ఎఫ్ఐఆర్‌లను దాఖలు చేయడానికి ముందుకు వచ్చాడు, ఈ రెండూ 2022 మరియు 2023లో రద్దు చేయబడ్డా యి. ప్రస్తుత ఎఫ్ఐఆర్, ఇలాంటి ఆరోపణలను కలిగి ఉందని మరియు న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడం అని కోర్టు గమనించింది. ఈ తీర్పుపై క్రిస్ గోపాలకృష్ణన్ స్పందిస్తూ, "మా కోర్టులు మరియు న్యాయ వ్యవస్థపై నాకు పూర్తి విశ్వాసం ఉంది. న్యాయమైన మరియు న్యాయమైన వ్యవస్థలో చట్టపరమైన నిబంధనల దుర్వినియోగానికి చోటు లేదని ఈ తీర్పు పునరుద్ఘాటిస్తుంది. గౌరవనీయమైన హైకోర్టు అసత్యాలను పరిశీలించి, సత్యాన్ని సమర్థించినందుకు నేను కృతజ్ఞుడను."అని అన్నారు.

## అప్నా ఇండియా ఎట్ వర్క్ తొలి త్రైమాసిక నివేదిక




బెంగుళూరు/హైదరాబాద్ : తాజా "ఇండియా ఎట్ వర్క్ అప్నా - క్యూ1 2025" నివేదిక ద్వారా వెల్లడైనట్లుగా, 2025లో భారతదేశ జాబ్ మార్కెట్ పునరుద్ధరణ ఊపందుకుంది. ఈ ప్లాట్‌ఫారమ్ రికార్డు స్థాయిలో 1.81 కోట్ల ఉద్యోగ దరఖాస్తులను చూసింది, గత సంవత్సరంతో పోలిస్తే ఇది 30% పెరిగింది, ఇది భారతదేశం యొక్క పెరుగుతున్న ఆర్థిక ఆశావాదం మరియు రంగాలలో డిజిటల్ నియామకాల విజృంభణను ప్రతిబింబిస్తుంది.
వర్క్‌ఫోర్స్‌లో మహిళల భాగస్వామ్యం పెరిగింది, 62 లక్షల దరఖాస్తులతో-సంవత్సరానికి 23% పెరిగింది. ముఖ్యంగా, ఎంటర్ ప్రైజ్ పాత్రల కోసం మహిళల నుండి దరఖాస్తులు రెట్టింపు అయ్యాయి, ఇది 92%పెరుగుదలను సూచిస్తుంది. చండీగఢ్, ఇండోర్ మరియు జంషెడ్పూర్ వంటి టైర్ 2 మరియు 3 నగరాల్లో ఈ వృద్ధి చాలా స్పష్టంగా కనిపించింది, ఫ్లెక్సిబుల్ వర్క్ ఆప్షన్లు, జెండర్-ఇన్క్లూసివ్ హైరింగ్ మరియు BPO, ఫైనాన్స్ మరియు హెచ్ఆర్ వంటి రంగాలలో విస్తరించిన అవకాశాలు.
ఫ్రెషర్లు భారతదేశ ఉపాధి ఇంజిన్‌ను కూడా శక్తివంతం చేశారు, 66 లక్షలకు పైగా దరఖాస్తులను అందించారు-ఇది 46% YYY పెరుగుదల. మెట్రో నగరాలకు వెలుపల నుండి కంపెనీలు ఎక్కువగా రిక్రూట్ అవుతున్నందున, రాజ్‌కోట్, వరంగల్ మరియు మీరట్ వంటి అభివృద్ధి చెందుతున్న టాలెంట్ హబ్‌లు ఇప్పుడు ప్రధాన స్రవంతి నియామక కథనంలో భాగంగా ఉన్నాయి.
భారతదేశ అభివృద్ధి చెందుతున్న శ్రామికశక్తిని ప్రతిబింబిస్తూ, అప్నా వ్యవస్థాపకుడు & ఇఈఓ నిర్మిత్ పారిఖ్ ఇలా పంచుకున్నారు: "మేము అప్నాను ప్రారంభించినప్పుడు, మేము ఉద్యోగాల ప్లాట్‌ఫారమ్‌ను మాత్రమే నిర్మించలేదు - మేము ప్రతి భారతీయునికి వారి పిన్‌కోడ్ లేదా గత అనుభవంతో సంబంధం లేకుండా యాక్సెస్ని అన్‌లాక్ చేయడానికి ఒక ఉద్యమాన్ని నిర్మిస్తున్నాము.
Q1 2025లో కూడా మేము ఢిల్లీ నుండి సురక్షిత దిశలో సాక్షాత్కరిస్తున్నాము.
సమస్తిపూర్‌లో, కేవలం మెట్రోయేతర ప్రాంతాలలో ఉద్యోగాల నియామకం పెరగడం లేదు - ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేయడంలో చాలా మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి, కానీ ఉద్యోగాలను వెతకడానికి మరింత వేగంగా సిద్ధమవుతున్నాయి.
మును పెన్నడూ లేనంత వేగంగా, అప్నాలో 1.81 కోట్ల ఉద్యోగాల దరఖాస్తులు సమర్పించబడ్డాయి - ఇది టైర్ 1 మెట్రో నుండి అత్యంత రిమోట్ టైర్ 3 పట్టణాల వరకు 1.81 కోట్ల కథనాలు. మరియు ఆ విప్లవాన్ని ప్రారంభించినందుకు అప్నా గర్విస్తోంది. అన్నారు.

## అక్షయ తృతీయకు వెండింగ్ మెషీన్‌లు



ముంబై: ఆస్పెక్ట్ గ్లోబల్ వెంచర్స్ విభాగమైన ఆస్పెక్ట్ బులియన్ అండ్ రిఫైనరీ, రాబోయే 12-18 నెలల్లో 50 బంగారు మరియు వెండి వెండింగ్ మెషీన్లను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ అత్యాధునిక బులియన్ వెండింగ్ మెషీన్లను యాస్పెక్ట్ బులియన్ స్వదేశీంగా అభివృద్ధి చేసింది, ప్లానోగ్రామ్, సాఫ్ట్‌వేర్ బ్యాకెండ్ మరియు కస్టమర్ ఇంటర్ ఫేస్‌పై పూర్తి నియంత్రణను అందిస్తుంది, ఆవిష్కరణ, పారదర్శకత మరియు వినియోగదారుల విశ్వాసానికి ఆస్పెక్ట్ బులియన్ యొక్క నిబద్ధతను బలోపేతం చేస్తుంది. ప్రధాన మాల్స్, ఎయిర్ పోర్ట్‌లు, దేవాలయాలు, విమానాశ్రయాలు మరియు మరిన్ని వంటి ఎత్తైన ప్రదేశాలలో ఉంచడానికి వ్యూహాత్మకంగా నియమించబడిన వెండింగ్ మెషీన్ లు విలువైన లోహాలను కొనుగోలు చేయడం మునుపెన్నడూ లేనంత వేగంగా, సురక్షితంగా మరియు మరింత అందుబాటులో ఉండేలా రూపొందించబడ్డాయి. అతి త్వరలో, బ్రాండ్ ముంబైలో మరో స్టోర్ ని ప్రారంభించి, భారతదేశం అంతటా ఫ్రాంచైజీ అవకాశాలను అన్వేషించడం ప్రారంభిస్తుంది. ఈ చొరవపై ఇండియా బులియన్ & జ్యువెలర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మరియు ఆస్పెక్ట్ గ్లోబల్ వెంచర్స్ ఎగ్జిక్యూటివ్ చైర్ పర్సన్ అక్ష కాంబోజ్ మాట్లాడుతూ, "బంగారం మరియు వెండి భారతదేశ సంస్కృతి మరియు సంప్రదాయాలలో ఎల్లప్పుడూ ముఖ్యమైన భాగం. మా వెండింగ్ మెషీన్‌తో, మేము సాంకేతికతతో సంప్రదాయాన్ని మిళితం చేస్తున్నాము. మరియు బంగారం మరియు వెండిలో పెట్టుబడి పెట్టడానికి విశ్వసనీయమైన మార్గం భారతదేశపు మొట్టమొదటి బులియన్ వెండింగ్ మెషీన్ ను ప్రారంభించడం మాకు గర్వకారణం, మరియు ముఖ్యంగా అక్షయ తృతీయ వంటి ముఖ్యమైన సందర్భాలలో వినియోగదారులు విలువైన లోహాలను కొనుగోలు చేసే విధానాన్ని ఇది మారుస్తుందని మేము నమ్ముతున్నామన్నారు.

# ఇన్ఫ్లుయెన్సర్ మార్గదర్శకాలను సవరించిన ఏఎస్‌సీఐ

ముంబై : అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఏఎస్‌సీఐ) ఆరోగ్యం మరియు ఆర్థిక ప్రభావశీలుల కోసం అనుబంధం 2 కు సంబంధించి ప్రత్యేకంగా తన ఇన్ఫ్లుయెన్సర్ అడ్వర్టైజింగ్ మార్గదర్శకాలకు ఒక అప్ డేట్ను విడుదల చేసింది.
గతంలో, బీఎఫ్ఎస్ఐ, ఆరోగ్యం & పోషకాహార రంగాలలో వాణిజ్య వస్తువులు, సేవలకు సంబంధించిన అంశాలపై సలహాలు అందించే మరియు/లేదా ప్రచారం చేసే మరియు/లేదా వ్యాఖ్యానించే అందరు ఇన్ఫ్లుయెన్సర్లు వినియోగదారులకు అటువంటి సమాచారం, సలహాలను అందించడానికి అవసరమైన అర్హతలు, ధృవ పత్రాలను కలిగి ఉండాలి.
నవీకరించిన మార్గదర్శకాలు ఉత్పత్తి, సేవ సాంకేతిక అంశాల ప్రచారం, సాధారణ ప్రమోషన్ల మధ్య వ్యత్యాసాన్ని చూపుతాయి.
వాటిని వినియోగదారులు నిపుణుల సలహాగా అర్థం చేసుకునే అవకాశం ఉంది. ఇప్పుడు సాంకేతిక సమాచారం, సలహా అందించబడిన చోట మాత్రమే ఇన్ఫ్లుయెన్సర్లు అర్హత కలిగి ఉండాలి మరియు అటువంటి అర్హతలను ప్రకటించాలి.
ప్రకటన సాధారణ స్వభావం కలిగి ఉంటే లేదా ప్రజా సేవా సందేశం రూపంలో ఉంటే, అటువంటి అర్హతలు అవసరం లేదు. ఉదాహరణకు..
1. వార్షిక ఆరోగ్య తనిఖీల ఆవశ్యకత గురించి మాట్లాడటానికి ఒక ఇన్సూరెన్స్ కంపెనీ ఒక ఇన్ఫ్లుయె న్సర్ను ఉపయోగించడం.
2. మీల్ సర్వీస్ ను ప్రోత్సహించడానికి ఒక చెఫ్ లేదా ఫుడ్ బ్లాగర్‌తో ఒక హెల్త్ ఫుడ్ కంపెనీ ఒప్పందం కుదుర్చుకోవడం.
ఏఎస్ సీఐ సీఈఓ, సెక్రటరీ జనరల్ శ్రీ మనీషా కపూర్ మాట్లాడుతూ, "ఇన్ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ సాధారణ ఎండార్స్‌మెంట్స్‌కు మించి పరిణతి చెందింది.
ఇప్పుడు తరచుగా బ్రాండ్ కమ్యూని కేషన్ వివిధ అంశాలకు వ్యూహాత్మక భాగస్వా మ్యాలను కలిగి ఉంటోంది.
నవీకరించబడిన మార్గదర్శకాలు బీఎఫ్ఎస్ఐ, ఆరోగ్యం & పోషకాహార రంగంలో పనిచేస్తున్న ఇన్ఫ్లుయెన్సర్లకు అవసరమైన స్వల్పభేదాన్ని తీసుకువస్తాయి" అని అన్నారు.

## హెచ్‌సిఎల్ టెక్‌కు హెచ్‌సిఎల్ ఫౌండేషన్ గ్రాంట్

నోయిడా : అంతర్జాతీయ టెక్నాలజీ కంపెనీ హెసిఎల్ టెక్ కార్పొరేట్ సామాజిక బాధ్యతా ఎజెండాను హెచ్‌సిఎల్ ఫౌండేష ప్రోత్సహిస్తుంది. సంస్థ ఇప్పుడు హెసిఎల్ టెక్ గ్రాంట్కు 2025 ఎడిషన్ ప్రకటించింది. విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు పర్యావరణంలో పరివర్తనాపరమైన మార్పును ప్రోత్సహించే నాన్-గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ ను హెసిఎల్ టెక్ గ్రాంట్ మద్దతు చేస్తుంది. ఈ ఏడాది, హెసిఎల్ టెక్ గ్రాంట్ భారతదేశంవ్యాప్తంగా ఉన్న ఎన్జిఓల నుండి 13,925 రిజిస్ట్రేషన్స్ ను స్వీకరించింది. ప్రతి శ్రేణిలో నుండి మూడు విజేత NGOలకు తమ ప్రభావితపరిచే ప్రాజెక్టుల కోసం రూ.5 కోట్లు మరియు ప్రతి శ్రేణిలో ఆరు రన్నర్-అప్ల ఎన్జిఓకు రూ.25 లక్షలు బహుకరించబడ్డాయి. "అట్టడుగు స్థాయిల్లో మార్పులను ప్రోత్సహించడానికి, సేవలు అందని సమాజాల అవసరాలను పరిష్కరించడానికి మరియు సుస్థిరాభివృద్ధిని పోషించడానికి NGOలు కీలకమైన బాధ్యతవహిస్తాయి. వారి అంకితభావం మరియు నిరంతర ప్రయత్నాలు జీవితాలను మార్చడంలో సహాయపడతాయి, అవకాశాలు కల్పిస్తాయి మరియు సమర్థవంతమన సమాజాలను రూపొందిస్తాయి. హెసిఎల్ ఫౌండేషన్‌లో మేము ఈ గొప్ప సంస్థలకు మద్దతు ఇవ్వడానికి, తమ ప్రభావాన్ని విస్తరించడానికి మరియు దీర్ఘకాలం మార్పును కల్పించడానికి వారికి సాధికారత ఇవ్వడానికి మేము హక్కును కలిగి ఉన్నాము. అర్థవంతమైన మరియు కొలవదగిన ఫలితాలను అందించడంలో NGOల సామర్థ్యాన్ని శక్తివంతం చేయడానికి మరియు ఆవిష్కరణ పరిష్కారాలను పోషించడానికి హెసిఎల్ టెక్ గ్రాంట్ వంటి కార్యక్రమాలు ద్వారా, మేము నిబద్ధతను కలిగి ఉన్నామని", శ్రీమతి రాబిన్ అబ్రమ్స్, ఛైర్ పర్సన్, హెసిఎల్ టెక్ గ్రాంట్ జ్యూరీ (భారతదేశం మరియు అమెరికా) మరియు హెసిఎల్ టెక్ మాజీ బోర్డ్ సభ్యురాలు అన్నారు.

## అక్షయ తృతీయకు పేటిఎం 'గోల్డెన్ రష్'




భారతదేశంలోని ప్రముఖ చెల్లింపులు మరియు ఆర్థిక సేవల పంపిణీ సంస్థ మరియు మొబైల్ చెల్లింపులు క్యూఆర్ కోడ్‌లు మరియు సౌండ్ బాక్స్ మార్గదర్శకుడు, పేటిఎం 'గోల్డెన్ రష్'ను ప్రారంభించింది - ఇది అక్షయ తృతీయ సందర్భంగా డిజిటల్ బంగారు పొదుపులను ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించింది. పేటిఎంలో బంగారంపై 500 లేదా అంతకంటే ఎక్కువ పెట్టుబడి పెట్టే వ్యక్తులు రివార్డ్ పాయింట్‌లను పొందగలరు, ప్రతి కొనుగోలుపై లావాదేవీ విలువలో 5% పాయింట్లుగా క్రెడిట్ చేయబడుతుంది. ఈ పాయింట్లు డైనమిక్ లీడర్ బోర్డ్‌కి దోహదం చేస్తాయి, ఇందులో అగ్రశ్రేణి పాల్గొనేవారు మొత్తం 100 గ్రాముల బంగారు బహుమతి నుండి గెలుపొందే అవకాశం ఉంటుంది.

# సద్గురు శ్రీ మధుసూదన్ సాయికి ఫిజీ అత్యున్నత పౌర పురస్కారం

25 ఏప్రిల్ 2025:, ప్రపంచ ప్రఖ్యాత మానవతావాది మధుసూదన్ సాయికి ఏప్రిల్ 25, శుక్రవారం నాడు ఫిజి అధ్యక్షుడు రతు నైకామా లాలబలవు ఫిజి అత్యున్నత గౌరవం 'కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజి'ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం ఫిజి స్టేట్ హౌస్‌లో జరిగింది. ఫిజితో పాటుగా ప్రపంచవ్యాప్త ప్రముఖులు పలువురు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ అత్యున్నత పురస్కారాన్ని గతంలో అందుకున్న వారిలో భారత ప్రధాన మంత్రి గౌరవ శ్రీ నరేంద్ర మోదీ, భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ఉన్నారు.
ఈ పురస్కారాన్ని స్వీకరించిన శ్రీ మధుసూదన్ సాయి మాట్లాడుతూ, "ఫిజి అధ్యక్షుడి నుండి ఈ గుర్తింపును అందుకోవడం నాకెంతో గౌరవప్రదం. వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్ యొక్క మా మొత్తం ప్రపంచ బృందం తరపున దీన్ని నేను స్వీకరిస్తున్నాను. ఫిజి ఎల్లప్పుడూ నా హృదయంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఫిజీలో, మొత్తం పసిఫిక్ ప్రాంతంలోని కమ్యూనిటీలకు మద్దతు ఇవ్వడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన చాలా మంది సమిష్టి కృషికి ఈ పురస్కారం ఒక నిదర్శనం. శ్రీ సత్యసాయి సంజీవని చిల్డ్రన్స్ హాస్పిటల్ స్థాపనతో పాటు ఆరోగ్య సంరక్షణ, విద్య, పోషకాహార రంగాలలో అనేక మానవతా ప్రయత్నాల ద్వారా, మేం ఫిజియన్ల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం. ఫిజి ప్రభుత్వంతో, విదేశాలలో ఉన్న ఫిజియన్ల శక్తివంతమైన సమాజంతో, మా విస్తృతమైన ప్రపంచ ఫౌండేషన్ల నెట్‌వర్క్‌తో కలసి సహకరించడం చాలా ఆనందంగా ఉంది" అని అన్నారు.
ఫిజీలో శ్రీ మధుసూదన్ సాయి ప్రభావం ముఖ్యంగా దక్షిణ పసిఫిక్‌లో మొట్టమొదటి అత్యాధునిక, పూర్తిగా ఉచిత పిల్లల ఆసుపత్రి అయిన శ్రీ సత్యసాయి సంజీవని చిల్డ్రన్స్ హాస్పిటల్ ఏర్పాటు ద్వారా కనిపిస్తుంది. ఈ కేంద్రం వేలాది మంది పిల్లలు, వారి కుటుంబాలకు ఆశాకిరణంగా నిలుస్తుంది. పేదలకు అధునాతన వైద్య సంరక్షణను అందిస్తుంది. చిల్డ్రన్స్ హాస్పిటల్‌తో పాటు సాయి ప్రేమ ఫౌండేషన్ను శ్రీ మధుసూదన్ సాయి స్థాపించారు.



ఇది సామాజిక సంక్షేమం, మానవతా సేవకు ప్రముఖ శక్తిగా మారింది. ఆరోగ్య సంరక్షణ, విద్య, విపత్తు ఉపశమనం, ఆహార భద్రత వంటి కీలకమైన అవసరాలను తీర్చడం లక్ష్యంగా అనేక కార్యక్రమాలకు ఆయన నాయకత్వం వహించారు. ఆయన మార్గదర్శకత్వంలో, సాయి ప్రేమ ఫౌండేషన్ ఫిజీలో ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, మొబైల్ వైద్య శిబిరాలను నిర్వహించడం, ఆరోగ్య పరీక్షలను అందించడం, స్కాలర్షిప్లను అందించడం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయం అందించడంలో కీలక భాగస్వామిగా మారింది.

## పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ ఆర్థిక ఫలితాలు

వార్షిక సాధారణ సమావేశంలో షేర్ హోల్డర్ ఆమోదానికి లోబడి, 2025కి రూ 10/- ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్కు 5 రూపాయల డివిడెండ్ ను పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ డైరెక్టర్ల బోర్డు సిఫార్సు చేసింది. పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ మేనేజింగ్ డైరెక్టర్ & సిఇఒ మిస్టర్ గిరీష్ కౌస్గి ఇలా అన్నారు: "2024-25 ఆర్థిక సంవత్సరంలో, కంపెనీ అనేక పారామితులలో బలమైన పనితీరును అందించింది మరియు వృద్ధి, ఆస్తి నాణ్యత మరియు లాభదాయకతపై సంవత్సరానికి దాని నిర్దేశించిన మార్గదర్శకాలను అధిగమించింది. మార్చి 2025, సరసమైన మరియు అభివృద్ధి చెందుతున్న మార్కెట్ లలో వృద్ధికి మద్దతునిచ్చింది, స్థూల ఎన్పిఎ 31 మార్చి 2024 నాటికి 1.08%కి మెరుగుపడింది మరియు ఆర్థికంగా బలమైన పనితీరుతో, స్థూల ఎన్పిఏ 5,000 కోట్లకు చేరుకుంది. 2.55% 2024-25.

# అతిథులను కాపాడటంలో నేనూ విఫలమయ్యా : జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా

జమ్మూకశ్మీర్: అతిథులను కాపాడటంలో తానూ విఫలమయ్యానని జమ్మూకశ్మీర్‌కు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసెంబ్లీ వేదికగా ప్రకటించారు.
కానీ, ఆ 26 మంది ప్రాణాలను అడ్డం పెట్టుకొని తాను రాష్ట్రహోదాను డిమాండ్ చేయబోనని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని జాతి తీవ్ర వేదనల్లో ఉన్నప్పుడు కాకుండా.. మరేదైనా రోజు లేవనెత్తుతానని చెప్పారు.
పహల్గాం దాడిపై చర్చించేందుకు అక్కడి అసెంబ్లీ నేడు అత్యవసరంగా సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ "ఇలాంటి దాడులు గతంలో చాలా చూశాం. కానీ, బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే. నేను ఆ పనిచేయలేకపోయాను. క్షమాపణలు చెప్పేందుకు నా వద్ద మాటలు కరవయ్యాయి"
"పహల్గాం ఘటన తర్వాత ఏ ముఖం పెట్టుకొని రాష్ట్రహోదాను డిమాండ్ చేయాలి. నా రాజకీయాలు అంత చౌకబారువి కాదు. గతంలో రాష్ట్ర హోదా అడిగాము.. భవిష్యత్తులో కూడా అడుగుతాము. కానీ, 26 మంది చనిపోయారు.. ఇప్పుడు రాష్ట్ర హోదా ఇవ్వండి అని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటు"
"ప్రజలు మాకు మద్దతు ఇస్తే.. మిలిటెన్సీ, ఉగ్రవాదం అంతమవుతాయి. ఇది దానికి ఆరంభం. ఈ ఉద్యమానికి హాని కలిగించేది ఏదీ మాట్లాడకూడదు, చేయకూడదు. మేము మిలిటెన్సీని తుపాకులతో అదుపు చేయగలం.. కానీ, మాకు ప్రజల మద్దతు అవసరం" అని అబ్దుల్లా అసెంబ్లీలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, పర్యాటకశాఖ మంత్రిగా వారిని కాపాడలేకపోయానన్నారు.



ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలోని బైసరన్ లోయలో సేదతీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఈ క్రమంలో వారి మతం అడిగి మరీ ఈ దారుణానికి ఒడిగట్టడం సంచలనంగా మారింది.

# బీబీసీకి కేంద్రం వార్నింగ్

- పహల్గాం ఘాతుకానికి భారత్ గట్టి ప్రతీకార చర్యలు
- భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలపై ప్రధాని ప్రత్యేక సమీక్ష
- ప్రధానికి వివరించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్
- ఉగ్రదాడిపై రెచ్చిపోయిన పాకిస్తాన్ 16 టీవీ చానెళ్లపై నిషేదం విధింపుకు నిర్ణయం

న్యూయార్క్ టైమ్స్‌కు అమెరికా మెట్టికాయలు పహల్గాం ఉగ్రదాడి)తో దేశమంతా దిగ్భ్రాంతికి గురైంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాదికి గుణపాఠం చెప్పేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఈ తరుణంలో పలు కీలక భేటీలు జరుగుతున్నాయి. తాజాగా పార్లమెంట్ ప్రాంగణంలో రక్షణ వ్యవహారాలపై స్టాండింగ్ కమిటీ సమావేశమైంది. దీనికి ఎంపీలు రాధా మోహన్ సింగ్, రాహుల్ గాంధీ, విష్ణుపాల్ రే, జగన్నాథ్ సర్కార్, శక్తి సింగ్ గోహిల్, సంజయ్ సింగ్ తదితరులు హాజరయ్యారు.
సోమవారం ఉదయం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ భేటీ అయ్యారు. పహల్గాంలో పరిస్థితులతో పాటు భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. దీనికిముందు భారత్ తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు రాజ్నాథ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ఆదివారం భేటీ అయ్యారు. ఆ సమావేశంలో మన సైన్యం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ వివరాలను రక్షణమంత్రి నేడు ప్రధానికి వివరించారు. మోదీతో భేటీలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ కూడా పాల్గొన్నారు. ఉగ్రదాడి తర్వాత కేంద్రం అఖిలపక్ష భేటీ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన వెనుక భద్రతా వైఫల్యం ఉందని, దాడి జరిగిన వెంటనే ప్రభుత్వం సరిగా స్పందించలేదని విపక్షాలు వ్యాఖ్యానించాయి. దాడి జరిగిన సమయంలో భద్రతా బలగాలు, సీఆర్పీఎఫ్ ఎక్కడున్నాయి? అని పలు నేతలు ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వం తరపు నుంచి ఓ కేంద్రమంత్రి బదులిస్తూ.. "సాధారణంగా జూన్ నుంచి ప్రారంభమయ్యే అమర్ నాథ్ యాత్ర వరకు ఈ లోయ వద్దకు పర్యాటకులు వెళ్లకుండా ఆంక్షలు అమల్లో ఉంటాయి. కానీ, ఈసారి భద్రతా ఏజెన్సీలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే స్థానిక అధికారులు బైసరన్ కు పర్యాటకులను అనుమతించారు" అని పేర్కొన్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ స్పందనపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. వేల మంది టూరిస్టులు అక్కడకు వెళ్తుంటే.. ప్రభుత్వానికి తెలియకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించినట్లు వార్తలు వచ్చాయి.
మరోవైపు నరమేధం. ఊచకోత. మారణహోమం. మనుషులు కాదు సైతాన్‌లు. హిందువులని కన్ఫామ్ చేసుకొని మరీ కాల్చి చంపారు. కాళ్ల మీద పడినా వదిలలేదు. పహల్గాం ఘాతుకానికి భారత్ గట్టి ప్రతీకార చర్యలు చేపట్టింది. వీసాలు రద్దు చేయడం.. పాకిస్తానీయులను దేశం నుంచి వెళ్లగొట్టడం.. సింధూ జలాల ఒప్పందం రద్దు.. తదితర చర్యలతో స్ట్రాంగ్ రియాక్షన్ ఇస్తోంది. ఇంత జరుగుతుంటే.. ప్రఖ్యాత BBC మీడియా సంస్థ మాత్రం విషయాన్ని మరో రకంగా ప్రొజెక్ట్ చేసే ప్రయత్నం చేసింది. ఆ ఉగ్రవాదులను మిలిటెంట్లు అని ప్రస్తావించడం.. పాకిస్తాన్ దేశం భారతీయులకు వీసాలు రద్దు చేసిందంటూ హెడ్డింగ్స్ పెట్టడం లాంటి చర్యలతో తన శాడిజాన్ని ప్రదర్శించింది. అంతే. ఇండియన్స్ అంతా బీబీసీపై మండిపడుతున్నారు. సోషల్ మీడియాలో ఆ మీడియాను చీల్చిచెండాడుతున్నారు. మేటర్ కేంద్ర ప్రభుత్వం దృష్టికి వచ్చింది. బీబీసీ ఓనర్కు గట్టి వార్నింగ్ ఇచ్చింది. ఇదే సమయంలో.. పహల్గాం ఉగ్రదాడిపై పాకిస్తాన్ న్యూస్ ఛానెళ్లు, పనికిమాలిన యూట్యూబ్ ఛానెల్స్ ఇష్టారీతిలో రెచ్చిపోయాయి. భారత్‌కు వ్యతిరేకంగా, పహల్గాం ఘాతుకానికి భారత్ గట్టి ప్రతీకార చర్యలు. ఇంత పనికొస్తారా అంటూ ఆ పాక్ మీడియా సంస్థలపై కన్నెర్ర చేసింది భారత ప్రభుత్వం. 16 న్యూస్ ఛానెళ్ళు వేటు వేసింది.
బీబీసీ.. అంతర్జాతీయంగా క్రెడిబిలిటీ ఉన్న సంస్థ. భారత్ విషయంలో మాత్రం డివైడ్ టాక్ ఉంది. బ్రిటన్ కేంద్రంగా నడిచే బీబీసీ.. ఇండియాలో మాత్రం న్యూట్రల్ మీడియా సంస్థ కాదనే విమర్శ చాలాకాలంగా వినిపిస్తోంది. స్లో పాయిజన్‌గా మోదీ సర్కారుకు వ్యతిరేకంగా వార్తలు ఇస్తుందనే ఆరోపణ ఉంది. గతంలో బీబీసీ ఇండియాకు నోటీసులు కూడా అందాయి. ఆ సంస్థ కార్యాలయంపై కేంద్ర సంస్థలు సోదాలు కూడా చేశాయి. లేటెస్ట్ గా, పహల్గాం ఉగ్రదాడి వ్యవహారంలో బీబీసీ వార్తా కథనంపై దేశవ్యాప్తంగా విమర్శలు వచ్చాయి. "కశ్మీర్ లో పర్యాటకులపై ఘోరమైన దాడి తర్వాత పాకిస్తాన్ భారతీయులకు వీసాలను నిలిపివేసింది".. అంటూ హెడ్డింగ్ పెట్టింది బీబీసీ. అంటే.. పర్యాటకులను భారతే చంపిందనే మీనింగ్ వస్తోంది.. అందుకు ప్రతీకారంగా పాకిస్తాన్ ఇండియన్స్కు వీసాలు రద్దు చేసిందనే భావం కనిపిస్తోంది ఈ హెడ్డింగ్ లో.. అనేది ఆరోపణ. అదే వార్తా కథనంలో ఉగ్రదాడిని మిలిటెంట్ దాడిగా వ్యాఖ్యానించింది. దీనిపై భారత విదేశీ వ్యవహారాల శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. బీబీసీ హెడ్ జాకీ మార్టిన్ కు ఓ లేఖ కూడా రాసింది. ఇకపై బీబీసీ న్యూస్ కవరేజీపై ఓ కన్నేసి ఉంచుతామని కేంద్రం తెలిపింది.
ఇటీవల అమెరికాకు చెందిన న్యూయార్క్ టైమ్స్ కూడా పహల్గాం అటాక్ను మిలిటెంట్ దాడిగా ప్రస్తావిస్తూ వార్తలు రాసింది. దానిపై ట్రంప్ సర్కార్ సైతం సీరియస్‌గా రియాక్ట్ అయింది. ఆ పేపర్ క్లిప్పింగ్‌లో ఉన్న మిలిటెంట్ అనే పదాన్ని కొట్టేసి.. దాని ప్లేస్‌లో ఉగ్రదాడి అని రాసి.. ఆ ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసింది యూఎస్ హౌస్ పానెల్. వాస్తవాలు తెలుసుకుని



ప్రసారం చేయాలని న్యూయార్క్ టైమ్స్ కు మొట్టికాయలు వేసింది.
బీబీసీ, న్యూయార్క్ టైమ్స్ లాంటి ప్రఖ్యాత మీడియా సంస్థలే ఇలా చేస్తే.. ఇక పాకిస్తాన్ మీడియా ఇంకే రేంజ్‌లో రెచ్చిపోయిందో ఊహించుకోవచ్చు. పాక్లో టాప్ మీడియా సంస్థ 'డాన్ న్యూస్' తమ దేశానికి మద్దతుగా ఇష్టారీతిలో వార్తలు ప్రచురించింది. జియో న్యూస్, సామా టీవీ, ARY న్యూస్, బోల్ న్యూస్, రఫ్తార్.. లాంటివి పిచ్చిపిచ్చి వార్తలు రాశాయి. అధికారిక మీడియానే ఇలా ఉంటే.. చిల్లరమల్లర యూట్యూబ్ ఛానెల్స్ తమ పైత్యం మొత్తం ప్రదర్శించాయి. ఉగ్రవాదులకు, పాకిస్తాన్‌కు సపోర్ట్‌గా.. భారత్ మీద విషం చిమ్మాయి.
జియో న్యూస్ మరియు సునో న్యూస్ అనే వార్తా సంస్థలకు చెందిన యూట్యూబ్ ఛానెళ్లు ఉన్నాయి. జర్నలిస్టులు ఇర్షాద్ భట్టి, అస్మా షిరాజీ, ఉమర్ చీమా మరియు మునీబ్ ఫరూఖ్‌ల యూట్యూబ్ ఛానెల్స్ కూడా నిషేధించబడ్డాయి. నిషేధించబడిన ఇతర హ్యాండిళ్లలో ది పాకిస్తాన్ రిఫరెన్స్, సమా స్పోర్ట్స్, ఉజైర్ క్రికెట్ మరియు రజి నామా ఉన్నాయి. దీంతో రంగంలోకి దిగిన మోదీ సర్కారు.. ఆ పాక్ మీడియాపై ఇండియాలో నిషేధం విధించి గట్టి దెబ్బ కొట్టింది.
పాక్కు చెందిన పలు మీడియా సంస్థలు, 16 యూట్యూబ్ ఛానెళ్లపై వేటు వేసింది భారత ప్రభుత్వం. కొంతమంది పాక్ జర్నలిస్టుల ఖాతాలనూ సస్పెండ్ చేసింది. మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ ఛానెల్ పైనా ఇండియాలో బ్యాన్ విధించింది. ఆ 16 యూట్యూబ్ ఛానెళ్లకు కలిపి.. సుమారు 63 మిలియన్ల సబ్ స్క్రైబర్స్ ఉన్నారు. భారత్ కు వ్యతిరేకంగా రెచ్చగొట్టే వీడియోలు, మతపరమైన సున్నితమైన కంటెంట్, తప్పుదోవ పట్టించే కథనాలు ప్రసారం చేస్తున్నారన్న ఆరోపణలపై ఆయా యూట్యూబ్ ఛానెళ్లను నిషేధించినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ ఛానెల్స్ను ఇండియాలో యాక్సెస్ చేయడానికి ప్రయత్నిస్తే.." ఈ కంటెంట్ ప్రస్తుతం ఈ దేశంలో అందుబాటులో లేదు." అనే మెసేజ్ కనిపిస్తుంది. మరిన్ని వివరాల కోసం, దయచేసి Google ట్రాన్స్ పరెన్సీ రిపోర్ట్‌ని సందర్శించండి." అని సూచిస్తుంది.
వరుస చర్యలతో పహల్గాం ఉగ్రదాడి విషయంలో భారత ప్రభుత్వం ఎంత సీరియస్‌గా ఉందో తెలుస్తోంది.
ఓవైపు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట కొనసాగిస్తూ.. పాకిస్తాన్‌పై ఆంక్షల యుద్ధం చేస్తూ.. ఆ మీడియా సంస్థలపై చర్యలు తీసుకుంటూ.. ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణిచివేయడంలో తగ్గేదేలే అనే మెసేజ్ బలంగా చాటుతోంది.

### ఘనంగా 'పద్మ' అవార్డుల ప్రదానోత్సవం

## పద్మవిభూషణ్ అందుకున్న డా.నాగేశ్వర్ రెడ్డి



ఢిల్లీ: దేశంలోని పలు రంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖులకు భారత గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'పద్మ' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సోమవారం సాయంత్రం ఈ అవార్డులను అందజేసి గ్రహీతలను గౌరవించారు. తెలుగు రాష్ట్రాల నుంచి వైద్య విభాగంలో పద్మవిభూషణ్ పురస్కారానికి ఎంపికైన డాక్టర్ దువ్వూరు నాగేశ్వర్ రెడ్డి, కళా రంగంలో పద్మభూషణ్‌కు ఎంపికైన సినీ నటుడు బాలకృష్ణ, పద్మశ్రీకి ఎంపికైన మాడుగుల నాగఫణిశర్మ రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ విశిష్ట పౌర పురస్కారాలను అందుకున్నారు. అలాగే, సినీ నటుడు అజిత్, క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ తదితరులు నేడు 'పద్మ' అవార్డులను అందుకున్నారు.



ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, శివరాజ్‌సింగ్ చౌహాన్, జితేంద్రసింగ్‌తో పాటు ఏపీ మంత్రి నారా లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి, పలువురు ప్రముఖులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. వీరిలో నేడు దాదాపు సగం మందికి పురస్కారాలను ప్రదానం చేశారు. మిగతా వారికి త్వరలో ప్రదానం చేసే అవకాశం ఉంది.



## ఉగ్రవాదుల వద్ద చైనా శాటిలైట్ ఫోన్లు, యాప్స్.. అమెరికా ఆయుధాలు..!

పహల్గాం ఉగ్ర దాడికి పాల్పడిన టెర్రరిస్టులు కఠిన శిక్షణ పొందినవారుగా జాతీయ దర్యాప్తు సంస్థ భావిస్తోంది. వీరి వద్ద రహస్యమయ ఎన్‌క్రిప్టెడ్ సాధనాలు కూడా ఉన్నట్లు గుర్తించింది. దాడి జరిగిన వేళ అక్కడ చైనాకు చెందిన ఓ శాటిలైట్ ఫోన్‌ను వినియోగించినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. భారత్ 2020 గల్వాన్ దాడి అనంతరం కొన్ని చైనా మెసేజింగ్ యాప్స్‌ను నిషేధించింది. వీటిల్లో కొన్ని పహల్గాం ఉగ్రవాదులు పాక్‌లోని తమ హ్యాండిలర్లు వాడినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ పేర్కొంది. ఈ యాప్స్‌కు అత్యంత కఠినమైన ఎన్‌క్రిప్టెడ్ రక్షణ ఉంటుంది. వీటిలో సందేశాలను క్రాక్ చేయడం దాదాపు అసాధ్యం.
ఇటీవల కాలంలో పాక్ ఉగ్రవాదులు మిలిటరీ గ్రేడ్ కమ్యూనికేషన్ సాధనాలు వినియోగిస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. వీటిల్లో ఎండ్ టూ ఎండ్ ఎన్‌క్రిప్షన్ సదుపాయం ఉండటంతో.. పంపేవారు.. రిసీవ్ చేసుకొనేవారు మాత్రమే చూడగలరు. ఇక క్వాంటమ్ రెసిస్టెంట్ అల్గారిథమ్‌లు వాడటం గమనార్హం. మెసేజ్‌లను ఇమేజ్, వీడియోల్లా పంపించే స్టెగానోగ్రఫీ టెక్నిక్స్‌ను కూడా వారు వాడుతున్నారు. వీటికితోడు మెసేజ్‌లను ట్రాన్స్‌మిట్ చేయడానికి బరస్ట్ ట్రాన్స్‌మీటర్లను వాడుతుండటంతో.. మిల్లీ సెకన్‌లలోనే సందేశం వెళ్లిపోతుంది. వీటిని గుర్తించడం కష్టతరంగా మారింది. ఇక జామింగ్‌ను తప్పించుకోవడానికి వెంటవెంటనే ఫ్రీక్వెన్సీలను మార్చేస్తున్నారు.
స్థానిక నెట్‌వర్క్‌లను బైపాస్ చేసేందుకు.. ఇరిడియం వంటి వాటిని, శాటిలైట్ ఫోన్లను ఉగ్రవాదులు వినియోగిస్తున్నారు. గతంలో ఐసిస్ టెలిగ్రామ్‌ను వాడుకోగా.. అల్‌ఖైదా పోర్న్‌సైట్స్‌లోని స్టెగానోగ్రఫీని వినియోగించుకొంది. ఆ తర్వాత 2000 ఎఫ్‌బీఐ వీటిని గుర్తించి అంతం చేసింది.

**ఉగ్రవాదులు కొత్త టెక్నిక్‌లు : మాజీ కశ్మీర్ డీజీపీ వైద్**

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల ఎత్తుగడల్లో బలమైన మార్పులు వచ్చాయని ఒకప్పుడు రాష్ట్ర మాజీ డీజీపీ శేష్‌పాల్ వైద్ వివరించారు. ఆయన ఓ హిందీ మీడియా సంస్థతో మాట్లాడుతూ "ప్రస్తుతం కశ్మీర్‌లో ఉగ్రవాదం మారిపోయింది. గతంలో స్థానికుల మద్దతు ఉండేది. కానీ.. ఇప్పుడు ఉగ్రవాదుల్లో ఎస్ఎస్‌జీ కమాండోలు, పాక్ సైన్యం మాజీ సిబ్బంది ఉంటున్నారు. వీరికి జంగిల్, మౌంటేన్ వార్ఫేర్‌లో కఠిన శిక్షణ ఇస్తున్నారు. ఆహారం కోసం ఉన్నచోట నుంచి కనీసం ఐదు కిలోమీటర్లు దూరం వెళ్లి తీసుకొంటున్నారు. ఏదైనా గ్రామంలో ఉంటే.. సమాచారం బయటకు పొక్కకుండా.. అక్కడి వారి మొబైల్ ఫోన్లు మొత్తం తీసుకొని వారివద్దే ఉంచుకొంటున్నారు. ఎవరితో అయినా సరే పని అయిపోగానే.. మొత్తం కాంటాక్టులు కట్ చేసుకొంటున్నారు. ఇప్పుడు వారు డైరెక్ట్‌గా పాక్‌లోని వారితో మాట్లాడటం లేదు. ఇక ఉగ్రవాదులు ఎక్కడా ఎక్కువసేపు ఉండటం లేదు. ఎవరి సాయం తీసుకొన్నా.. ఆ తర్వాత వారితో సంబంధాలు కట్ చేసుకుంటున్నారు.
అత్యధికంగా అడవులు, కొండల్లోనే ఉంటున్నారు. ఇక అఫ్గానిస్థాన్‌లో అమెరికా వదిలేసిన ఎం4 రైఫిల్స్‌ను వీరికి సమకూరుస్తున్నారు. వీటికి టెలిస్కోపిక్, నైట్ విజన్ ఉంటాయి. సుదూర లక్ష్యాలను కూడా ఛేదించగలుగుతున్నారు. ఈ ఉగ్రవాదులకు పాక్ నుంచి 20-25 పాయింట్లు రాసి పంపుతున్నారు. ఆ సూచనలను ఉగ్రవాదులు కచ్చితంగా పాటించాల్సిందే.
ఎక్కడైనా సరే వీరు వెళితే.. తొలుత అక్కడినుంచి తప్పించుకొనే మార్గాలను ముందే ఎంచుకొంటున్నారు. మళ్లీ దాడులు చేయడానికి వీలుగా వీరు సజీవంగా ఉండేందుకు యత్నించేలా ప్లాన్ చేస్తున్నారు. పౌరులకు కాంటాక్ట్‌లోకి రాకుండా చూసుకొంటున్నారు. దేశంలో చొరబడిన వెంటనే అడవుల్లో ఉండటానికే ఇష్టపడుతున్నారు. ఒక్కోసారి స్థానికులను అడిగి భోజనం తయారుచేయించుకొని తిని అక్కడినుంచి వెంటనే వెళ్లిపోతున్నారు. ఇవన్నీ ఉగ్రవాదుల కొత్త ఎత్తుగడలు" అని వైద్ వెల్లడించారు. ఫలితంగానే జమ్మూకశ్మీర్‌లో ఇటీవల కాలంలో సైన్యం వైపు కూడా నష్టాలు ఎక్కువగా ఉంటున్నాయని వెల్లడించారు.

## ఇక అలలపై 'రఫేల్ ఎం' గర్జనలు

### నౌకాదళానికీ అత్యాధునిక ఫైటర్ జెట్‌లు



భారత నౌకాదళం చేతికి అత్యాధునిక యుద్ధ విమానాలు అందనున్నాయి. 26 రఫేల్ ఎం (మెరైన్) శ్రేణి విమానాలు కొనుగోలు చేసేందుకు వీలుగా భారత్ సోమవారం ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదుర్చుకొంది. ఈ మేరకు సంతకాలు జరిగాయి. డీల్ విలువ రూ.63 వేల కోట్లు. ఇది పూర్తిగా ప్రభుత్వం నుంచి ప్రభుత్వం మధ్య జరిగిన ఒప్పందం. వీటిల్లో 22 సింగిల్ సీటర్ జెట్లు కాగా.. నాలుగు ట్విన్ సీటర్ ట్రైనర్లు. ఈ మొత్తం డెలివరీలు 2031 నాటికి పూర్తవుతాయని అంచనా. ప్రపంచంలో నౌకాదళాలు వినియోగించే అత్యాధునిక ఫైటర్ జట్లలో ఒకటిగా రఫేల్ ఎంను పరిగణిస్తారు. దీనిలో శాఫ్రన్ గ్రూప్ తయారు చేసిన ప్రత్యేకమైన రీఎన్‌ఫోర్స్‌డ్ ల్యాండింగ్ గేర్స్ వాడారు. ఇది విమానవాహక నౌకలపై దిగడానికి చాలా ఉపయోగపడుతుంది. ఈ విమానాల రెక్కలను మడతపెట్టే సౌకర్యం కూడా ఉంది. ఈ విమానాలు ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్యపై భారత్ మోహరించనుంది. ప్రస్తుతం వాడుతున్న మిగ్ 29ల స్థానాలను ఇవి భర్తీ చేయనున్నాయి. ప్రస్తుతం భారత వాయుసేన మొత్తం 36 రఫేల్ యుద్ధ విమానాలను వినియోగిస్తోంది. తాజాగా నేవీ కూడా వీటిని కొనుగోలు చేయనుండటంతో రెండు దళాల మధ్య సమన్వయం పెరుగుతుంది. బడ్డీ-బడ్డీ రీఫ్యూయలింగ్‌కు అవకాశం ఉంటుంది. ఓ ఫైటర్ జెట్ రీఫ్యూయలింగ్ పాడ్ సాయంతో మరో ఫైటర్ జెట్‌లో ఇంధనం నింపడాన్ని ఇలా అంటారు. అప్పుడు భారీ ఫ్యూయల్ ట్యాంకర్ విమానాల అవసరం ఉండదు.

### పాక్ గుండెల్లో గుబులు

## ఉగ్రవాదులను తరలిస్తున్న దాయాది సైన్యం?

పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ తగిన సమాధానం ఇచ్చేసూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది. భారత భద్రతాసంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుం టున్నట్లు తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుధ్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్మూ కశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150నుంచి 200మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగాఉన్నారని పేర్కొన్నాయి. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూజలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచి వెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది. సిమ్లా ఒప్పందంతోపాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది.

### పహల్గాం దాడి.. ఆ మరుసటి రోజే..

## లష్కరే తోయిబా ఉగ్రవాదితో బంగ్లా నేత భేటీ..?



పహల్గాం ఉగ్ర దాడితో దేశం ఉలిక్కిపడింది. అలాంటి సమయంలో బంగ్లాదేశ్.. భారత్ వ్యతిరేక వైఖరిని కనబరిచినట్లు తెలుస్తోంది. దాడి జరిగిన మరుసటి రోజే లష్కరే తోయిబా నేత ఇజార్‌తో తాత్కాలిక ప్రభుత్వంలోని లీగల్ అడ్వైజర్ డాక్టర్ అసిఫ్ నజ్రుల్ భేటీ అయినట్లు సమాచారం. ఢాకాలో ఈ సమావేశం జరిగిందని పలు మీడియా కథనాలు వెల్లడించాయి.
దీంతో ఉగ్రవాదం విషయంలో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ విధానంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇజార్‌కు బంగ్లా గడ్డ నుంచి ఉగ్రదాడులకు పాల్పడిన చరిత్ర ఉండటం ఆందోళన కలిగిస్తోంది.
అయితే బంగ్లాదేశ్‌కు చెందిన ఫ్యాక్ట్ చెకింగ్ సంస్థ రూమర్ స్కానర్ భిన్నమైన కథనాన్ని ప్రచురించింది. అసిఫ్ నజ్రుల్, ఇజార్‌ల మధ్య భేటీ ఏప్రిల్ 21న జరిగిందని పేర్కొంది. అది పహల్గాం దాడి జరగడానికి ముందురోజు. పలువురు ఇస్లామిస్టులపై దాఖలైన వేధింపుల కేసుల ఉపసంహరణ నిమిత్తం ఈ సమావేశం జరిగిందని వెల్లడించింది.
పహల్గాంలో ఉగ్రదాడికి తెగబడింది తామేనని 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)' ఇప్పటికే ప్రకటించుకుంది. అయితే దాడి చేసింది ఆ సంస్థ ముష్కరులే అయినా.. చేయించింది మాత్రం లష్కరే తోయిబా చీఫ్, మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది హఫీజ్ సయీద్ అని భారత నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. అతడే ఈ దాడికి కర్త, కర్మ, క్రియ అతడే అని విశ్వసిస్తున్నాయి.
ఆయుధాల తరలింపు, ఆహారం, నివాస వసతి వంటి ఏర్పాట్ల కోసం కశ్మీర్‌లో స్థానికులను లష్కరే వాడుకుంటుంది. తన అనుబంధ సంస్థలతోనే ఎక్కువగా దాడులు చేయిస్తుంటుంది. పాక్‌లో కొందరికి ఉగ్ర శిక్షణ ఇచ్చి.. వారిని కశ్మీర్‌లోని పలు ప్రాంతాలకు పంపుతుంటుంది. వారి ద్వారా స్థానిక యువతలో విద్వేషాన్ని రగిలించి, వారిని ఉగ్రవాద కార్యకలాపాలకు ఉసిగొల్పుతుంది. అదే తరహాలో- పహల్గాంలో దాడికి తెగబడ్డ ముగ్గురు ఉగ్రవాదుల్లో ఇద్దరు పాకిస్థానీలు, ఒక కశ్మీరీ ఉన్నట్లు నిఘా వర్గాలు భావిస్తున్నాయి. 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) కూడా లష్కరే అనుబంధ సంస్థే.

### దౌత్య పరిష్కారం వెతకండి

## పాక్ ప్రధానికి సోదరుడు నవాజ్ షరీఫ్ సూచన



పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్, పాక్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ పరిస్థితులను దౌత్య మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. "రెండు అణ్వాయుధ దేశాల మధ్య శాంతిని పునరుద్ధరించేందుకు అందుబాటులో ఉన్న అన్ని దౌత్యమార్గాలను వినియోగించుకోవాలి" అని తన సోదరుడు, ప్రస్తుత ప్రధాని షెహబాజ్‌కు సూచించినట్లు వార్తలు వచ్చాయి. నవాజ్ నివాసంలో వీరి మధ్య సమావేశం జరిగింది. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచి వెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది. సిమ్లా ఒప్పందంతోపాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. ఈ దాడి తర్వాత పాక్ నేతలు ప్రేలాపనలు చేస్తున్నారు. భారత్‌పై దాడి చేసేందుకే 130 అణుబాంబులు సిద్ధంగా ఉంచినట్లు పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసీ బహిరంగ బెదిరింపులకు దిగారు. "మతం, ఆచారాలు, సంప్రదాయాలు, ఆలోచనలు, ఆకాంక్షల్లో హిందూ, ముస్లింలు వేర్వేరు. వీటి ఆధారంగానే రెండు దేశాలు ఉండాలనే భావన ఏర్పడింది. పాకిస్థాన్ ఏర్పాటుకు పూర్వీకులు ఎన్నో త్యాగాలు చేశారు. వాటిని ఎలా కాపాడుకోవాలో మనకు తెలుసు" అని పాక్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. పాక్ మాజీ విదేశాంగ మంత్రి, పాక్ పీపుల్స్ పార్టీ చీఫ్ భిలావల్ భుట్టో జర్దారీ నోరు పారేసుకున్న సంగతి తెలిసిందే. సింధూ నదిలో నీరు పారకపోతే.. రక్తం పారుతుందంటూ ఆయన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. సింధూ నది తమదేనని, ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో నవాజ్ స్పందన వచ్చింది.

# ఉగ్రవాదుల లొకేషన్ నాలుగుసార్లు గుర్తించిన సైన్యం: కొనసాగుతున్న వేట..!



పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట తీవ్రస్థాయిలో జరుగుతోంది. ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి.
దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. "ఎలుకా పిల్లి ఆటలా సాగుతోంది.. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉంది" అని ఓ సైనిక అధికారి పత్రికల వద్ద వ్యాఖ్యానించారు.

**వారి లొకేషన్లు ఇలా...**

ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టుపక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు సైనికాధికారి వెల్లడించారు.
ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇంటెలిజెన్స్ లభిస్తుంది.
కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్ట్వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టుపక్కల అడవులను జల్లెడ పడుతున్నారు.
ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టెక్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
29 ఏప్రియల్ 2025



## బీసీ మేలు కోలుపు యాత్రను విజయవంతం చేద్దాం

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

హైదరాబాదులోని హైదర్ గూడ లో సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో బీసీ ఆజాది ఫెడరేషన్ బీసీ మేలుకొలుపు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ నెల 5 నుంచి ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి నుంచి బీసీల విముక్తి కోసం దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని, తెలంగాణలో 42% రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని, 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న బీసీ మేలుకొలుపు యాత్రను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈరోజు హైదరాబాద్, హైదర్గూడ లోని పార్టీ కార్యాలయంలో బీసీ మేలు కొలుపు యాత్రకు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం, బీసీల విముక్తి కోసం బీసీలు సంఘటితమై పోరాటం చేయాలని, దేశవ్యాప్తంగా కుల గణన చేయాలనే డిమాండ్ చాలా ప్రాముఖ్యమైందని, లెక్కలు తేలితే హక్కులు వస్తాయని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై స్పందించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగబోయే యాత్రకు తమ పార్టీ సంపూర్ణ మద్దతును తెలుపుతుందని ప్రకటించారు. బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ నేతను కూనంనేని అభినందించారు. జక్కని సంజయ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కుల గణన సాధన కోసం ప్రజల మద్దతు కూడగట్టడమని తద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి కుల గణన సాధిస్తామని, బీసీల హక్కుల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని అన్నారు, గతంలో తెలంగాణ రాష్ట్రంలో కుల గణన కోసం ప్రాణాలకు తెగించి పోరాటం చేసామని కుల గణన సాధించామని, అలాగే దేశ వ్యాప్త పోరాటం కోసం అన్ని పార్టీల మద్దతును కూడగడుతున్నామని, దేశవ్యాప్తంగా ప్రజల మద్దతుతో బీసీ పోరాటాన్ని బలోపేతం చేస్తామని తద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి బీసీలకు ఆజాదిని సాధిస్తామని బీసీ కులగణన సాధిస్తామని, కేంద్ర ప్రభుత్వంలో నిరాదరణకు గురవుతున్న బీసీల హక్కులను సాధించడానికి తమ పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, రేవల్లి అజయ్, కుర్ర హరీష్, ఈవీజి రాష్ట్ర నాయకులు మర్రి వెంకటస్వామి, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు



# దేశ భవిష్యత్ యువత చేతిలోనే

■ యువతకు అవకాశాలు కల్పిస్తాం... అందిపుచ్చుకోండి ■ ఉద్యోగంతోనే సంతృప్తి చెందొద్దు, సంస్థలను స్థాపించే స్థాయికి ఎదగండి ■ 2న ప్రధాని చేతుల మీదుగా రాజధాని పనులు పునఃప్రారంభం ■ ఇక అమరావతి అన్స్టాపబుల్ ■ సీఎం నారా చంద్రబాబు నాయుడు



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి**

దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని, ప్రభుత్వం కల్పించే అవకాశాలను వారు అందిపుచ్చుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఉద్యోగంతోనే సంతృప్తి చెందకుండా, సంస్థలను స్థాపించే స్థాయికి యువత ఎదగాలని అన్నారు. మే 2వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధాని పనుల పునఃప్రారంభం కాబోతున్నాయని చెప్పారు. ఏపీని ఇన్నోవేషన్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్నామని, క్వాంటమ్ వ్యాలీకి అమరావతి కేరాఫ్ అడ్రస్ కానుందని అన్నారు. విట్ వర్సిటీలో 'వి లాంచ్పాడ్ 2025 – స్టార్టప్ ఎక్స్ పో'లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. క్యాంపస్లో మహాత్మాగాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశ్ ముఖ్ బ్లాక్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడారు.

**నాది ప్రత్యేక అనుబంధం :** విట్ అధినేత విశ్వనాథన్ సాధారణమైన వ్యక్తిగా తన జీవితం ప్రారంభించి అసాధారణమైన వ్యక్తిగా ఎదిగిన తీరు అభినందనీయం. 20 ఏళ్ల రాజకీయాల్లో ఉన్నారు. ఆ రోజుల్లో పార్లమెంటులో అన్నాదురైతో తర్వాత కరుణానిధి, ఎంజీఆర్, జయలలితతో పనిచేశారు. విశ్వనాథన్ 2014లో ఎన్నికల ఫలితాలు రాకముందే నన్ను కలిశారు. గెలిచిన వెంటనే అమరావతిలో విట్ ఏర్పాటుకు అనుమతి కోరారు. ఆ రోజు విట్ కోసం విశ్వనాథన్ గారు 200 ఎకరాలు అడిగారు. నేను 100 ఎకరాలు ఇచ్చాను. వారికి కావాల్సిన మరింత భూమి ఇచ్చే బాధ్యత నాది. అయితే... రాబోయే ఏడేళ్లలో 50 వేల మంది స్టూడెంట్స్ విట్లో చదివేలా అభివృద్ధి చెందాలి. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్మెంట్స్ జరుగుతుండటం అభినందనీయం. ప్రపంచంలోని టాప్ 100 యూనివర్సిటీల్లో విట్ ఉండటం మనకు గర్వకారణం. విట్ విద్యాసంస్థల్లో మన అమరావతి విట్ నెంబర్వన్గా ఉండాలని నేను కోరుకుంటున్నాను

**అమరావతికి తిరుగులేదు :**ప్రధాని మోదీ చేతుల మీదుగా రాజధాని పనులు పునః ప్రారంభమవుతాయి. నేను అందరిలా మాటలు చెప్పను. ప్రజలకు మంచి చేసి చూపిస్తాను. నాపై నమ్మకం పెట్టుకుని 29 వేల మంది రైతులు, 34 వేల ఎకరాల భూమి రాజధానికి ఇచ్చారు. అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని రైతులు ముందుకురావడం అభినందనీయం. 1991లో ఆర్థిక సంస్కరణలకు మన తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు శ్రీకారం చుట్టారు. వాటిని నేను అందిపుచ్చుకున్నాను. భవిష్యత్ ఐటీదే అని గ్రహించి దానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాను. 14 నెలల్లో హైటెక్ సిటీ నిర్మించాం. ఇప్పుడు రాజధాని అమరావతిపై దృష్టి కేంద్రీకరించాం. త్వరలో అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయబోతున్నాం. సిలికాన్ వ్యాలీ తరహాలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీకి ఫౌండేషన్ వేస్తున్నాం. ఒకప్పుడు నేను ఐటీ మాట్లాడితే కొందరికి అర్థం కాలేదు. ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్ గురించి మాట్లాడితే అది ఏం చేస్తుందంటున్నారు. ప్రతి ఇంట్లో ఎంట్రప్రెన్యూర్ తయారుకావాలి. అమరావతిలో విట్, ఎస్ఆర్ఎం వంటి విద్యాసంస్థలు ఇప్పటికే పనిచేస్తున్నాయి. భవిష్యత్లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యూనివర్సిటీలు అమరావతికి రాబోతున్నాయి. 29 వేల మంది రైతులు, రైతు కూలీలు అమరావతికి సహకరించారు. వారందరినీ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మాపై ఉంది. వారిలో కొందరిని దత్తత తీసుకోవాలని విట్ చాన్సలర్ జి. విశ్వనాథన్ను నేను కోరాను.

**నాసా నుంచి వాల్ స్ట్రీట్ వరకు మనోళ్లే:** విద్యార్థులకు చదువు ముఖ్యం. చదువుతోనే విజ్ఞానం వస్తుంది. జ్ఞానాన్ని ఆదరించాలి. పెట్టాలంటే వినూత్నంగా ఆలోచన చేయాలి. నాలెడ్జ్ ఎకానమీలో ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ముందుంటే, అందులో తెలుగువారు ట్రెండ్సెట్టర్లుగా ఉన్నారు. మన తెలుగువారి జనాభా 5 శాతమే అయినప్పటికీ ఐటీలో 20 శాతం నిపుణులు మనవాళ్లే సాధిస్తున్నారు. సిలికాన్ వ్యాలీ నుంచి స్పేస్ ఎక్స్ వరకు, గూగుల్ నుంచి మైక్రోసాఫ్ట్ వరకు, నాసా నుంచి వాల్ స్ట్రీట్ వరకు అన్ని చోట్ల మన తెలుగువారే సత్తా చాటుతున్నారు. సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల, ఇంద్రానూయి, అజయ్ బంగా, శాంతను నారాయణ్ వంటి వారు గ్లోబల్ సంస్థల్ని బలోపేతం చేస్తుండటం మనకు గర్వకారణం.

**ఎన్టీఆర్ స్ఫూర్తితో పీ4కు శ్రీకారం :** సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని నినదించిన ఎన్టీఆర్ స్ఫూర్తితో పీ4కు శ్రీకారం చుట్టాం. సమాజంలో ఆర్థికంగా ఉన్నతంగా ఉన్న 10 శాతం మంది ఆర్థిక ఇబ్బందులతో, పేదరికంలో అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను పైకి తీసుకురావాలి. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం అనే మాట వినపడకూడదు. పౌరుల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు అందించాలనే ఉద్దేశంతో వాట్సాప్ గవర్నెన్స్కు శ్రీకారం చుట్టాం. ఒకప్పుడు చిన్న పనికి కూడా ఎమ్మార్వో ఆఫీస్కు వెళ్లాల్సి వచ్చేది. గంటల తరబడి కార్యాలయాల దగ్గర పడిగాపులు పడాల్సి వచ్చేది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 1,000 సేవలను పెంచుతాం.

**స్వర్ణాంధ్ర కల సాకారం చేస్తాం:** ఏటా 15 శాతం వృద్ధి రేటుతో స్వర్ణాంధ్ర 2047 సాధించాలని నిర్ణయించాం. 2047 నాటికి తలసరి ఆదాయం రూ.55 లక్షలు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 ప్రణాళిక తయారు చేశారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో నిలుస్తుంది. టెర్రరిస్టుల కుట్రలు, కుయుక్తులు మనల్ని ఏం చేయలేవు. మన ఐక్యతను దెబ్బతీయలేవు. రాష్ట్ర స్థాయిలో ప్రతి ఇంటిని జియో ట్యాగింగ్ చేస్తున్నాం. దీనివల్ల భవిష్యత్లో ఏదైనా విపత్తు వస్తే మందులు, ఆహారం డ్రోన్ల ద్వారా పంపవచ్చు.

**విశాఖకు త్వరలో మెట్రో రైల్** అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నాం. విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతాం. విశాఖకు కొత్త ఎయిర్ పోర్టు, మెట్రోతో పాటు త్వరలో గూగుల్ రాబోతున్నది. ఇప్పటికే విశాఖలో స్టీల్ ప్లాంట్ ఉంది. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ దిగ్గజ కంపెనీ రూ.లక్ష కోట్లతో పెట్టుబడులు పెడుతోంది. రాయలసీమలోనూ స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపడతాం. అనంతపురంలో లేపాక్షి మొదలు ఓర్వకల్లు వరకు నాలెడ్జ్ హబ్గా తయారుచేస్తాం. రాయలసీమను డిఫెన్స్, ఎలక్ట్రానిక్, ఆటో మొబైల్స్, డ్రోన్, శాటిలైట్ లాంచింగ్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అభివృద్ధి చేస్తాం. భవిష్యత్ డ్రోన్లదే. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తాం. మోదీ నాయకత్వంలో మేకిన్ ఇండియా కార్యక్రమం కింద 130 బిలియన్ యుఎస్ డాలర్లతో హార్డ్వేర్ రంగం అభివృద్ధి చెందుతోంది. భవిష్యత్లో 500 బిలియన్ యూఎస్ డాలర్ల విలువైన ఉత్పత్తులు తయారుచేసే స్థాయికి మన దేశం చేరుతుంది.

**విట్ విద్యార్థుల ప్రశ్నలు– సీఎం సమాధానాలు :** అమరావతిలో అభివృద్ధి పనులు, రాష్ట్రంలో కొత్త విద్యా సంస్థల ఏర్పాటు, ఐటీ, ఏఐ వినియోగంపై విట్ విద్యార్థులు పలు ప్రశ్నలు అడగ్గా ముఖ్యమంత్రి వాటికి సమాధానం చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంతో పాటు పేదరికం రూపుమాపడం, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టామని సీఎం చెప్పారు. ఎన్టీఆర్, ఎడిసన్, కలామ్ వంటి వారంతా సాధారణ స్థాయి నుంచి వచ్చినవారేనని మహనీయుల స్ఫూర్తితో యువత తాము ఎంచుకున్న మార్గంలో రాణించాలని అన్నారు. రాజకీయాలను తాను సేవా మార్గంలోనే చూశానని అన్నారు. రాత్రికి రాత్రే జాక్ పాట్ కొట్టేయాలను కోవడం అత్యాశే అవుతుంది. జీవితంలో కష్టపడి అంచెలంచెలుగా ఎదిగిన వారికి తిరుగుండదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి

# రైతులకు ఆహ్వానం

■ రైతుల రిటర్నబుల్ ప్లాట్లకు బ్యాంకుల ద్వారా రుణాలు ■ గ్రామకంఠం పరిధిలో పట్టాలేని వారికి పట్టాలు మంజూరు ■ అంతర్జాతీయ ఎయిర్ పోర్టుతో భూముల విలువ పెరుగుతుంది ■ త్యాగాలు చేసిన రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఏ కార్యక్రమమూ ఉండదు ■ అమరావతి రైతులతో సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి**



అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి రావాలంటూ రాజధాని రైతులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. మే 2వ తేదీ రాష్ట్ర చరిత్రలో కీలక మలుపుకాబోతుందని...రాజధాని నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో కీలక అడుగు అవుతుందని సిఎం అన్నారు. రాజధాని రైతుల త్యాగం కారణంగానే నేడు ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేసుకుంటున్నామని....ఎప్పటికీ రైతుల మంచి మనసును రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు. రాజధానిలో జరిగే ప్రతి కార్యక్రమం, పనుల్లో భాగస్వామ్యం కావాలని రాజధాని గ్రామాల రైతులను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. మే 2వ తేదీ ప్రధాని చేతుల మీదుగా క్యాపిటల్ పనుల రీ స్టార్ట్ కార్యక్రమం, రైతుల సాధకబాధకాలపై వారితో చర్చించారు. రాజధాని పరిధిలోని వివిధ గ్రామాల రైతులు ఉండవల్లిలోనివాసంలో ముఖ్యమంత్రి ఆహ్వానంతో సిఎంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై రైతులతో సిఎం చంద్రబాబు చర్చించారు. అమరావతి రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం తిరిగి కేటాయించే ప్లాట్లకు బ్యాంకుల ద్వారా రుణం పొందేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**అమరావతి దేవతల రాజధాని :** '2014లో రాజధాని ప్రకటన తర్వాత రైతులు భూములివ్వకుండా ఉండేందుకు వైసీపీ నేతలు అపోహలు సృష్టించి రెచ్చగొట్టారు. అయినా మాపై నమ్మకంతో రైతులు ముందుకొచ్చి 34 వేల ఎకరాలు ఇచ్చారు. రాష్ట్రం కోసం, మీ జీవితాలు బాగుపడతాయన్న ఉద్దేశంతో కొత్త నగర నిర్మాణానికి భూములు ఇచ్చారు. రాజధానికి భూమిలిచ్చిన రైతులు వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బంది పడ్డారు. వైసీపీ అధికారంలోకి వస్తే రాజధానిని కొనసాగిస్తామని చెప్పి తర్వాత మూడు రాజధానులు, స్మశానం, ఎడారి అని మాట్లాడారు. ఐదేళ్ల మీ పోరాటం, స్థలబలం కారణంగానే అమరావతిని ఏమీ చేయలేకపోయారు. దేవుతల రాజధాని కాబట్టే కదిలించలేకపోయారు. మే 2న రాజధాని నిర్మాణ పనులు పునఃప్రారంభానికి ప్రధాని మోదీ వస్తున్నారు. ప్రతిగ్రామం, ప్రతి ఇంటి నుంచి ఈ సభకు ప్రజలు తరలిరావాలి. మే 2 తరువాత రాజధాని నిర్మాణం వేగవంతం అవుతుంది. రైతులకు కేటాయించిన ప్లాట్లు కూడా అభివృద్ధి చేస్తాం" అని సీఎం చంద్రబాబు కోరారు.

**ఎయిర్ పోర్టు, స్టేడియం నిర్మాణంతో పెరగనున్న భూముల విలువ:** రైతులతో సమావేశంలో రాజధాని అవసరాలకు అదనంగా భూసేకరణ అంశంపైనా చర్చ జరిగింది. ఈ విషయంలో రైతుల అపోహలను సిఎం నివృత్తి చేశారు. 'గతంలో హైదరాబాద్లోని శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణానికి భూ సేకరణ జరిగినప్పుడు 5 వేల ఎకరాలు ఎందుకుని కొందరు ప్రశ్నించారు. కానీ ముందు చూపుతో సేకరించబట్టే ఇంటర్నేషన్ ఎయిర్ పోర్టు నిర్మాణంతో పాటు పెద్ద హెూటళ్లు, మాల్స్ వచ్చి ఎకనమిక్ యాక్టివిటీ పెరిగింది. దీంతో అక్కడి చుట్టుపక్కల భూములకు విలువ పెరిగి రైతులకు మేలు చేకూరింది. అమరావతిలో కూడా అంతర్జాతీయ విమానాశ్రయం, క్రికెట్ స్టేడియం నిర్మాణాలకు మరికొంత భూమి అవసరం అవుతుంది. వీటి అవసరాలకు అనుగుణంగా భూమిని తీసుకోవాల్సి ఉంటుంది. రాజధాని కోసం స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా, వారికి నష్టం జరిగేలా ఏ కార్యక్రమం, నిర్ణయం ఉండదని సిఎం అన్నారు. 'కృష్ణానదిపై మరో మూడునాలుగు వారధిలు కూడా వస్తాయి. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వస్తాయి. ఇతర ప్రాంతాలకు కనెక్టవిటీ పెరుగుతుంది. రాజధాని విస్తరించి పెద్ద ఎత్తున సంస్థలు, పెట్టుబడులు వస్తాయి. అదనపు భూసేకరణ కారణంగా ఈ ప్రాంతంలో ధరలు పడిపోతాయనే అపోహలకు గురికావద్దు. నాకు, రైతులకు మధ్య దూరం ఉండదు. మీ ప్రయోజనాలకు విరుద్ధంగా ఏమీ జరగదు"అని సీఎం అన్నారు. రాజధాని ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల త్యాగాలకు గుర్తుగా స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని రైతులు కోరగా...శాతవాహన కాలం నుంచి అమరావతి ఉద్యమం వరకు జరిగిన పరిణామాలన్నీ క్రోడీకరిస్తూ మ్యూజియం ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. అంతేకాకుండా రాజధాని పరిధిలోని గ్రామ కంఠాల్లో ప్రస్తుతం నివాసం ఉంటూ పట్టాలేని వారికి పట్టాలివ్వాలని వారు కోరగా...ఈ కార్యక్రమాన్ని కూడా త్వరలోనే చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు నారాయణ, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నోట వినిపించని బీసీ మాట

■ దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమం నేపథ్యంలో ఆసక్తికర చర్చ ■ బిఆర్ఎస్ స్వర్ణోత్సవ సభలో ఎందుకు మాట్లాడ లేదని ప్రశ్నిస్తున్న బీసీలు ■ గల్లీ నుండి ఢిల్లీ దాకా బిసి ఉద్యమ నేపథ్యం కొనసాగుతున్న తరుణ మిది ■ బీసీ నేతలు కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్ ల పేర్లు సెంటిమెంట్ కే వాడుకుంటారా ■ బీసీ రిజర్వేషన్లపై బీసీల పోరాటంపై రంగ సభలో ప్రస్తావించని కేసీఆర్ ■ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీ పోరాటం ఉత్తుత్తి పోరాటమేనా ■ బీసీల ప్రస్తావన లేకపోవడంతో బీసీ ఉద్యమకారుల ఆగ్రహం ■ బిఆర్ఎస్ లో బీసీ నేతల రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమేనా



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిఆర్ఎస్ స్వర్ణోత్సవ సభలో బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ రిజర్వేషన్ ల పై మాట్లాడకపోవడంపై బీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా బీసీ కుల గణన చేయాలని, దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని గల్లి నుండి ఢిల్లీ వరకు ఉద్యమం కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమ నేపథ్యం ఢిల్లీ స్థాయి వరకు కొనసాగింది. దీంతో కెసిఆర్ కుమార్తె సైతం కల్వకుంట్ల కవిత ఇటీవల బీసీ ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటున్నారు. జాతీయ పార్టీలైన భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీలో బిసి రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని ప్రకటించాయి. భారతీయ జనతా పార్టీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య కు ఆంధ్రప్రదేశ్ నుండి రాజ్యసభ సభ్యునిగా అవకాశం కల్పించింది. అంతేగాక గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని చేపడతామని ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ సైతం తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిగ్రీ దేశంలో భాగంగా ప్రకటించింది. అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని ప్రకటిస్తూనే కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టి 42% బీసీ రిజర్వేషన్లు గా ఇస్తామని ప్రకటించి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ ఆమోదానికి బిఆర్ఎస్ తో సహా ప్రధాన రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి. అంతేగాక ఢిల్లీ వేదికగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నిర్వహించిన బిసి కుల గణన, రిజర్వేషన్లపై చేపట్టిన దీక్షలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో పాటు జాతీయ కాంగ్రెస్ నేతలు సైతం పాల్గొన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీ ఉద్యమాన్ని తన భుజస్కందాలపై ఎత్తుకొని ధర్నా చౌక్ లో బీసీ రిజర్వేషన్ల కోసం దీక్ష చేపట్టారు. అయితే వరంగల్ వేదికగా 25వ పార్టీ వార్షికోత్సవ బిఆర్ఎస్ నిర్వహించిన బహిరంగ సభలో బీసీల గురించి మాట్లాడతారని ఆ పార్టీ బీసీ నేతలు వేయికళ్లతో ఎదురు చూశారు కానీ బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మాట్లాడుతూ బీసీలకు చెందిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ ల పేర్లను ప్రస్తావించారు కానీ తమ పార్టీ బిసి స్టాండ్ మాత్రం చెప్పలేదు. దీంతో బిఆర్ఎస్ పార్టీలోని బీసీ నేతలు నిరాశ, నిస్పృహలకు గురయ్యారు. మరోవైపు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అసెంబ్లీ ప్రాంగణంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశాలు, సభలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కుల గణన తప్పుల తడకగా ఉందని విమర్శించారు. అయితే 25 ఏళ్ల వార్షికోత్సవం సభలో బిఆర్ఎస్ పార్టీ బీసీ రిజర్వేషన్లు, బీసీ కులగలనపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అయితే బీసీ కులదరణ బిసి పోరాటం చేపట్టిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీ పోరాటం ఉత్తుత్తి దేనా బిసి మేధావులు, ఆలోచన పరులు ప్రశ్నిస్తున్నారు. అయితే కెసిఆర్ బీసీ రిజర్వేషన్లపై పూసకపోవడంతో భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ ఈ స్టాండ్ తీసుకుంటుందోనని ఆ పార్టీలో ఉన్న బీసీ నేతలు మీ మాంసలో పడ్డారు.అంతేగాక ఇతర బీసీ సంఘాల నేతలతో పాటు తెలంగాణ బీసీ మేధావులు సైతం వరంగల్ సభలో కేసీఆర్ బీసీ మాట ఎత్తకపోవడంతో అన్ని వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో భవిష్యత్తులో బిఆర్ఎస్ బీసీలకు అనుకూలంగా నిర్ణయం తీసుకోకపోతే ఆ పార్టీకి నష్టమేనని చెప్పక తప్పదు.

## కే సిఆర్ బీసీ వ్యతిరేకి



అగ్రకుల భావజాలం ఉన్న అగ్రకుల భావజాలం ఉన్న పార్టీలకు బీసీలపై ప్రేమ ఉంటుంది. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి బీసీలకు అన్యాయం జరుగుతూనే ఉంది. జెండాలు మోసేది బీసీలు, పాలించేది అగ్రకుల లో ఉన్న విధంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతుంది.తెలంగాణ రాష్ట్ర సమితి మొదటి నుండి బీసీ వ్యతిరేక భావజాలంతోనే ఉంది. బీసీలకు న్యాయం జరగాలంటే అగ్రకుల పార్టీలతో జరగదు. భవిష్యత్తులో బీసీల అందరినీ ఏకం చేసి రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తాం. తెలంగాణ ఉద్యమంలో అత్యధిక శాతం బీసీలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత బీసీలకు ఒరిగిందేమీ లేదు. అందుకే తాను బీసీలకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో బీసీ ఉద్యమం మొదలుపెట్టాను. భవిష్యత్తులో బీసీలకు అన్యాయం జరిగిన పార్టీలను బొందపెట్టి బీసీలకు న్యాయం చేసే పార్టీలకు ప్రజలు ఓట్లు వేసే పరిస్థితి తప్పకుండా వస్తుంది.

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

## బిఆర్ఎస్ బీసీలు తేల్చుకోవాలి



దేశవ్యాప్తంగా బీసీ కుల గణన జరగాలని బీసీ రిజర్వేషన్లు ప్రకటించాలని ఉద్యమం జరుగుతుంటే భారత రాష్ట్ర సమితి 25 ఏళ్ల ఆవిర్భావ సందర్భంగా వరంగల్ లో నిర్వహించిన సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీల రిజర్వేషన్ మాట మాట్లాడక పోవడం దొర అహంకారానికి అద్దం పడుతుంది. . తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బీసీలకు న్యాయం జరుగుతుందని ఎందరో ఆశించారు. రాష్ట్రం వచ్చిన తర్వాత బీసీ రిజర్వేషన్లు తగ్గించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎక్కువగా ఉన్న రిజర్వేషన్లను తక్కువగా తగ్గించిన బిఆర్ఎస్ పార్టీలో ఉన్న బీసీ నేతలు ఒకసారి ఆలోచించాలి పదవుల కోసం వారి పెదవులు మూసుకుంటారా బయ టకు వచ్చి బీసీల కోసం జరుగుతున్న రిజర్వేషన్ల పోరాటంలో పాల్గొం టారా అనే విషయం వారు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది

**కటకం నర్సింగరావు , అధ్యక్షులు**
**మన ఆలోచన సాధన సమితి (మాస్)**

## బిఆర్ఎస్ అధ్యక్షులు గా బీసీని నియమించాలి



తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో మంది బలిదానాలు చేసిన బీసీలకు కేసిఆర్ కు గుర్తుకు రాలేదా? తెలంగాణ రాష్ట్రం ఎన్నో సామాజిక ఉద్యమాలకు, పోరాటాలకు పుట్టినిల్లు లాంటిదని మీకు తెలుసు. అందుకే దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగిన విషయం మీకు తెలియనిది కాదు జెండాలు మోసి, జిందా బాదులు కొట్టి, పార్టీకి పూర్తిగా వెన్నుదన్నుగా నిలుస్తున్న బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం, దామాషా పద్ధతిన కల్పించాల్సిన అవసరం మీ పైన ఉంది అందుకే ఇక ముందు బీసీల కు బిఆర్.ఎస్ అధ్యక్ష పదవిని ఇచ్చి గౌరవించాలని ప్రజలు కోరుతున్న విషయాన్ని మీ ముందు ఉంచిన విషయాన్ని గుర్తులు చేస్తున్నా, లేదంటే బీసీల వ్యతిరేక పార్టీగా బిఆర్ఎస్ ను ప్రకటిస్తాం

**జాజుల శ్రీనివాస్ గౌడ్**
**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు**

## బీసీలకు అన్యాయం చేసింది బిఆర్ఎస్



బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయం చేసింది గత బిఆర్ఎస్ ప్రభుత్వమే. దేశంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తే రాష్ట్రంలో అప్పటి కెసిఆర్ ప్రభుత్వం గుడ్డిగా 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేసి బీసీల నోట్లో మట్టి కొట్టింది కేసీఆర్. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 41% ఇవ్వాల్సిన రిజర్వేషన్లు కేవలం 33 శాతం మాత్రమే ఇచ్చారు. తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత 3850 కోట్లు బీసీ సంక్షేమానికి అలికేట్ చేసి కేవలం 19.78 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. గత ప్రభుత్వంలో ఎంబీసీ తో సహా11 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటుచేసి 2,173 కోట్లు మంజూరు చేసి కేవలం 300 కోట్లు మాత్రమే ఖర్చు చేసి అందులో 121 కోట్లు కరెంటు బిల్లుల కోసం కేటాయించారు. సమగ్ర కుటుంబ సర్వే చేపట్టి ఎక్కువ శాతం రాష్ట్రంలో బీసీలు ఉండడంతో బీసీలను ఏవిధంగా మోసం చేయాలో అంతకంటే ఎక్కువ మోసం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అగ్రకులాలకు కేవలం ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉండగా 10% అమలు చేసి బీసీ కులాల నోట్లో మట్టి కొట్టిన చరిత్ర కేసీఆర్ ది. ఈ విధంగా గత కెసిఆర్ ప్రభుత్వం బీసీలకు ఆర్థికపరమైన తీరని అన్యాయం చేశారని అందుకే బీసీలపై మాట్లాడే అర్హత లేదు కాబట్టి కెసిఆర్ వరంగల్ లో జరిగిన సమావేశంలో మాట్లాడలేకపోవచ్చు.

**చిరంజీవులు, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్**

## బీసీలపై ప్రేమ లేని బిఆర్ఎస్



సర్కార్ 17 నెలల పాలనను తూర్పార బట్టిన కేసీఆర్ బీసీల ఊసే ఎత్తరా రాష్ట్రంలో రెండుకోట్లకు పైగా ఉన్న బీసీలంటే అలుసా అన్నట్లు కనిపిస్తోంది. తెలంగాణ ఉద్యమం తరహాలో రాష్ట్రంలో బీసీల మహా ఉద్యమం. బీసీలకు తగిన ప్రాధాన్యత ఇస్తేనే బీఆర్ఎస్ మనుగడ ఉంటుంది. తెలంగాణ జనాభాలో 50 శాతం ఉన్న బీసీల పట్ల బీఆర్ఎస్ వైఖరి ఏమిటని బీసీ సంక్షేమ సంఘం జాతీయ హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ నిర్వహించిన సభలో గులాబీ దళపతి, మాజీ సీఎం కేసీఆర్ తన సుధీర్ఘ ప్రసంగంలో బీసీల ఊసే ఎత్తక పోవడం శోచనీయం. తెలంగాణ ఉద్యమం తరహాలో రాష్ట్రంలో బీసీ వాదం పెరిగిపోయిందని, బీసీల్లో వచ్చిన చైతన్యం చూసిన కాంగ్రెస్ సర్కార్ తప్పని పరిస్థితుల్లో బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు చేస్తూ అసెంబ్లీలో చట్టం చేశారు. కాంగ్రెస్ 18 నెలల పాలనలో ప్రతీ అంశం పై మాట్లాడిన కేసీఆర్ బీసీల ప్రస్తావన ఎందుకుతీసుకురాలేరు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీ ప్రశ్నించిన కేసీఆర్ బీసీల హక్కులు, డిమాండ్ల పై ఎందుకు ప్రభుత్వాన్ని నిలదీయడం లేదు. బీసీ బిల్లు అమలు పై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించాల్సి ఉండాల్సిందన్నారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం న్యాయ నిపుణులతో చర్చించి బీసీ బిల్లు అమలు చేయడంతో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నందున కేసీఆర్ తన వైఖరి స్పష్టం చేస్తే బీసీలు హర్షించేవారు. బీసీ బిల్లును గవర్నర్ వద్దకు పంపకుండా కేంద్రానికి పంపి చేతులు దులుపుకున్న ప్రభుత్వం పై వివమర్శనాస్త్రాలు సంధిస్తే బీసీల్లో ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. తమిళనాడులో రిజర్వేషన్లు పెంచినప్పుడు బిల్లులు పాస్ చేయడానికి చట్టాలు చేసినప్పుడు మొదట జీవోలు జారీ చేసి ఉద్యోగాలు భర్తీ చేశారు. తర్వాత కొందరు కోర్టు కు పోయినప్పుడు సుప్రీంకోర్టు రిజర్వేషన్లను కొట్టివేస్తే అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చి సవరణ చేసేలా కేంద్రం పై ఒత్తిడి తేవాలని సూచిస్తే బీసీలు బీఆర్ఎస్ను ఆదరిస్తారు.

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, గుజ్జ సత్యం**



# ఉగ్రవాదంపై భారత్ పోరు షురూ



## అమెరికా - చైనాలు ఎటువైపు

## గగన తలం నుంచే భారత్ పోరుకు సిద్ధం

**పహల్గామ్ ఉగ్రవాద సంఘటన తర్వాత, భారతదేశం-పాకిస్తాన్ మధ్య సంబంధాలు గణనీయంగా క్షీణించాయి. రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. సింధు జల ఒప్పందాన్ని భారతదేశం నిలిపివేస్తే, భారత విమానాలకు గగనతలం ఇవ్వకూడదని పాకిస్తాన్ నిర్ణయించింది. రెండు దేశాలు సరిహద్దులో తమ బలగాలను పెద్ద ఎత్తున మోహరించాయి. సరిహద్దు అవతల నుండి వస్తున్న స్వరాలు.. పాకిస్తాన్కు చైనా పూర్తి మద్దతు ఉన్నట్లు కనిపిస్తోంది. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తటస్థ కార్డు ఆడుతూ, భారత్-పాక్ రెండూ అమెరికాకు దగ్గరగా ఉన్నాయని అంటున్నారు. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే, రెండు దేశాల మధ్య యుద్ధం జరిగితే, అమెరికా-చైనా వైఖరి ఏమిటన్న ప్రశ్న సర్వత్రా ఉదయిస్తోంది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

అమెరికా సుంకాల భయం మొత్తం ప్రపంచాన్ని, ముఖ్యంగా చైనాను వెంటాడుతున్న తరుణంలో ఈ ప్రశ్న మరింత చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, చైనా %-% అమెరికా రెండింటికీ భారత మార్కెట్ అవసరం. రెండు దేశాలతో భారతదేశం ద్వైపాక్షిక వాణిజ్యం 100 బిలియన్ డాలర్లకు పైగా ఉంది. భారతదేశం చైనాతో వాణిజ్య లోటులో ఉంది. అమెరికాతో వాణిజ్య మిగులు ఉంది. అటువంటి పరిస్థితిలో, రెండు దేశాలకు భారతదేశం అవసరం. అటువంటి పరిస్థితిలో, ఇండో-పాక్ యుద్ధ సమయంలో, చైనా %-% అమెరికా, భారతదేశంతో తమ సంబంధాలను చెడగొట్టుకునే తప్పు చేయవంటున్నారు నిపుణులు. అది కూడా రెండు దేశాలు భారతదేశంలో తమ వ్యాపారాన్ని విస్తరించాలనుకున్నప్పుడు. భారతదేశం, అమెరికా, చైనా మధ్య ఎలాంటి వాణిజ్యం కొనసాగుతుందో తెలుసుకుందాం.



### డ్రాగన్ రిస్క్ తీసుకుంటుందా..?

భారతదేశం %-% పాకిస్తాన్ మధ్య వివాదంలో డ్రాగన్ ఎప్పటికీ బహిరంగంగా బయటపడదు. అలాగే, భారతదేశానికి హాని కలిగించే విధంగా పాకిస్తాన్కు మద్దతు ఇవ్వదు. దీనికి ఒక ప్రధాన కారణం ఉంది. అది భారత్ %-% చైనా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 100 బిలియన్ డాలర్లకు పైగా ఉండటం. మనం గణాంకాలను పరిశీలిస్తే, 2025 ఆర్థిక సంవత్సరంలో రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం %ఖూవి% 127.7 బిలియన్లుగా ఉంది. అయితే 2024 ఆర్థిక సంవత్సరంలో, ఈ వాణిజ్యం %ఖూవి% 118.4 బిలియన్లుగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో, భారతదేశం నుండి చైనాకు ఎగుమతులు 14.5 శాతం తగ్గి 14.25 బిలియన్ %ఖూవి%లకు చేరుకున్నాయి. అయితే 2023-24లో ఇది 16.66 బిలియన్ %ఖూ% డాలర్లుగా ఉంది. అయితే, దిగుమతులు 2023-24లో 101.73 బిలియన్ డాలర్ల నుండి 2024-25లో 11.52 శాతం పెరిగి 113.45 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని అంచనా. 2023-24లో 85.07 బిలియన్ డాలర్లుగా ఉన్న చైనాతో వాణిజ్య లోటు గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 17 శాతం పెరిగి, 99.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రస్తుతం, చైనా భారతదేశానికి రెండవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి.



### భారత్లో వాణిజ్యం విస్తరించాలనుకుంటున్న చైనా

మరోవైపు, గల్వాన్ ఎన్కౌంటర్ తర్వాత రెండు దేశాల మధ్య వాణిజ్యం పెరిగినప్పటికీ, చైనా పెట్టుబడులలో భారీ తగ్గుదల కనిపించింది. అది దాదాపుగా అతితక్కువగా మారిందని చెప్పవచ్చు. అమెరికా సుంకాలు అమలు చేసినప్పటి నుండి, చైనా పరిస్థితి గణనీయంగా దిగజారింది. అమెరికా చైనాపై భారీ సుంకాలను విధించింది. అటువంటి పరిస్థితిలో, చైనా కళ్ళు మరోసారి భారత మార్కెట్పై పడ్డాయి. భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి భారతదేశం విధించే ప్రతి షరతును అంగీకరించడానికి చైనా ఇప్పుడు సిద్ధంగా ఉంది. భారతదేశంలో చైనా కంపెనీలు చేసే ఏదైనా జాయింట్ వెంచర్లో, ఆ చైనా సంస్థకు మైనారిటీ వాటా ఉంటుందని భారతదేశం స్పష్టంగా చెబుతోంది. దీనిని చైనా కంపెనీలు అంగీకరించాయి. భారతదేశం కూడా అనేక ఇతర షరతులు విధించింది. అటువంటి పరిస్థితిలో, భారతదేశం - పాకిస్తాన్ మధ్య జరుగుతున్న దౌత్య యుద్ధంలో చైనా జోక్యం చేసుకోకపోవచ్చంటున్నారు నిపుణులు.



### చైనా, అమెరికాలతో పాకిస్తాన్ వాణిజ్యం

పాకిస్తాన్ - చైనా మధ్య వాణిజ్యం గురించి మాట్లాడుకుంటే, భారతదేశంతో పోలిస్తే ఇది చాలా తక్కువ. 2024లో, చైనా, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం %ఖూవి%23.1 బిలియన్లు, పాకిస్తాన్కు చైనా ఎ గ ు వ ు త ు ల ు %ఖూవి%20.2 బిలియన్లు, పాకిస్తాన్ నుండి దిగుమతులు 2.8 బిలియన్లు. పాకిస్తాన్కు చైనా ఎగుమతులు ముఖ్యంగా బలంగా ఉన్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే 17 శాతం పెరుగుతున్నాయి. ఈ వాణిజ్య వృద్ధిని సులభతరం చేయడంలో చైనా-పాకిస్తాన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం , చైనా-పాకిస్తాన్ ఆర్థిక కారిడార్ కీలక పాత్ర పోషించాయి. మరోవైపు, 2024లో, పాకిస్తాన్ అమెరికాతో మొత్తం ద్వైపాక్షిక వాణిజ్యం %వి%7.3 బిలియన్లు, దీనిలో అమెరికా పాకిస్తాన్ నుండి %వి%5.1 బిలియన్ల విలువైన వస్తువులను దిగుమతి చేసుకుంది. %వి%2.1 బిలియన్ల విలువైన వస్తువులను ఎగుమతి చేసింది. 2024లో అమెరికాకు పాకిస్తాన్తో 3 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అత్యధిక వాణిజ్యం కలిగిన భారత్ను కాదని చైనా, అమెరికా దేశాలు పాకిస్థాన్ వైపు వెళ్తాయనుకోవడం పొరపాటు అవుతుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.



### పాకిస్థాన్పై ట్రంప్కు ఆసక్తేం లేదు

'ట్రంప్ విషయానికొస్తే, పాకిస్తాన్పై ఆయనకు ప్రత్యేక ఆసక్తేం లేదు' అని విదేశీ వ్యవహారాల నిపుణుడు ముక్తదర్ ఖాన్ పేర్కొన్నారు. 'భారతదేశానికి అమెరికా మద్దతు విషయానికొస్తే మీరు ముందుకు సాగండి. మేం మీతోనే ఉంటామని చెబుతారు. అయితే ట్రంప్ నుంచి మరీ ఎక్కువగా మనం ఆశించలేం. ఎందుకంటే ఆయన అమెరికా ఆర్థిక వ్యవస్థ బలోపేతంపై, ఆర్థిక సంక్షోభం నుంచి తన దేశాన్ని గట్టెక్కించడంపై ఫోకస్ పెట్టారు. ఇంకొంత కాలం పాటు ట్రంప్ ఇదే విధమైన విధానంతో ముందుకుసాగే అవకాశం ఉంది. ఇతర దేశాల వ్యవహారాల్లోకి అమెరికా తలదూర్చకపోవచ్చు' అని ముక్తదర్ ఖాన్ విశ్లేషించారు. 'అంతర్జాతీయ స్థాయిలోనూ పాకిస్థాన్ పూర్తిగా ఒంటరిగా మిగిలింది. ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ (%ూ×జ%), సౌదీ అరేబియా, యూఏఈ, ఇరాన్ ఇలా ఏ దేశమూ పాకిస్తాన్కు సహాయం చేయడానికి ఇష్టపడవు' అని ఆయన అభిప్రాయపడ్డారు. 'పాకిస్థాన్ విషయంలో భారత్ తీవ్రస్థాయిలో స్పందిస్తే అంతర్జాతీయ ఒత్తిడితో ఈ వ్యవహారంలో అమెరికా జోక్యం చేసుకునే అవకాశం ఉంటుంది. స్వల్ప స్థాయిలో భారత్ స్పందిస్తే ట్రంప్ పెద్దగా అభ్యంతరం చెప్పకపోవచ్చు. ఎందుకంటే ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటి. భారత్ను కీలక వాణిజ్య భాగస్వామిగా, మిత్రదేశంగా అమెరికా చూస్తోంది' అని ముక్తదర్ ఖాన్ చెప్పారు.

### భారత సర్కారు సందిగ్ధం!

'పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్కు వ్యతిరేకంగా ఎలా స్పందించాలనే దానిపై భారత్ సందిగ్ధతను ఎదుర్కొంటోంది? ప్రస్తుతం అమెరికా సుంకాల విధానం యావత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో పాటు భారత్ను కూడా ప్రభావితం చేస్తోంది. ఈనేపథ్యంలో భారత ప్రధాని మోదీ ముందున్న సవాలు ఏమిటంటే పాకిస్థాన్పై ఏదైనా తీవ్ర చర్యను తీసుకుంటే, పహల్గామ్ ఉగ్రదాడి పాకిస్తాన్ వల్లే జరిగిందని అంతర్జాతీయ స్థాయిలో నిరూపించాల్సి ఉంటుంది. ఒకవేళ భారత్ సర్జికల్ స్ట్రైక్ చేస్తే, పాకిస్తాన్ కూడా స్పందిస్తుంది' అని ప్రొఫెసర్ ముక్తదర్ ఖాన్ తెలిపారు.

'గత కొన్నిసంవత్సరాలుగా కశ్మీరులో జరుగుతున్న ఘటనలు, ఉగ్రవాద దాడుల విషయంలో భారతదేశం స్పందించిన తీరు కారణంగా ప్రజల అంచనాలు పెరిగాయి. అందుకే పహల్గామ్ దాడి తర్వాత భారత్ సంక్లిష్ట సమయాన్ని చూస్తోంది. ఇప్పుడు పాకిస్థాన్పై పెద్ద స్థాయిలో చర్యలు తీసుకోకపోతే, దేశ ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి రావచ్చు' అని ఆయన చెప్పారు.

### చిన్నపాటి యుద్ధం వర్సెస్ పూర్తి స్థాయి యుద్ధం

'ఒకవేళ పాకిస్థాన్పై భారత్ చిన్నపాటి యుద్ధం చేస్తే అది పాకిస్థాన్కే ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే చిన్నపాటి యుద్ధంలో అక్కడి ప్రజలు సైన్యానికి, ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తారు. ఒకవేళ భారత్ పూర్తి స్థాయి యుద్ధం చేస్తే పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ కూలిపోతుంది. దాని ఆస్తులు మునిగిపోతాయి. అది భారీ నష్టాలను చవిచూస్తుంది. ఇప్పటికే ఆర్థికంగా బలహీనంగా ఉన్న పాకిస్తాన్ దాదాపు 10 నుంచి 15 ఏళ్లు వెనక్కి నెట్టబడుతుంది. ఇలాంటి యుద్ధంలో భారత్కూ ఆర్థిక నష్టాలు తప్పవు' అని ముక్తదర్ ఖాన్ తెలిపారు. 'అందుకే పాకిస్థాన్పై భారత్ చేయబోయే యుద్ధం అంతర్జాతీయ సమస్యగా మారేంత పెద్దదిగా ఉండకూడదు. పాకిస్థాన్ ప్రయోజనం పొందేంత చిన్నదిగానూ ఆ యుద్ధం ఉండకూడదు. ఈ సంక్లిష్టమైన సవాలుపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీయే తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది' అని ఆయన చెప్పుకొచ్చారు. 'పహల్గామ్ ఉగ్రదాడి అమానుషం. పాకిస్థాన్కు భారత్ తగిన గుణపాఠాన్ని నేర్పాలి అనేది నా అభిప్రాయం' అని ముక్తదర్ ఖాన్ పేర్కొన్నారు.



### ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై భారత్ గురి

'అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలోకి ప్రవేశించే మొదటి దేశంగా భారత్ నిలిచే అవకాశం ఉందని అమెరికా ఆర్థికశాఖ మంత్రి ఇటీవలే తెలిపారు. బహుశా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలకు ముందే.. అమెరికాకు భారత్ రాయితీలను ప్రకటించి ఉండొచ్చని నేను భావిస్తున్నాను. గత వారమే భారతదేశం 7.4 బిలియన్ డాలర్లు విలువైన రాఫెల్ యుద్ధ విమానాలను కొనేసింది. ఈవిషయాన్ని ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. ఫ్రాన్స్కు చెందిన రాఫెల్స్ కోసం భారత్ చేసిన భారీ ఖర్చును అమెరికా గమనించలేదు. మరి అమెరికాకు చెందిన ఎఫ్35 యుద్ధ విమానాల కోసం భారత్కు డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయి?' అని ముక్తదర్ ఖాన్ తెలిపారు.'భారతదేశం ఇకపై అనవసరమైన వస్తువులను కొనదని ట్రంప్కు బాగా తెలుసు. అయినా అమెరికా వాణిజ్య లోటును భర్తీ చేయడానికి ట్రంప్ ఖచ్చితంగా కొంత వ్యాపారం చేయాలని భారత్ను డిమాండ్ చేయొచ్చు' అని ఆయన అంచనా వేశారు.

## భారతదేశం - అమెరికా మధ్య వాణిజ్యం

మరోవైపు, భారతదేశం - అమెరికా మధ్య కొనసాగుతున్న వాణిజ్యం చిన్నదేం కాదు. 2025 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం - అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం %వి%131.84 బిలియన్లు. దీని అర్థం అమెరికా భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. అమెరికా భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉండటం ఇది వరుసగా నాలుగో సంవత్సరం. గత ఆర్థిక సంవత్సరంలో, అమెరికాకు భారతదేశం ఎగుమతులు 11.6 శాతం పెరిగి 86.51 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అయితే 2023-24లో ఇది 77.52 బిలియన్ డాలర్లుగా ఉంది. 2023-24లో 42.2 బిలియన్ డాలర్లుగా ఉన్న దిగుమతులు 2024-25లో 7.44 శాతం పెరిగి 45.33 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని అంచనా. గత ఆర్థిక సంవత్సరంలో అమెరికాతో వాణిజ్య మిగులు 35.32 బిలియన్ డాలర్ల నుంచి 2023-24 నాటికి 41.18 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా.

అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల తర్వాత, రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. సుంకాల తర్వాత అమెరికాతో ఒప్పందం కుదుర్చుకున్న ప్రపంచంలోనే మొదటి దేశం భారతదేశం కావచ్చు. రెండు దేశాలు తమ వాణిజ్యాన్ని %వి%500 బిలియన్లకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాయి. అటువంటి పరిస్థితిలో, అమెరికా భారతదేశానికి వ్యతిరేకంగా వెళ్లి పాకిస్తాన్కు మద్దతు ఇచ్చే మూర త్వానికి పాల్పడదంటున్నా ఆర్థిక నిపుణులు.




విద్య వెంకట్ - 93916 18181



# గుజరాత్ పై రాజస్థాన్ ఘన విజయం

## 8 వికెట్ల తేడాతో గెలుపు - ఎట్టకేలకు రాజస్థాన్ మూడో విజయం

### సూర్యవంశీ ఊచకోత..



జైపూర్: వరుసగా ఐదు ఓటముల తర్వాత ఎట్టకేలకు రాజస్థాన్ మూడో విజయం సాధించింది.గుజరాత్తో జరిగిన మ్యాచ్లో ఆ జట్టు 8 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. అనంతరం రాజస్థాన్ 15.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. వైభవ్ సూర్యవంశీ (101: 38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్సు) సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (70ని: 40 బంగిల్ కెప్టెన్ ఇన్నింగ్స్..
జైపూర్ వేదికగా గుజరాత్ టైటాన్స్తో జరిగిన కీలక మ్యాచ్లో రాజస్తాన్ రాయల్స్ జూలు విధిల్చింది. ఈ మ్యాచ్లో గుజరాత్ను 8 వికెట్ల తేడాతో రాజస్తాన్ చిత్తు చేసింది. ఈ విజయంతో రాజస్తాన్ తమ ప్లే ఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. 210 పరుగుల భారీ లక్ష్యాన్ని రాజస్తాన్ కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 15.5 ఓవర్లలో చేధించింది. రాజస్తాన్ బ్యాటర్లలో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. కేవలం 35 బంతుల్లోనే తొలి ఐపీఎల్ సెంచరీని అందుకున్నాడు. ఐపీఎల్ ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన రెండో ఆటగాడిగా 14 ఏళ్ల వైభవ్ రికార్డులకెక్కాడు. ఓవరాల్గా 38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్సతో 101 పరుగులు చేసి ఔటయ్యాడు. అతడితో పాటు యశస్వి జైశ్వాల్(40 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సతో 70 నాటౌట్) సైతం కీలక ఇన్నింగ్స్ ఆడాడు. గుజరాత్ బౌలర్లు పూర్తిగా తేలిపోయారు. ప్రసిద్ద్, రషీద్ ఖాన్ మాత్రమే చెరో వికెట్ సాధించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. గుజరాత్ బ్యాటర్లలో శుబ్మన్ గిల్ మరోసారి తన బ్యాట్కు పని చెప్పాడు. 50 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సతో 84 పరుగులు చేసి గిల్ ఔటయ్యాడు. అతడితో పాటు బట్లర్(50), సాయిసుదర్శన్(39) రాణించారు. రాజస్తాన్ బౌలర్లలో థీక్షణ రెండు, అర్చర్, సందీప్ శర్మ తలా వికెట్ సాధించారు. తుల్లో 9 ఫోర్లు, 2 సిక్సు) అర్ధశతకంతో చెలరేగాడు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ, రషీద్ చెరో వికెట్ తీశారు



# రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్న అశ్విన్!



టీమిండియా మజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకున్నాడు. సోమవారం రాష్ట్రపతి భవన్లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో.. ఈ అవార్డును అశ్విన్ స్వీకరించాడు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హెూంమంత్రి అమిత్ షా, ఇతర ప్రముఖులు కూడా హాజరయ్యారు.
కాగా భారత క్రికెట్కు అందించిన సేవలకు గాను అశ్విన్కు ఈ అరుదైన గౌరవం లభించింది. ఈ ప్రత్యేక గౌరవం పొందినందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి అశ్విన్ను ప్రశంసించింది. "భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ అవార్డును అందుకున్న అశ్విన్కు అభినందనలు.
ఇది అతడి కెరీర్లో సాధించిన అద్భుత విజయాలకు దక్కిన గౌరవమని" బీసీసీఐ ఎక్స్లో రాసుకొచ్చింది.
అశ్విన్ తన 15 ఏళ్ల కెరీర్లో భారత్ తరపున 287 మ్యాచ్లు ఆడాడు. అందులో 106 టెస్టులు, 116 వన్డేలు, 65 టీ20లు ఉన్నాయి. 106 టెస్టుల్లో అశ్విన్ 537 వికెట్లు పడగొట్టాడు. భారత్ తరపున టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన రెండో ఆటగాడిగా ఈ తమిళనాడు క్రికెటర్ కొనసాగుతున్నాడు. వన్డేల్లో 156 వికెట్లు, టీ20ల్లో 72 వికెట్లు పడగొట్టాడు.
అశ్విన్తో పాటు భారత హాకీ దిగ్గజం పిఆర్ శ్రీజేష్ను పద్మభూషణ్ అవార్డుతో సత్కరించారు. 2024 పారిస్ ఒలింపిక్స్లో భారత్ కాంస్య పతకాన్ని గెలుచుకోవడంలో శ్రీజేష్ కీలక పాత్ర పోషించాడు. పారిస్ ఒలింపిక్స్ అనంతరం శ్రీజేష్ హాకీకి రిటైర్మెంట్ ప్రకటించాడు.

# చరిత్ర సృష్టించిన వైభవ్

## 35 బంతుల్లోనే సెంచరీ రేర్ రికార్డ్ కొట్టిన 14ఏళ్ల ప్లేయర్




14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ సంచలనం సృష్టించాడు. అతి చిన్న వయసులో ఐపీఎల్లో ఆడిన ప్లేయర్గా ఇప్పటికే రికార్డు కొట్టిన వైభవ్, తాజాగా గుజరాత్తో మ్యాచ్లో అదిరే సెంచరీ బాదాడు. 35 బంతుల్లోనే వైభవ్ శకతం బాది ఔరా అనిపించాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్లో అతి పిన్న వయ-సులో సెంచరీ బాదిన రికార్డు నెలకొల్పాడు. ఈ ఇన్నింగ్స్లో 11 సిక్సు, 7 ఫోర్లతో జైపుర్ స్టేడియంలో వైభవ్ సునామీ సృష్టించాడు.కేవలం 35 బంతుల్లోనే సెంచరీ బాదేశాడు. ఈ నేపథ్యంలో ఓవరాల్గా ఐపీఎల్లో రెండో వేగవంతమైన శతకం సాధించాడు. ఈ లిస్ట్లో క్రిల్ గేల్ (30 బంతుల్లో) టాప్లో ఉ న్నాడు. 2013లో పుణె వారియర్స్పై గేల్ 175 భారీ ఇన్నింగ్స్ ఆడాడు. ఇక సెంచరీ బాదిన కాసేపటికే వైభవ్ను ప్రసిద్ధ్ కృష్ణ ఔట్ చేశాడు. మొత్తం 38 బంతుల్లో 101 పరుగులు సాధించాడు.

# ఐపీఎల్ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్..

# పెరుగనున్న మరో 20 మ్యాచ్ లు..




ఐపీఎల్ మ్యాచ్ లు 2007లో మొదటి సారిగా ప్రారంభం అయ్యాయి. అయితే ఐపీఎల్ 2007 లో లీగ్ దశలో మొత్తం 59 మ్యాచ్లు జరిగాయి.అంటే ఐపీఎల్ 2007, 2008లో జరిగిన టోర్నమెంట్ లో 8 జట్లు పాల్గొన్నాయి. లీగ్ దశలో ప్రతి జట్టు ఒక్కొక్కటి 14 మ్యాచ్లు ఆడి, ఆ తర్వాత మొదటి రెండు జట్లు క్వాలిఫైయర్ 1 లో, మిగిలిన రెండు జట్లు ఎలిమినేటర్ లో తలపడ్డాయి. ప్రస్తుతం ఐపీఎల్ లో 10 జట్లు పాల్గొంటున్నాయి. ఐపీఎల్ 2025 లో లీగ్ దశలో ప్రతి జట్టు 14 మ్యాచ్ లు ఆడుతుంది. ఇది మొత్తం 74 మ్యాచ్ లు అవుతాయి. 10 జట్లను రెండు గ్రూపులుగా విభజించి, ప్రతి జట్టు తమ గ్రూప్ లోని ఇతర జట్లతో రెండుసార్లు, ఇతర గ్రూప్ లోని ఒక జట్టుతో రెండుసార్లు తలపడుతుంది.

ఇలా లీగ్ దశలో 14 మ్యాచ్ లు ఆడతారు. ఆ తర్వాత మొదటి రెండు జట్లు క్వాలిఫైయర్ 1 లో, మిగిలిన రెండు జట్లు ఎలిమినేటర్ లో తలపడ్డాయి. అయితే ఐపీఎల్ లో కొన్ని మార్పులు చేర్పులు చోటు చేసుకోబోతున్నట్టు సమాచారం. ఐపీఎల్ 2028 నుంచి 94 మ్యాచ్ లు నిర్వహించే యోచనలో ఉన్నట్టు లీగ్ చైర్మన్ అరుణ్ ధుమాల్ వెల్లడించారు. ప్రతీ జట్టు ఇతర టీమ్ లతో రెండేసీ మ్యాచ్ లు అదేవిధంగా ప్లాన్ చేస్తున్నట్టు తెలిపారు. 2025 నుంచి మ్యాచ్ ల సంఖ్యను 74 నుంచి 84 కి పెంచాలనుకున్నామని.. ఇంటర్నేషనల్ కమిట్ మెంట్స్ వల్ల అది సాధ్యం కాలేదని తెలిపారు. అలాగే సమీప భవిష్యత్ లో లీగ్ లోకి కొత్త ఫ్రాంచైజీలు తీసుకొచ్చే ఆలోచన లేదని స్పష్టం చేశారు.
%ూశ్రీంశీ =ఝుస : జతీఅఎఎవ్వతీం ఐతీఅఅ౧% : ఈ రంగు నీళ్లు%ౌ% క్రికెటర్లు ఎందుకు తాగుతారా తెలుసా ?
ఇక 2025 సీజన్ ఐపీఎల్ ను పరిశీలించినట్టయితే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు 10 మ్యాచ్ లు ఆడి 7 మ్యాచ్ ల్లో విజయం సాధించి టాప్ ప్లేస్ లో కొనసాగుతుంది. ముంబై ఇండియన్స్ రెండో స్థానంలో కొనసాగుతోంది. గుజరాత్ టైటాన్స్ జట్టు 9 మ్యాచ్ లు ఆడి 6 మ్యాచ్ ల్లో విజయం సాధించి మూడో స్థానంలో ఉండగా.. , ఢిల్లీ క్యాపిటల్స్ నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఇక ఇవాళ రాజస్థాన్ రాయల్స్ గుజరాత్ టైటాన్స్ పై ఘన విజయం సాధించింది. దీంతో రాజస్థాన్ రాయల్స్ పాయింట్ల పట్టికలో 8 స్థానానికి చేరుకుంది. చివర్లో చెన్నై సూపర్ కింగ్స్ ఉండటం విశేషం. ఇక ఇవాళ జరిగిన మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ 35 బంతుల్లో సెంచరీ సాధించి రికార్డు నెలకొల్పాడు. క్రిస్ గేల్ తరువాత తక్కువ బంతుల్లో సెంచరీ చేసిన ఆటగాడిగా తన పేరును లిఖించుకున్నాడు. ఇండియన్ క్రికెటర్లలో తక్కువ బంతుల్లో సెంచరీ చేసిన ఆటగాడిగా నిలిచారు వైభవ్. 14 ఏళ్ల వయస్సులోనే ఈ ఘనత సాధించడం విశేషం. అతి త్వరలోనే టీమిండియా క్రికెట్ లోకి ఎంట్రీ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది.

హైదరాబాద్
మంగళవారం
29 ఏప్రిల్ 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# హిట్ 3 సూపర్ డూపర్ హిట్ అవుతుంది - దర్శక ధీరుడు రాజమౌళి

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ HIT: ది 3rd కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. HIT: The 3rd Case మూవీ మే 1న పాన్ ఇండియాగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. దర్శక ధీరుడు ఎస్-ఎస్ రాజమౌళి చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి మాట్లాడుతూ.. నాని చాలా బాగా మాట్లాడి చాలా ఎమోషనల్ చేసేసాడు. థాంక్యూ నాని. ఇండస్ట్రీలో మేమంతా ప్రశాంతిని హిట్ మిషన్ అని పిలుస్తుంటాము. తను 100% సక్సెస్‌ఫుల్ సినిమాలు తీసిన ప్రొడ్యూసర్. ఐదో సినిమాగా వస్తున్న హిట్ 3 మే 1 నా కంటిన్యూస్ అదే సక్సెస్ ట్రాక్ లోకి వెళ్తుందని నాకు గట్టి నమ్మకం. మొన్న హిట్ త్రీ ఇంటర్వ్యూ చూస్తున్నాను. సినిమాకి సంబంధించి ఏదైనా విషయం బయటికి లీక్ అయినప్పుడు చాలా కోపం వస్తుంది. కానీ శైలేస్ చాలా కూల్ గా సెటిల్ గా మాట్లాడిన విధానం నాకు చాలా ఆకట్టుకుంది. తనపై గౌరవం ఏర్పడింది. చాలామంది ఫ్రాంచైజీలు క్రియేట్ చేస్తారు. కానీ అవి ఎంతకాలం ఉంటాయో తెలియదు. కానీ శైలేష్ హిట్ ఫస్ట్ కేసు అని క్రియేట్ చేసిన వెంటనే తర్వాత సెకండ్ కేస్ థర్డ్ కేస్ అనంతంగా ఉంటాయి కదా ఆటోమేటిక్‌గా థాట్ వస్తుంది. తనకున్న ఆలోచనలు ఏడే కావచ్చు. కానీ హిట్ ఫ్రాంచేజీ అంతకంటే ఎక్కువగా కొనసాగుతుందని నమ్ముతున్నాను. నాని ఏ సినిమా చేసిన హిట్ అని తెలుస్తుంది. తన్నుంచి ఇంకా ఎక్కువ ఎక్స్పెక్ట్ చేస్తున్నా. నాని నేను ఎక్స్పెక్ట్ చేసిందని కంటే చాలా ముందుకు వెళ్లిపోయాడు. అయితే ఆశ తీరదు. నాని ఇంకా ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా టీజర్ ట్రైలర్ సాంగ్స్ అన్నీ కూడా ఈ సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుందని వైబ్‌ని క్రియేట్ చేస్తున్నాయి. మే1 ఓన్లీ ఇన్ థియేటర్స్. ఆప్ కీ బార్ అర్జున్ సర్కార్. థాంక్యూ వెరీ మచ్'అన్నారు.

నాని మాట్లాడుతూ.. రాజమౌళితో నాకు ఒక సెంటిమెంట్ ఉండేది. మేము ప్రతి కొత్త సినిమాని ప్రసాద్ ఐమాక్స్‌లో చూసేవాళ్ళం. సినిమా రిజల్ట్, సినిమా ఎలా ఉం దని ఆయన అడిగే తెలుసుకునేవాడిని, కానీ ఇప్పుడు అటువైపు వెళ్ళటం లేదు. మే1న ఆయనకి ఏ పనులు ఉన్నా సరే.. ఒకవేళ ఆయనకి ట్రావెల్ ఉంటే ఆయన పాస్ పోర్ట్ నేను లాగేసుకుంటా (నవ్వుతూ) మీరు సినిమా చూసి మళ్లీ ఆ ఎనర్జీ ఇవ్వాలని కోరుకుంటున్నాను. తప్పకుండా ఈ సినిమాని ఆయన ఎం జాయ్ చేస్తారని నమ్మకం నాకుంది. రాజమౌళికి నేను కూడా ఒక ఫ్యామిలీ మెం బర్ అని ఫీల్ అయి నట్టుగా చేసిన ఆయన ఫ్యామిలీ అందరికీ థాంక్యు. సినిమా డిక్షనరీ లోకి వెళ్లిపో యిన ఒక పేరు ఎస్ఎస్ రాజమౌళి. సినిమాల్లో ఏదైనా ఒక రిఫరెన్స్ పాయింట్ మాట్లాడుకున్నప్పుడు రాజమౌళి సీన్‌లా ఉండాలి అని మాట్లా డుకుంటాం. అలాంటి ఒక సీక్వెన్స్ హిట్ 3లో వుంది. విశ్వక్‌సేన్, అశేష్ హిట్ వెర్స్‌కి పిల్లర్స్. వాళ్లు బిల్డ్ చేసినది నెక్స్ట్ లెవెల్ కి తీసుకువెళ్తున్నాం. ఈ ఫంక్షన్ కి వాళ్ళు కూడా రావడం ఒక ఫ్యామిలీ ఫంక్షన్ అన్న ఫీలింగ్ ఇచ్చింది.శైలేష్ స్ట్రెంత్ నాకు తెలుసు. తనలో ఉన్న స్ట్రెంత్ ని తను ఇంకా పూర్తిగా ఎక్స్‌ప్లోర్ చేశాడని నేను అనుకోవట్లేదు. తన స్ట్రెంత్ తాలూక ట్రైలర్ ని మే1న చూడబోతున్నారు.




# ఫ్యామిలీ అంతా కలసి థియేటర్స్ లో పగలబడి నవ్వుతూ ఎంజాయ్ చేసే #సింగిల్

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ #సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ మరియు ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. మేకర్స్ ఈరోజు ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ ఒక హ్యూమరస్ నోట్‌తో ప్రారంభమవు తుంది. శ్రీ విష్ణు ఒక అమ్మాయి మనసుని గెలుచుకోవడానికి మూడు గోల్డెన్ టిప్స్ ఇస్తాడు. అమ్మాయిలు "గుడ్ బాయ్స్‌ని ఇష్టపడతారని చెబు తాడు. తరువాత "బ్యాడ్ బాయ్ యాటిట్యూడ్" వస్తుంది. చివరగా, టిప్ నంబర్ త్రీ "మాస్ వాయిస్" కస్సింగ్ వర్డ్స్, ఆల్ఫా మేల్ డామి నెన్స్. శ్రీవిష్ణు పూర్వ (కేతిక శర్మ) అనే అమ్మాయిని ఇష్టపడినప్పుడు, మరొక అమ్మాయి హరిణి (ఇవానా) అతనిపై ప్రేమ చూపిస్తుంది, ఇది ట్రై యాంగిల్ లవ్ స్టోరీకి స్టేజ్‌ని సెట్ చేస్తోంది. ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ మాట్లా డుతూ... సీరియస్, ఎమోషనల్ లవ్ స్టోరీగా తీసిన తండేల్ చాలా అద్భుతమైన విజయం సాధించింది. ఆ సినిమా జరుగు తున్నప్పుడే సరదాగా నవ్వుకునే ఒక కథ చేయాలని విద్యాకి చెప్పాను. అప్పుడు భాను రియాజ్ 'సింగిల్' కథని తీసుకొచ్చారు. డైరెక్టర్ కార్తీక్ ఈ కథ చెప్తున్నా రెండు గంటల పాటు నేను కిందపడి పగలబడి నవ్వుతూనే ఉన్నాను. అంతా అద్భుతంగా చెప్పారు. ఈ సినిమాలో శ్రీ విష్ణు వెన్నెల కిషోర్ కనిపించినప్పుడు నవ్వులు మామూలుగా ఉండవు. ఈ సినిమా సమ్మర్ కే రిలీజ్ చేద్దామని అనుకున్నాం. ఇది సమ్మర్ కి యాప్ట్ అయ్యే సినిమా. ఫ్యామిలీ అంతా కలిసి హాయిగా థియేటర్స్ లో ఎంజాయ్ చేసే సినిమా. మే9న అందరూ సినిమాని చాలా బాగా ఎంజాయ్ చేస్తారు. విశాల్ చంద్రశేఖర్ చాలా తక్కువ సినిమాలు మ్యూజిక్ చేస్తారు. ఆయన ఈ సినిమాని ఒప్పుకొని చేయడం చాలా ఆనందంగా ఉంది. అటామిక్ బాంబు పేలిన కూడా బ్రతకగలిగే రెజిలియన్స్ ఉన్న జీవి కాక్రోచ్.ఆ రెజిలియన్స్ క్వాలిటీ గురించి చెప్పడానికే అలా డైలాగ్ వాడడం జరిగింది కానీ దాన్ని అపార్థం చేసుకోకూడదని కోరుతున్నాను.




# మే9న 2డీ&3డీలో జగదేక వీరుడు అతిలోక సుందరి



మెగాస్టార్ చిరంజీవి-శ్రీదేవి జంటగా నటించిన 'జగదేక వీరుడు అతిలోక సుందరి' 1990 మే9న విడుదలైన బాక్సాఫీస్ వద్ద అఖండ విజయాన్ని అందుకుంది. వైజయంతీ మూవీస్ అశ్వనీదత్ నిర్మాణంలో దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఎవర్‌గ్రీన్ క్లాసిక్. మే 9వ తేదీతో ఈ సినిమా విడుదలై 35ఏళ్లు అవుతున్నాయి. ఈ సందర్భంగా ఈ సినిమాని మే 9వ గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. 35 ఏళ్ల క్రితం మే 9న విడుదలై సంచలన విజయం సాధించిన ఈ చిత్రాన్ని మళ్ళీ అదే మే9న రీరిలీజ్ చేయడం విశేషం. 2డీతో పాటు, 3డీలోనూ ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం మరో హైలెట్. తెలుగు సినిమా చరిత్రలోనే ఎవర్‌గ్రీన్ క్లాసిక్, మైల్ స్టోన్ బ్లాక్‌బస్టర్ చిత్రం 'జగదేక వీరుడు అతిలోక సుందరి. చిరు- శ్రీదేవిల నటన, రాఘవేంద్రరావు దర్శకత్వ ప్రతిభ, నిర్మాత అశ్వనీదత్ విజన్, మేస్ట్రో ఇళయరాజా సంగీతం సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి. నిర్మాత అశ్వనీదత్ సినిమాపై ఉన్న ప్యాషన్‌తో అప్పటివరకూ ఎవరూ ఖర్చు చేయలేనంత భారీ బడ్జెట్ తో తీసిన ఈ సినిమా ప్రేక్షకులు గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తూ హిస్టారికల్ సక్సెస్ సాధించింది.

# అమెరికా నుంచి భారీ ప్రమోషన్స్‌లో 'కన్నప్ప'

హీరో విష్ణు మంచు డ్రీం ప్రాజెక్టుగా కన్నప్ప సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కన్నప్పపై అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. కన్నప్ప నుంచి వచ్చిన పోస్టర్లు, టీజర్లు సినిమాపై అంచనాలు పెంచాయి. ఈ చిత్రం నుంచి రిలీజయిన పాటలు అయితే



కన్నప్పపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేశాయి. కన్నప్ప చిత్రాన్ని జూన్ 27న విడుదల చేయబోతున్నట్టు ఇటీవల ప్రకటించారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు కన్నప్ప సినిమా నిర్మించారు. ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో మోహా న్‌బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, కాజల్, మధుబాల.. వంటి భారీ తారాగణం కీలక పాత్రల్లో నటించారు. జూన్ 27 న కన్నప్ప సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో విష్ణు మంచు కన్నప్ప మూవ్‌మెంట్‌ని మే 8 నుంచి అమెరికాలో మొదలుపెట్టనున్నారు. గ్రాండ్‌గా ఈ సినిమా గ్లోబల్ ప్రమోషన్స్‌ని చేయనున్నారు. ఎంతగానో ఎదురుచూస్తున్న భారీ చిత్రం కన్నప్ప రిలీజ్‌కి ముందే ప్రపంచవ్యాప్తంగా సరికొత్త చరిత్ర సృష్టించనుంది. అమెరికాలోని న్యూ జెర్సీలో కన్నప్ప రోడ్ షోతో మొదలు పెట్టి ఆ తర్వాత డల్లాస్, లాస్ ఏంజిల్స్‌లో భారీ ఈవెంట్స్ నిర్వహించ నున్నారు. ఈ క్రమంలో సినిమాలోని ఎక్స్‌క్లూజివ్ ఫుటేజ్, మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ వర్కింగ్ విజువల్స్ కొంతమంది సెలెక్టెడ్ ఆడియన్స్‌కి చూపించను న్నారు. కన్నప్ప సినిమాని ఇండియాతో పాటు అమెరికాలో కూడా భారీగా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు విష్ణు మంచు.

# రాజమౌళి విడుదల చేసిన 'ముత్తయ్య' ట్రైలర్

కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మౌనికా బొమ్మ ప్రధాన పాత్రల్లో నటించిన అవార్డ్ విన్నింగ్ మూవీ 'ముత్తయ్య'. ఈ చిత్రాన్ని దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. హైలైఫ్ ఎంటర్‌టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. దివాకర్ మణి ఈ చిత్రానికి



సినిమాటోగ్రాఫర్ మరియు సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. హేమంత్ కుమార్ సిఆర్ అసోసియేట్ ప్రొడ్యూసర్ గా ఉన్నారు. మే 1వ తేదీ నుంచి 'ముత్తయ్య' సినిమా ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ కు వస్తోంది. స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, ప్రొడ్యూసర్ శోభు యార్లగడ్డ చేతుల మీదుగా 'ముత్తయ్య' సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ముత్తయ్య మూవీ ట్రైలర్ తన మనసును కదిలించిందని ఈ సందర్భంగా రాజమౌళి అభినందించారు. మూవీ టీమ్‌కు ఆయన తన బెస్ట్ విశెస్ అందించారు."ముత్తయ్య" ట్రైలర్ ఎలా ఉందో చూస్తే - నటుడు కావాలనేది 60 ఏళ్ల ముత్తయ్య కల. తమ ఊరైన చెన్నూరుకు ఏ సినిమా షూటింగ్ వాళ్లు వచ్చినా తనకో క్యారెక్టర్ ఇమ్మని అడుగుతుంటాడు. సోషల్ మీడియా రీల్స్, షార్ట్స్ చేస్తాడు. నాటకాల్లో బాగా డైలాగ్స్ చెప్పే ముత్తయ్యకు మంచి నటన ప్రతిభ ఉం టుంది. కానీ సినిమా నటుడు కావాలంటే అంత సులువు కాదు. అతని కల నెరవేర్చుకునేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించవు. స్నేహి తులు, కుటుంబ సభ్యుల నుంచి ప్రోత్సాహం అందదు. ఇలాంటి పరిస్థితు లన్నీ తట్టుకుని ముత్తయ్య నటుడు కాగలిగాడా, ఏదో ఒక రోజు ఊరి ప్రజలకు తను నటించిన సినిమా పెద్ద తెరపై చూపించాలనే కలను ఎలా నెరవేర్చుకున్నాడు అనేది ట్రైలర్ లో హార్ట్ టచింగ్‌గా చూపించారు.

# క్రూషియల్ రోల్ లో డింపుల్ హయాతి



చార్మింగ్ స్టార్ శర్వా తన మేడిన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ చశర్వా38ని ప్రారంభించడానికి సిద్ధంగా వున్నారు. ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. ఈ కొలాబరేషన్ శర్వా, దర్శకుడు సంపత్ నంది ఇద్దరికీ ఒక ముఖ్యమైన మైల్ స్టోన్ ని చూస్తోంది. ఈ గ్రిప్పింగ్, హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తారు. ఈ చిత్రం హైబడ్జెట్, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడుతుంది. ప్రీ-ప్రొడక్షన్ విషయంలో కూడా టీం చాలా జాగ్రత్తలు తీసుకుంది. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ ని హీరోయిన్ గా అనౌన్స్ చేసిన తర్వాత, మేకర్స్ ఇప్పుడు క్రూషియాల్ పాత్ర కోసం డింపుల్ హయాతిని ఎంపిక చేశారు, ఇది ప్రాజెక్ట్ కు మరింత స్టార్ పవర్ ని యాడ్ చేసింది.

కథలో ఇంపాక్ట్ ఫుల్ క్రూషియాల్ ని డింపుల్ పోషించనుంది. ఈ పవర్ ఫుల్ పాత్రకు ప్రాణం పోసేందుకు డింపుల్ పర్ఫెక్ట్ చాయిస్.
అనుపమ, డింపుల్ ఇద్దరూ ఇంపాక్ట్ ఫుల్ రోల్స్ పోషిస్తున్నారు. అనుపమ పోస్టర్ ఒక బోల్డ్ ట్రాన్స్ ఫర్మేషన్ చుసిస్తోంది. డింపుల్ పాత్ర కూడా ఇంటెన్స్ ఎనర్జీ వుంది. ఆమె ముఖం కనిపించకపోయినా, మెడ, ముక్కు, చెవులు, చేతులు, వేళ్లపై బంగారు ఆభరణాలతో వుండటం ఆసక్తికరంగా వుంది.
1960లో ఉత్తర తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో సెట్ చేయబడిన #Sharwa38 ప్రేక్షకులను మరపురాని అనుభూతిని అందించబోతోంది. ఈ చిత్రం హై-స్టేక్స్ పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఉండబోతోంది.

# 'టిఎస్ఆర్ మూవీ మేకర్స్'

## మొదటి షెడ్యూల్ ప్రారంభం



టిఎస్ఆర్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న ప్రొడక్షన్ నెంబర్ 3, ప్రేమ మరియు కుటుంబ బంధాలను అద్భుతంగా ఆవిష్కరించే ఒక హృదయస్పర్శి చిత్రంగా రూపొందుతోంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు నిర్మిస్తుండగా, దర్శకుడు ఆదినారాయణ పినిశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. హరికృష్ణ హీరోగా, భవ్య శ్రీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం, ప్రేక్షకులకు భావోద్వేగపు అనుభవాన్ని అందించనుంది. ఈ చిత్రం ప్రేమ, త్యాగం, మరియు కుటుంబ విలువల చుట్టూ తిరిగే కథాంశంతో రూపొందుతోంది. హరికృష్ణ మరియు భవ్య శ్రీ మధ్య సహజమైన కెమిస్ట్రీ, కథలోని భావోద్వేగాలను మరింత లోతుగా చూపిస్తుందని భావిస్తున్నారు.
విపిన్ వి. రాజ్ సినిమాటోగ్రఫీ దృశ్యాలు, గౌతమ్ రవిరామ్ సంగీతం, విజయ్ కందుకూరి సంభాషణలు పాత్రల భావాలను సహజంగా ఆవిష్కరించేలా ఉంటాయట. ఈ సినిమా కేవలం ప్రేమకథ మాత్రమే కాక, కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలు, వారి సవాళ్లు, మరియు విజయాలను కూడా హృదయానికి హత్తుకునేలా చిత్రికరించబడుతుంది. దర్శకుడు ఆదినారాయణ పినిశెట్టి కథనంలో సమతుల్యతను పాటిస్తూ, ప్రేమ మరియు కుటుంబ జోనర్‌లను సమర్థవంతంగా మేళవించారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044